# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 126 | హైదరాబాద్ | బుధవారం 05-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00




దశ తిరిగింది... భారత మహిళా క్రికెటర్లతో ఒప్పందాలకు క్యూ కడుతున్న కంపెనీలు! 11లో

## నేటి భారతం

- రైతు చెమటతో పండిన అన్నం తినేటప్పుడు.. ఆ చెమట చుక్క విలువ గుర్తు పెట్టుకో..
- ఆకాశం ద్రోహం చేసినా రైతు నమ్మకం కోల్పోడు. వాన రాని కాలంలో కన్నీళ్లతో పంటను కాపాడుతాడు రైతు.
- రైతు కష్టపడతాడు.. కానీ పండించే పంటను తినే ముందు వడ్డీ చెల్లిస్తాడు.
- రైతు చస్తే దేశం చలిస్తుంది, రైతు నవ్వితే దేశం పుడుతుంది..
- చెమటతో పండించే వాడికి ధర లేకపోతే, దేశానికి గౌరవం ఎక్కడుంది.. ?
- రైతు భూమిని తల్లి అని పిలుస్తాడు.. కాని తల్లి తన పిల్లను ఎప్పుడూ ఆకలితో ఉంచదు...
- వానలు లేవని పంట మాడిపోతుంది.. కానీ రైతు ఆశలు మాత్రం ఎప్పటికీ మాడవు.
- రైతు కష్టం అన్నం కంటే గొప్పది.. ఎందుకంటే అది జీవితాన్ని పండిస్తుంది.

– పెద్ది విష్ణు ప్రసాద్



11లో

## లండన్‌లో చంద్రబాబుతో భారత హైకమిషనర్ భేటీ

- లండన్ పర్యటనలో ఉన్న చంద్రబాబు
- ఏపీ సీఎంను కలిసిన దురైస్వామి
- ఏపీ, యూకే యూనివర్శిటీల మధ్య భాగస్వామ్యంపై చర్చ

# చేవెళ్ల బస్సు ప్రమాదం

## సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్



11లో

- డిసెంబర్ 15వ తేదీ లోపు నివేదిక సమర్పించాలని ఆదేశం
- రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు
- నివేదిక పంపాలని కలెక్టర్, ఆర్టీసీ ఎండీలకు కూడా ఆదేశం



11లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

- తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ సెంటర్లు, విస్తరణపై చర్చ
- పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ
- ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ

## నవంబర్ 6 నుంచి ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను విచారించనున్న స్పీకర్

- నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ
- ఇరువైపుల వాదనలు విననున్న స్పీకర్
- ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విచారణ



హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి): బీఆర్ఎస్ దాఖలు చేసిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి రెండో దశ విచారణను నిర్వహించనున్నారు. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కింద నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ చేపట్టనున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్ (జగిత్యాల), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావు తరువాయి 11లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముఖ్యమా..?

# రైతు సంక్షేమం ముఖ్యమా..?

- రెండు రకాల వాదనలు వినిపిస్తున్న విశ్లేషకులు
- ఒకటి పార్టీల భవిష్యత్తు మరొకటి రైతులకు భరోసా
- ప్రస్తుతం ఈ రెండు ముఖ్యమే అంటున్న మేధావి వర్గం
- రేవంత్ రెడ్డి ముంగిట రెండు పెను సవాళ్లు
- మేధస్సుకు సంబంధించింది జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక
- ప్రజా పాలన లక్ష్యాన్ని నిలబెట్టేది సంక్షేమ కార్యక్రమాలు
- ఇప్పటికే రేవంత్ ప్రభుత్వంపై విరుచుకు పడుతున్న విపక్షాలు
- స్వార్థ ప్రయోజనాలు తప్ప, రేవంత్ కు ప్రజాప్రయోజాన్లు పట్టమంటూ విమర్శలు
- నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించినప్పడే రాజుకున్న అగ్గి
- రౌడీ షీటర్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న వ్యక్తికి ఎలా మద్దతు ఇస్తారంటూ పలువురి ఫైర్
- రాష్ట్రంలోని ఇతరత్రా సమస్యలను గాలికొదిలేశారన్న వ్యాఖ్యలు
- మరి రేవంత్ ఎలాంటి సమాధానం చెబుతాడో అని ఎదురు చూస్తున్న ప్రజానీకం
- ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న కథనం



12లో

## మరింత దిగొచ్చిన బంగారం ధరలు



11లో

- మంగళవారం భారీగా పతనమైన బంగారం ఫ్యూచర్స్ ధరలు
- ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణ, బలపడిన డాలర్ ప్రధాన కారణాలు
- MCXలో రూ.836 తగ్గి రూ.1,20,573కు చేరిన పసిడి

## మంత్రి అజారుద్దీన్ కు రెండు కీలక శాఖల కేటాయింపు

- తెలంగాణ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజారుద్దీన్
- ఆయనకు శాఖలను కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి
- మైనార్టీ సంక్షేమ శాఖ బాధ్యతల అప్పగింత
- అదేవిధంగా పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ కేటాయింపు



11లో

భారతశక్తి

# బస్సుల ప్రమాదానికి కారణం ఏమిటీ

ఆర్థిక స్థిరత్వం ఉన్నవారు కార్లు కొనుగోలు చేస్తారు. సుదూర ప్రాంతాలలో ప్రయాణం చేయడానికి కార్ల మీదనే వెళుతుంటారు. మధ్యతరగతి, పేద వర్గాలకు చెందినవారు మాత్రం ఆర్టీసీ బస్సులోనే వెళ్తారు. నేటి కాలంలో కూడా పేదలకు, మధ్యతరగతి వారికి ఆర్టీసీ బస్సులు అనేది అత్యంత నమ్మకమైన ప్రయాణ సాధనాలుగా ఉన్నాయి. పైగా ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల చాలామంది మహిళలు బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ బస్సులను సుశిక్షితులైన డ్రైవర్లు నడుపుతారు. అందువల్లే చాలామంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయడానికి ఇష్టపడుతుంటారు. పైగా ఇటీవల కాలంలో ప్రైవేటు బస్సులలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న నేపథ్యంలో చాలామంది ఆర్టీసీ బస్సులనే నమ్ముతున్నారు.ఆర్టీసీ బస్సులను డ్రైవర్లు సమర్థవంతంగానే తోలుతున్నప్పటికీ.. బిజీ రోడ్లమీద ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ఆర్టీసీ బస్సులు ప్రమాదానికి గురవుతున్నాయి. సోమవారం మిర్జాగూడ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురి కావడానికి ప్రధాన కారణం కంకరలోడుతో వస్తున్న టిప్పర్. ఈ రోడ్డు మీద ఉన్న గుంతను తప్పించబోయి కంకరలోడు టిప్పర్ డ్రైవర్ ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. రెండు వాహనాలు కూడా విపరీతమైన వేగంతో ఉండడం.. టిప్పర్ బస్సును అత్యంత వేగంగా ఢీకొట్టడంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉంది. టిప్పర్ ఢీ కొట్టిన నేపథ్యంలో ఆర్టీసీ బస్సును తోలుతున్న డ్రైవర్ అక్కడికక్కడే చనిపోయాడువారం రోజుల వ్యవధిలోనే రెం డు బస్సు ప్రమాదాలు రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు.. ప్ర భుత్వాల నిర్లక్ష్యానికి పరాకాష్ఠగా నిలిచా యి. కర్నూలు అగ్నిప్రమాదంలో 19 మంది, చేవెళ్ల ఆర్టీసీ దుర్ఘటనలో 20కి పైగా మరణించడంగ్రాృంతి కలిగించే అంశం. ప్రజాకర్షక ఉద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలు, వాటికి అనుగుణంగా మౌలిక వస తులు, రవాణా వ్యవస్థను సిద్ధం చేయంకపోవడం వల్లనే ఈ దుర్ఘటనలు సంభవిం చాయి.ఒకవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తూ, మరోవైపు పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడపకపోవడం ఆర్టీసీ సంస్థ తీవ్ర వైఫల్యంగా పేర్కొనవచ్చు. సోమవారం చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డ ప్ర మాదంలో మరణాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం, ఆర్టీసీ బస్సులో ఓవర్‌లోడింగ్ ఉండటమే. ఉచిత ప్రయాణ పథకం ద్వారా బస్సులలో రద్దీ విపరీతంగా పెరిగినప్పటికీ, సంస్థ అదనపు సర్వీసులను నడ పడానికి బదులు, ఉన్న బస్సుల్లోనే సీటిం గ్ సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటుంది.ప్రజా రవాణా వ్యవ స్థ నిబంధనల ప్రకారం ఇది స్పష్టమైన ఉల్లంఘన. ప్రయాణికులకు భద్రత కల్పించడంలో ఆర్టీసీ విఫలమైంది. ఈ ఓవర్‌లో డింగ్‌కు బాధ్యులైన అధికారులపై, సిబ్బందిపై తక్షణమే నియమాలను అనుసరించి చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ బస్సు ప్రమాదానికి మరో కీలక కారణం.. జాతీయ రహదారి (ఎన్‌హెచ్) విస్తరణ పనులు ఏళ్ల తరబడి నిలిచిపోవడం.రద్దీగా ఉండే ఈ మార్గాన్ని ఇరుకుగా ఉంచడం, మౌలిక సదుపాయాల లోపాన్ని తెలియజేస్తోంది. స్థానిక రాజకీయ వివాదాలు, పర్యావరణ అనుమతుల సాకులతో రోడ్డు పనులను పెండింగ్‌లో ఉంచడం అనేది అధికారుల విధుల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోంది. ఓవర్‌లోడింగ్‌తో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు, ఇరుకు రోడ్డుపై అతివేగంతో వచ్చి న లారీని ఢీకొనడం.. ఈ ప్రమాదం పాల నా వైఫల్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు ను టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో 19 మంది మరణించారు. అయితే ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు కొత్తేమీ కాదు. ఇప్పటివరకు చేవెళ్ల రహదారిపై చోటుచేసుకున్న ప్రమాదాల్లో 200 మంది మృతి చెందగా.. 600 మంది గాయాలపాలయ్యారు. అసలు ఆ రోడ్డుపై ఎందుకిలా ప్రమాదాలు జరుగుతున్నాయనేది ప్రశ్నార్థకంగా మారిపోయింది.నిజానికి ఎన్ హెచ్ 163 అప్పా జంక్షన్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణం ప్రతిపాదన ఉంది. అయితే, ఈ రహదారికి ఇరు వైపులా చెట్లు ఎక్కువగా ఉ ండటంతో గ్రీన్ ట్రైబ్యునల్ అనుమతుల జాప్యంతో నిర్మాణాలకు బ్రేక్ పడుతోంది. హైదరాబా ద్- ఎన్‌హెచ్ 163 (చేవెళ్ల రోడ్డు)లో గత ఐదేళ్లలో మేజర్ యాక్సిడెంట్స్ చాలానే అయ్యాయి. ఇరుకైన రోడ్లు, షార్ప్ బెండ్స్, ఓవర్‌లోడ్ టిప్పర్లు, రాంగ్-సైడ్ డ్రైవింగ్ కారణంగా ప్రతి నెలా ఒకటి రెండు ఘోరాలు జరుగుతూనే వస్తున్నాయి.సోమవారం ప్రమాదానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగం కారణమైతే, గతేడాది డిసెంబర్ 2వ తేదీన ఆలూరు గేట్ దగ్గర వేగంగా వస్తున్న లారీ కూరగాయల వ్యాపారులపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోగా, పది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఇలా 2018 నుంచి జరి గిన వివిధ ప్రమాదాల్లో ఇప్పటి వరకూ 200 మందికి పైగా చనిపోయారు. ఆరు వందల మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. కర్నూలు బస్సు అగ్నిప్రమాదం వెనుక ప్రైవేటు రవాణా సంస్థల అక్రమ ధోరణి స్పష్టంగా ఉంది. అనుమతులు లేకుండా బస్సు రూపకల్పనను మార్చడం, అత్యంత మండే స్వభావం గల వస్తువులను తరలించడం అనేది చట్టపరంగా నిబంధనల ఉ ల్లంఘన మాత్రమే కాదు, నేరపూరితమై న చర్య. ప్రయాణికులకు భద్రత కల్పించే కనీస నిబంధనలను, అగ్ని నిరోధక ప్రమాణాలను విస్మరించినందుకు ఆ సంస్థలపై ఉ క్కుపాదం మోపాలి. ఈ అక్రమాలకు పాల్పడే సంస్థలపై లైసెన్స్‌ల రద్దుతో పా టు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

# అప్పులతో సాగేదెలా...

విజయవాడ, నవంబర్ 4 (భారతశక్తి ప్రతినిధి):

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయానికి, ఖర్చుల మధ్య పొంతన కుదరడం లేదు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం పేరుతో విపరీతంగా ఖర్చు కనిపిస్తోంది. ఆ ఖర్చుకు ఆదాయానికి పొంతన ఉండటంలేదు. ఎప్పటికప్పుడు ఆదాయం పెరుగుతున్నా ఖర్చులు అంత కంటే ఎక్కువే పెరుగుతున్నాయి. ఆర్బీఐ ఇచ్చే సెక్యూరిటీల వేలం కాకుండా.. ఇతర మార్గాల ద్వారానూ రుణాలు సేకరిస్తున్నారు. రాష్ట్రాలకు ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకు సెక్యూరిటీలు వేలం వేసి రుణాలిస్తుంది. ఇలా ప్రభుత్వ సెక్యూరిటీలను వేలంపెట్టి తీసుకువస్తున్న రుణాలు సరిపోవడంలేదు. ఇప్పటికే ఈ రంగం ద్వారా 80 శాతం వరకు రుణాలను తీసుకున్న ఆర్థికశాఖ మరో 11,900 కోట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే బడ్జెట్ అంచనాల్లో 80 శాతం వరకు రుణాలను ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంది. మూడో త్రైమాసికంలో వినియోగించుకునే రుణాలతో కలిపి 95 శాతానికి రుణం చేరుకుంటుందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. వార్షిక బడ్జెట్‌లో రూ. 79,926 కోట్ల రుణాలను తీసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రతిపాదించింది. ఇందులో సెప్టెంబర్ వరకు 64,800 కోట్ల రుణాలను మార్కెట్ బారోయింగ్స్ ద్వారా సేకరించింది. ఇప్పుడు అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు 11,900 కోట్లు సేకరించాలని ఇండెంట్ దాఖలు చేసింది. దీంతో మొత్తం రుణాలు 76,700 కోట్లకు చేరుకుంది. అంటే చివరి త్రైమాసికం జనవరి నురచి మార్చి వరకు లో కేవలం రూ. 3,226 కోట్లు




మాత్రమే తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకూ సొంత ఆదాయం నుంచి రూపాయి కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. అప్పులతోనే అభివృద్ధి పనులు చేయాలి. అమరావతికి ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణాలు ఇస్తున్నాయి కాబట్టి అమరావతి పనులు చురుకుగా సాగుతున్నాయి. పోలవరం పనులకు కావాల్సిన నిధులను కేంద్రం సమకూరుస్తోంది. కేంద్ర పథకాల ద్వారా వస్తున్న నిధులను సమర్థంగా వాడుకోవడంతో చాలా వరకూ పనులు సాగుతున్నాయి. రోడ్లు, మౌలిక సదుపాయాల పనులు అలా కొనసాగిస్తున్నారు. కానీ ఎప్పటికప్పుడు వచ్చి పడుతున్న అదనపు ఖర్చుల వల్ల.. లోటు పెరిగిపోతోంది. రుణాల చెల్లింపులకు తోడు... ఇతర మార్గాలలో తీసుకు వచ్చిన రుణాలకు చెల్లింపులు చేయాల్సి ఉండటంతో ఆ భారం పెరుగుతోంది. ఆదాయం పెంచుకోకపోతే సమస్యలు వస్తాయని ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రతిపాదనలు ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఈ ఏర్పడిన ఈ కమిటీలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉ న్నారు. శాఖల వారీగా ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, సంక్షేమ పథకాలకు నిధులను అందుబాటులో ఉంచడానికి అవసరమైన చర్యలను మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఆదాయాన్ని పెంచేందుకుగల మార్గాల అన్వేషణతో పాటు దానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు తీసుకోవాల్సి చర్యలను కూడా సూచించాల్సి ఉంటుంది.ప్రభుత్వానికి ఆదాయం పెరగడం అంటే ప్రధానంగా పన్నులు పెంచడమే ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పన్నులు ఏ రూపంలోనూ పెంచలేరు. కానీ పరోక్ష పద్దతిలో మాత్రం పన్నులు పెంచడం ద్వారా ప్రజలకు నొప్పి తెలియకుండా చేయవచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆ పరోక్ష పన్నుల క్రియేటివిటీని చూపించేందుకు ప్రభుత్వం ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఆర్థిక సమస్యలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు.. అవి పెరుగుతూనే పోతున్నాయి.

# డైవర్షన్ పాలిటిక్స్..

విజయవాడ, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

ఇటీవల డైవర్షన్ పాలిటిక్స్ అనే మాట ప్రధానంగా వినిపిస్తోంది. ప్రభుత్వంపై ఏవైనా విమర్శలు, పాలనా వైఫల్యాలు బయటపడినప్పుడు ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నది ఒక వాదన. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అదే మాట వినిపిస్తోంది. ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే తరహా విమర్శలు చేసేది. ఇప్పుడు అవే విమర్శలు వైసీపీ నేతలు చేస్తుండడంతో డైవర్షన్ పాలిటిక్స్ అంటే ఏంటి అనే చర్చ ప్రజల్లో ఉంది. అయితే ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు కూటమి ప్రభుత్వానికి అంత అవసరం ఏమి వచ్చిందన్నది ఒక వాదన. దానికి వైసీపీ నుంచి వస్తున్న కారణాలు.. కాశీబుగ్గ తొక్కిసలాట, తుఫాన్ అని చెబుతున్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే ఈ తరహా ఆరోపణలు చేశారు.కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటన ప్రభుత్వ వైఫల్యంగా చెబుతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. భక్తులు భారీగా తరలి వస్తారని తెలిసి పోలీస్ శాఖ నిర్లక్ష్యం చేసింది అన్నది వైసిపి ఆరోపణ. అయితే అది ప్రముఖ దేవస్థానం కాదు. దేవాదాయ శాఖ పరిధిలో లేదు. ఆ శాఖ అధికారుల పర్యవేక్షణలో లేదు. ఆపై నిర్వాహకులు సైతం తాము పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెబుతున్నారు. అంత మంది భక్తులు వస్తారని కూడా అంచనా వేయలేకపోయామని చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వెంటనే స్పందించింది. ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించింది. క్షతగాత్రులతోపాటు తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. మంత్రి నారా లోకేష్ నుంచి మరో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వరకు అంత శ్రీకాకుళం వచ్చారు. ఆ జిల్లా మంత్రులతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. అలాంటప్పుడు తొక్కిసలాట ఘటన నేపథ్యంలో మాజీ మంత్రి అరెస్ట్ జరగడం అని వైసిపి చెప్పడం ఎంతవరకు కరెక్ట్.ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అది తీవ్ర వాయుగుండంగా, తీవ్ర తుఫానుగా మారి ఏపీ తీరంపై విరుచుకుపడుతుందని హెచ్చరించింది. అది మొదలు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రజలను అప్రమత్తం చేసింది. ముందస్తు హెచ్చరికలు పంపింది. తుఫాను ముందస్తు చర్యలు చేపట్టింది. యుద్ధ ప్రాతిపదికన పనులు కోసం కోటి రూపాయల చొప్పున ప్రతి జిల్లాకు కేటాయించింది. అర్ధరాత్రి వరకు సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ సచివాలయంలోనే గడిపారు. మంత్రి లోకేష్ అయితే రాత్రంతా సచివాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తుఫాను సహాయ చర్యల్లో సైతం ప్రభుత్వం ముందు వరుసలో నిలిచింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి మూడు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించింది. నిత్యవసరాలను పంపిణీ చేసింది. పంట నష్టం నివేదికను తయారు చేసింది. పరిహారం కూడా అందించేందుకు ప్రకటన చేసింది. కానీ తుఫాను సహాయ చర్యల్లో ప్రభుత్వం వెనుకబడిపోయిందని.. అందుకే జోగి రమేష్ అరెస్టు జరిగిందని వైసీపీ నేతలు చెబుతున్నారు.విపత్తులతో పాటు ప్రమాదాలు చెప్పి రావు. అవి సహజం కూడా. అయితే ఇప్పుడు ఈ రెండు విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమయిందని.. అందుకే కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టు జరిగిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెప్పడం విశేషం. అధినేత జగన్మోహన్ రెడ్డి తుఫాను బాధితులను పరామర్శించలేదు. అంతెందుకు ప్రభుత్వ విధానాలపై వైసీపీ పోరాటాలు, ఆందోళనలు చేసిన సమయంలో అరెస్టు చేసి ఉంటే దానిని డైవర్షన్ పాలిటిక్స్ అంటారు. కానీ విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం చక్కగానే పనిచేస్తుంది. ఇటువంటి సమయంలో డైవర్షన్ పాలిటిక్స్ ప్రభుత్వానికి అవసరమా? అన్నది ప్రశ్న. కానీ ఇప్పుడు వైసీపీ లేనిపోని అంశాలపై పోరాడుతుందే తప్ప.. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేయడం లేదన్నది హైలెట్ అవుతోంది. అది అంతిమంగా ఆ పార్టీకే నష్టం.

## బైకు ను ఢీ కొన్న ప్రైవేటు బస్సు బోల్తాపడి ప్రయాణికులకు గాయాలు

ఏలూరు నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

లింగపాలెం మండలం జూబిలి నగర్ గ్రామ శివారులో



భారతి ట్రావెల్స్ ప్రవేట్ బస్సు బోల్తా పడింది. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామం నుంచి బస్సు హైదరాబాద్ బయలుదేరింది. ధర్మాజీగూడెం మరియు లింగపాలెం గ్రామాలలో 15 మంది ప్రయాణికులు ఎక్కినట్టు సమాచారం. బస్సు లింగపాలెం గ్రామ శివారులో ఉన్న వైన్ షాపు దగ్గరలో ఒక బైక్ ని ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోతున్న సమయంలో జూబిలి నగర్ గ్రామ శివారు టర్నింగ్ వద్ద బోల్తా పడింది. 15 మంది ప్రయాణికులలో ఒక వ్యక్తి బస్సు కిందే వుండిపోయాడు. మిగతావారిని ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స కోసం తరలించారు. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు పరిస్థితి కూడా విషమంగా వుంది.

## మరో వివాదంలో చిక్కుకున్న వైసిపి నాయకురాలు విడదల రజిని

గుంటూరు నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

మాజీ మంత్రి, వైకాపా నాయకురాలు విడదల రజిని మరో వివాదంలో చిక్కుకున,?నారు. రజిని మంత్రిగా ఉ న్నప్పుడు ఉద్యోగాలు ఇప్పిస్తామని తమ వద్ద సుమారు ఐదు కోట్లు తీసుకుని మోసం చేసిందని బాధితులు ఎస్పీకి ఫిర్యాదు చేసారు. రజిని పిఎలు శ్రీకాంత్ ,రామకృష్ణ, ఫణి,శ్రీ గణేష్ కి డబ్బులు ఇచ్చామని తెలిపారు. తాము డబ్బులు కట్టిన వివరాలతో సహా వచ్చి ఫిర్యాదు చేశారు. రజినిపై వరుస ఫిర్యాదులు వస్తున్న సంగతి తెలిసిందే.

# మారనున్న పులికాట్ సరస్సు

తిరుపతి, నవంబర్ 4,(భారతశక్తి ప్రతినిధి):

తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సును ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చే సైబీరియన్ ఫ్లెమింగో



పక్షులకు.. ఇది శాశ్వత నివాసంగా మారడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల పాటు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌కు.. లక్షలాది మంది పక్షి ప్రేమికులు హాజరుకానున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు.తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సు దశ మారనుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ సరస్సు ఉప్పునీటికే కాకుండా.. వేల కిలో మీటర్ల దూరం ప్రయాణించి వచ్చే సైబీరియన్ పక్షులకు చాలా ఫేమస్. ఏటా శీతకాలంలో పులికాట్ సరస్సుకు విదేశీ అతిథులు ఫ్లెమింగో పక్షులు రాకమొదలైంది. ఈ నేపథ్యంలో ఇక్కడ మూడు రోజుల పాటు ఫ్లెమింగో ఫెస్టివల్ జరగనుంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఫెస్టివల్‌కు.. లక్షలాది మంది పక్షి ప్రేమికులు హాజరుకానున్నారు. అయితే ఈ ఫ్లెమింగో పక్షులు కేవలం శీతకాలంలోనే కాదు.. ఇకపై ఏడాదంతా పక్షి ప్రేమికులకు కనువిందు చేయనున్నాయి. ఈ మేరకు పులికాట్ సరస్సును వాటికి శాశ్వత నివాసంగా మల్చడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పిస్తామన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.పులికాట్ సరస్సుకు శీతకాలం అతిథుల రాక మొదలైందని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న ఫ్లెమింగోలు మనందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయని పవన్ కళ్యాణ్ అన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు పులికాట్ పరిసరాల్లో ఈ ఫ్లెమింగో పక్షులు ఉ ంటాయని.. అందుకే ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట వేడుక చేసుకుంటామన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి 7-8 లక్షల మంది పక్షి ప్రేమికులు రానున్నట్లు తెలిపారు. ఇది ఫ్లెమింగోలతో ప్రజలకు ఉన్న అనుబంధానికి నిదర్శనమని పవన్ పేర్కొన్నారు.

అందరూ ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఈ ఫ్లెమింగోలు.. జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు.. మన ఆతిథ్యం నచ్చిందో ఏమో, ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయి. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా.. ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నాం. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా.. ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫొటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం" అని పవన్ కళ్యాణ్ ప్రకటించారు.ఇటీవల మొంథా తుఫాన్ ఎంత విధ్వంసం సృష్టించిందో తెలిసిందే. అయితే ఈ తుఫాన్ ప్రారంభానికి ముందే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా.. అటవీ శాఖ ఆధ్వర్యంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు. రానున్న మూడు నెలలు ఫ్లెమింగోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు చెప్పారు.

# వైసీపీకి దూరంగా మేకపాటి




నెల్లూరు, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

జగన్మోహన్ రెడ్డికి మరో సీనియర్ షాక్ ఇవ్వబోతున్నారా? పార్టీకి గుడ్ బై చెబుతారా? పార్టీలో పరిస్థితులపై మనస్థాపంతో ఉన్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నెల్లూరు జిల్లా వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చింది. 2024 ఎన్నికల కు ముందు చాలామంది సీనియర్లు పార్టీని వీడారు. ఎన్నికల అనంతరం అదే జిల్లాకు చెందిన వైసిపి కీలక నేత విజయసాయిరెడ్డి సైతం గుడ్ బై చెప్పారు. అప్పటినుంచి నెల్లూరులో పరిస్థితి మరింత తీసికట్టు గా మారింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని అనుభవించిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ జాడలేకుండా పోయింది. కాకాని గోవర్ధన్ రెడ్డి ఉన్న పరిస్థితుల్లో ఏమంత ఆశాజనకం కనిపించడం లేదు. ఇటువంటి తరుణంలో సీనియర్ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి ఈరోజు సంచలన వ్యాఖ్యలు చేశారు.వైయస్సార్ కుటుంబానికి అత్యంత విధేయుడు మేకపాటి రాజమోహన్ రెడ్డి . అటు తర్వాత జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచారు కూడా. ఎంపీగా కూడా ఆయనకు అవకాశం దక్కింది. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డికి సన్నిహితంగా మెలిగారు.. ఎంతో 2019లో గెలిచిన మేకపాటి గౌతం రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. ఐటీతో పాటు పరిశ్రమల శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. గౌతమ్ రెడ్డి ఆ శాఖలో తనదైన మార్క్ చూపించారు. కానీ అకాల మరణంతో మేకపాటి కుటుంబంలో విషాదం అలముకుంది. మేకపాటి రెండో కుమారుడు ఎమ్మెల్యేగా ఉప ఎన్నికల్లో గెలిచారు. కానీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. మొన్నటి ఎన్నికల్లో రెండు చోట్ల మేకపాటి కుటుంబానికి అవకాశం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే రెండింత ఆ కుటుంబ సభ్యులకు అపజయం ఎదురయింది. అయితే గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలతో మేకపాటి రాజమోహన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకానొక సమయంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరతారని కూడా టాక్ నడిచింది. కానీ ఇన్నాళ్లకు ఆయన నోటి నుంచి అసంతృప్తి మాటలు రావడం హాట్ టాపిక్ అవుతోంది.తాజాగా మీడియా ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు రాజమోహన్ రెడ్డి. జగన్ చుట్టూ భజన పరులు ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారే ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదనతో అన్నారు. జగన్ చుట్టూ కోటరీ ఉందన్నట్టు మాట్లాడారు. జగన్ సైతం భజన పరులకే నమ్ముతున్నారని అభిప్రాయంతో మాట్లాడారు. అయితే ఇదివరకే జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, పార్టీలో నెంబర్ 2 గా ఎదిగిన విజయసాయిరెడ్డి సైతం ఇదే తరహా ఆరోపణలు చేశారు. ఇప్పుడు ఆయన మాదిరిగానే రాజమోహన్ రెడ్డి అలానే మాట్లాడుతుండడంతో చర్చకు దారితీస్తోంది. అయితే ఇప్పుడు భజనపరులు అన్న పదం మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ను ఉద్దేశించి చేసినదా అన్న అనుమానం కలుగుతోంది. నిన్ననే అనిల్ కుమార్ యాదవ్ మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేశారు. మాజీమంత్రి జోగి రమేష్ అరెస్ట్ పై మాట్లాడారు. అయితే ఇప్పుడు రాజమోహన్ రెడ్డి బూతులు మాట్లాడవద్దు అంటూ వైసీపీ నేతలకు సూచించారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే రాజమోహన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి షాక్ ఇస్తారా అన్న అనుమానం కలుగుతోంది. దీనిపై భవిష్యత్తులో క్లారిటీ రానుంది.

# మళ్లీ వేడెక్కిన రాజకీయాలు

విజయవాడ, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. నకిలీ మద్యం తయారీ కేసులో జోగి రమేష్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేస్తారని గత కొద్ది రోజుల నుంచి ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లిన మరుసటి రోజు.. అదీ ఆదివారం జరగడంతో పాటు కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన ను డైవర్షన్ ను చేసేందుకు జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ ఈ కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం మేరకే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని, ఇందులో ప్రభుత్వ ప్రమేయం ఎందుకుంటుందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారునిజానికి మాజీ మంత్రి జోగి రమేష్ ను రెండు రోజుల క్రితమే ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచే ఆయన అరెస్ట్ జరిగి తీరుతుందని అందరూ అంచనా వేసుకుంటున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న జనార్ధనరావును విచారించిన సమయంలో తనకు మూడు కోట్ల సాయం చేస్తానని, ఆఫ్రికాలో డిస్టలరీని పెట్టుకోవచ్చని జోగి రమేష్ ఆశపెట్టడం వల్లనే తాను నకిలీ మద్యం తయారీకి ఉపక్రమించానని చెప్పాడు. చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి నేత జయచంద్రారెడ్డి సహకారం తీసుకుని ములకల చెరువులో నకిలీ మద్యం తయారీని ఏర్పాటు చేసుకోవాలని కూడా తనకు జోగి రమేష్ సనూచించినట్లు పోలీసుల విచారణలో జనార్ధనరావు వెల్లడించిన విషయాన్ని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు.. కానీ మూడు కోట్ల రూపాయలు జనార్ధన్ రావుకు ఇచ్చి నకిలీ మద్యం తయారు చేయించాల్సిన అవసరం జోగి రమేష్ కు ఎందుకుంటుందని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. జోగి రమేష్ కు, జనార్ధనరావుకు సంబంధం లేదని కేవలం రాజకీయ కక్షతోనే జోగి రమేష్ పై ప్రభుత్వం ఈ అక్రమ కేసు బనాయించిందన్నది వైసీపీ నేతల ప్రధాన ఆరోపణ. నాడు చంద్రబాబు నివాసం పై దాడికి వెళ్లినందుకు కక్ష కట్టి జోగి పై ఈ కేసును బనాయించారని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియాలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. జోగి రమేష్ కూడా కొన్ని రోజుల నుంచి తనను ఈ కేసులో అరెస్ట్ చేస్తారని తెలిసి, ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన కనకదుర్గ గుడిలోనూ ప్రమాణం చేసిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద జోగి రమేష్ అరెస్ట్ తో రాజకీయ రగడ మాత్రం మొదలయింది.

# దేవుడి సేవ చేశాను...

## ఎన్ని కావాలంటే అన్ని కేసులు పెట్టుకోండి

శ్రీకాకుళం, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

శ్రీకాకుళం జిల్లా పలాసలోని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట జరిగి 9మంది భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకులు, ఓనర్ హరి ముకుంద పండా స్పందించారు. దమ్ముంటే.. తనపై ఒకటి కాదు 10 కేసులు పెట్టుకోండి అని ఆయన ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అంతా శ్రీనివానుడు చూసుకుంటాడు అని అన్నారు. భక్తులు కోసం, మంచి జరుగుతుందని ఆలయం కట్టానని ఆయన చెప్పారు. ఆలయం కట్టడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన పని లేదన్నారు.నా సొంత స్థలంలో, నా సొంత డబ్బుతో దేవాలయం నిర్మించుకున్నానని ఆయన వివరించారు. పేదలకు సాయం చేయడానికి కార్యక్రమాలు చేస్తున్నా అని వెల్లడించారు. తొక్కిసలాట మరణాలతో నాకేం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. అంతమంది భక్తులు వస్తారని నాకు కూడా తెలియదన్నారు హరి ముకుంద పండా. దేవుడి గుడికి పర్మిషన్ లేంటి? అని ఆయన ప్రశ్నించారు. నాకు 94ఏళ్లు. ఒక్కసారిగా జనం వచ్చేశారు. వారిని కంట్రోల్ చేయలేకపోయాను. నేను పక్కకి వెళ్లిపోయాను. నా మీద కేసు పెట్టుకోండి. టెంపుల్ కట్టానని కేసు పెట్టుకోండి. నా జాగాలో నా డబ్బుతో టెంపుల్ కట్టాను. ఎవరి పర్మిషన్ అవసరం లేదు. ఈ గుడిలో నాకు పైసా రాదు. రోజూ నేనే నా చేతి నుంచి డబ్బులు పెడతాను. బియ్యం బస్తాలు తెప్పించాను. ప్రసాదం చేయించి భక్తులకు పంచి పెడతాను. 9 మంది చనిపోయారో, 10 మంది చనిపోయారో, 50 మంది చనిపోయారో నాకు తెలీదు.నాకు తెలిసిందల్లా ఒక్కటే.. దేవుడి సేవ. ఉదయం లేచినప్పటి నుంచి శ్రీనివాసుడి సేవ చేసుకుంటాను. గుడికి వచ్చినోళ్లకు జాగ్రత్తగా వెళ్లండి అని చెబుతాను. దేవుడి ప్రసాదం ఇస్తారు తిని వెళ్లండి అని చెప్తాను. ప్రభుత్వానికి దమ్ముంటే నాపై 10 కేసులు పెట్టుకోమనండి. నేను ఏం తప్పు చేశాను? ఎవరినైనా కొట్టానా? తిట్టానా? నా ఇంట్లో డబ్బు తీసుకెళ్లి అన్నం వండి పేదలకు, భక్తులకు పెడుతున్నా. నాపై కేసు ఎందుకు పెడుతుంది?. దమ్ముంటే కేసు పెట్టండి. ఏం కేసు పెడతారో పెట్టుకోండి" అని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఓనర్ హరి ముకుంద పండా అన్నారు.





### ఆలయానికి ఎంతో చరిత్ర

తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనానికి ప్రతిరోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. కొన్ని గంటల పాటు క్యూలైన్లలో నిలబడినా తనివితీరా స్వామివారి దర్శనం కలగకపోవచ్చు. స్వామివారిని కనులారా దర్శించుకోవడానికి మళ్లీ మళ్లీ వెళ్లే భక్తులు కూడా ఉంటారు.ఏపీలోని పలాసకు చెందిన హరిముకుంద పండా పన్నెండేళ్ల క్రితం తిరుమలకు వెళ్లారు. స్వామివారి దర్శనం సంతృప్తికరంగా జరగలేదని బాధపడ్డారు. దీంతో ఆయన కుటుంబం తిరుమల లాంటి ఆలయాన్నే పలానలో నిర్మించాలని సంకల్పించింది. ఏడేళ్ల క్రితం నిర్మాణం ప్రారంభించగా, 2023లో పూర్తయింది. ఇవాళ అదే కాశీబుగ్గలో తొక్కిసలాట జరగడం విషాదకరం. ముకుంద పండాకు ఇప్పుడు 97 ఏళ్లు దాటాయి. హిందువులందరిలాగే ఆయనకు కూడా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి అంటే విపరీతమైన భక్తి. ఒకరోజు స్వామిని దర్శించుకోవటానికి తిరుపతి వెళ్లారు. స్వామి వారిని దర్శించుకునే సమయంలో ఆలయ సిబ్బంది ఆయనకు ఇబ్బంది కలిగించారు.స్వామిని తనివితీరా దర్శించుకోనివ్వకుండా పక్కకు నెట్టేశారు. దాంతో వెంటనే అక్కడి నుంచి ముకుంద పండా పలాసా వచ్చేశారు. తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

### తల్లి ఇచ్చిన సూచనతో.. మహోన్నతమైన కార్యం..

తన స్వామిని కళ్లారా చూడలేకపోయానని మదనపడ్డారు. అదే విషయాన్ని తన తల్లికి చెప్పారు. వెంటనే తన తల్లి పలాసాలోనే అటువంటి ఆలయాన్ని నిర్మించమని చెప్పిందట. అదే తడవుగా ముకుంద పండా ఆలయ పనులు ప్రారంభించారు.అందుకు పలాసా నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో 12 ఎకరాలు భూమిని వాడారు. ఐదేళ్లలో ఆలయాన్ని నిర్మించారు. తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎలా ఉంటుందో అదే విధంగా కోట్ల రూపాయల ఖర్చుతో ఈ ఆలయాన్ని నిర్మించారు. కొన్ని విషయాలు మనిషిని ఎంతవరకైనా తీసుకెళ్తాయో, అనుకున్నది సాధించేలా చేస్తాయో ముకుంద పండా ద్వారా అందరికి మరోసారి తెలిసింది. 97 ఏళ్ల వయసులో కూడా తానే గుడి పనులు అన్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. ముకుంద పండా ఒడిశా రాజ కుటుంబానికి చెందిన వారు. ఆయన తల్లి నిత్యం అమ్మవారి ఉపాసన చేస్తూ తమ ఇంటికి వచ్చిన వారికి దానధర్మాలు చేస్తూ ఉంటారు. ఎవరితోనూ మాట్లాడరు. నిత్యం దైవ ధ్యాన నిమగ్నులై ఉంటారు. ఆమెకు ఒక్కగానొక్క కుమారుడు హరిముకుంద పండా. ఆయనే పగలనక, రాత్రనక ఐదేళ్లు కష్టపడి ఎవరి దగ్గరా ఒక్క రూపాయి కూడా ఆశించకుండా కొన్ని కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణాన్ని నిర్విరామంగా కొనసాగించారు. ఈ ఆలయ నిర్మాణానికి ఏ ఇంజనీర్ సహాయం కూడా తీసుకోలేదు. తన తల్లి విష్ణుప్రియ వాస్తు శాస్త్రంలో ప్రజ్ఞురాలు కావడంతో ఎక్కడ ఏ ఆలయ నిర్మాణం చేయాలి? ఏ విగ్రహం పెట్టాలి? శిల్పాలు ఏ విధంగా ఉండాలి? అనే వాటిలో తల్లి ఆదేశం ప్రకారం ముకుంద నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయంలో శిల్పకళకు ప్రాధాన్యం ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు జైపూర్ నుంచి అనేక ఏకశిల విగ్రహాలను తెప్పించి ప్రతిష్ఠించారు.

**దక్షిణ మధ్య రైల్వే**

మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండరు ప్రకటన నెం. డిఆర్ఎం/ పనులు/ఎస్‌సి/139-160/2025/ఓటి, తేది: 31-10-2025** PUB/1382

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 28-11-2025న 14.00 గం.ల వరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: **01**, **ఇ-టెండరు నెం.**: 139_సిఆర్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** ఎస్‌సి-కెజడ్‌జె సెక్షన్: డివిఎస్/కెజడ్‌జె- డీజిల్ స్టోర్స్ డిపోలో కొత్త కార్యాలయ భవనం యొక్క నిర్మాణం మరియు డిపో స్టోర్స్ పున:రుద్ధరణ. **సుమారు టెండరు విలువ (₹)**: 2,15,19,694/-, **ఇఎండి (₹)**: 2,57,600/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 09, **నిర్వహణ కాలం నెలలలో**: 36.

క్ర.సం.: **02**, **ఇ-టెండరు నెం.**: 140_ఎన్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** కెజడ్‌జె-బిపిక్యూ సెక్షన్: పిడిపిఎల్ - కెవైఓపి స్టేషనల మధ్య కి.మీ. 296/27-25 వద్ద బిఆర్ నెం. 94 (ఎగువ & దిగువ) కొరకు పిఎస్‌సి స్లాబ్‌లతో ప్రస్తుతం ఉన్న 5x12.20 మీ. స్టీల్ గర్డర్ల యొక్క పున:స్థాన ప్రతిపాదన. **సుమారు టెండరు విలువ (₹)**: 6,97,33,782/-, **ఇఎండి (₹)**: 4,98,700/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 09, **నిర్వహణ కాలం నెలలలో**: 36.

క్ర.సం.: **03**, **ఇ-టెండరు నెం.**: 141_ఎన్ డబ్ల్యు_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** వికెబి-పిఆర్ఎల్ఐ సెక్షన్: డిఇఎన్/నార్త్- వెస్ట్ /ఎస్‌సి సెక్షన్ పరిధిలో 8.482 కి.మీ.ల పొడవు కొరకు 30 సిఎం నకు బల్లాస్ట్ కుషన్ పెంపు మరియు రీకూప్‌మెంట్‌తో సహా సిటిఆర్(పి) మరియు 9.148 కి.మీ.ల పొడవు కొరకు కొత్త ఫిట్టింగ్‌తో ప్రస్తుతం ఉన్న ఫిట్టింగ్స్ యొక్క త్రూ ఫిట్టింగ్ రిన్యువల్ మరియు 23.47 కి.మీ.ల పొడవు కొరకు టిఆర్ఆర్ (పి) **సుమారు టెండరు విలువ (₹)**: 2,75,98,467/-, **ఇఎండి (₹)**: 2,88,000/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **04**, **ఇ-టెండరు నెం.**: 142_ఎన్ డబ్ల్యు_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** బీదర్-జిఆర్ సెక్షన్: ఎడిఇఎన్/బీదర్ సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/పి.వే/హెచ్ఎంబిడి సెక్షన్‌లో కెహెచ్ఎస్‌పి-టిజెఎస్‌పి స్టేషనల మధ్య ఎస్ఎల్ లైన్ పై కి.మీ. 0.00 నుండి 97.70 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ పనులు మరియు వివిధ రకాల ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత పనులు కాని ఇతర). **సుమారు టెండరు విలువ (₹)**: 1,16,29,931/-, **ఇఎండి (₹)**: 2,08,200/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **05**, **ఇ-టెండరు నెం.**: 143_ఎన్ డబ్ల్యు_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** వికెబి-పిఆర్ఎల్ఐ సెక్షన్: ఎడిఇఎన్/బీదర్ సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/ పి.వే/ బీదర్ సెక్షన్‌లో జడ్‌బి- బిహెచ్ఎల్‌కె స్టేషనల మధ్య ఎస్ఎల్ లైన్‌లో కి.మీ. 64 నుండి 129 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ పనులు మరియు వివిధ రకాల ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాని ఇతర). **సుమారు టెండరు విలువ (₹)**: 1,38,52,996/-, **ఇఎండి (₹)**: 2,19,300/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **06**, **ఇ-టెండరు నెం.**: 144_ఎన్ డబ్ల్యు_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** వికెబి-పిఆర్ఎల్ఐ సెక్షన్: ఎడిఇఎన్/బీదర్ సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/ పి.వే/ యుడిజిఆర్ సెక్షన్‌లో వికెబి- పిఆర్ఎల్ఐ స్టేషనల మధ్య ఎస్ఎల్ లైన్‌లో కి.మీ. 129 నుండి 200 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ పనులు మరియు వివిధ రకాల ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత పనులు కాని ఇతర). **సుమారు టెండరు విలువ (₹)**: 1,13,85,841/-, **ఇఎండి (₹)**: 2,07,000/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **07**, **ఇ-టెండరు నెం.**: 145_ఎన్ డబ్ల్యు_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** వికెబి-పిఆర్ఎల్ఐ సెక్షన్: ఎడిఇఎన్/బీదర్ సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/పి.వే/ పిఆర్ఎల్ఐ సెక్షన్‌లో ఎల్‌టిఆర్ఆర్-పిఆర్ఎల్ఐ స్టేషనల మధ్య ఎస్ఎల్ లైన్స్‌లో కి.మీ. 200.920 నుండి 269.200 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ పనులు మరియు వివిధ రకాల ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత పనులు కాని ఇతర). **సుమారు టెండరు విలువ (₹)**: 1,34,39,165/-, **ఇఎండి (₹)**: 2,17,200/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **08**, **ఇ-టెండరు నెం.**: 146_ఎన్ డబ్ల్యు_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** పిడిపిఎల్- ఎన్‌జడ్‌బి సెక్షన్: ఎడిఇఎన్/కెఆర్ఎంఆర్ సబ్ డివిజన్ పరిధిలో ఎస్-ఎస్ఇ/పి.వే/కెఆర్ఎంఆర్ సెక్షన్‌లో పిడిపిఎల్- ఎల్‌పిజెఎల్ స్టేషనల మధ్య ఎస్ఎల్ లైన్స్‌లో కి.మీ. 0 నుండి 83 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ పనులు మరియు వివిధ రకాల ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత పనులు కాని ఇతర). **సుమారు టెండరు విలువ (₹)**: 1,36,53,244/-, **ఇఎండి (₹)**: 2,18,300/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **09**, **ఇ-టెండరు నెం.**: 147_ఎన్ డబ్ల్యు_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** పిడిపిఎల్- ఎన్‌జడ్‌బి సెక్షన్: ఎడిఇఎన్/కెఆర్ఎంఆర్ సబ్ డివిజన్ పరిధిలో ఎస్-ఎస్ఇ/పి.వే/ఎఆర్ఎంయు సెక్షన్‌లో ఎల్‌పిజెఎల్- ఎన్‌జడ్‌బి స్టేషనల మధ్య ఎస్ఎల్ లైన్స్‌లో కి.మీ. 83 నుండి 178 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ పనులు మరియు వివిధ రకాల ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత పనులు కాని ఇతర). **సుమారు టెండరు విలువ (₹)**: 1,37,05,986/-, **ఇఎండి (₹)**: 2,18,600/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **10**, **ఇ-టెండరు నెం.**: 148_సిఆర్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** ఎస్‌సి-కెజడ్‌జె సెక్షన్: ఎడిఇఎన్/ఇ/ఎస్‌సి సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/ పి.వే/ ఎస్‌సి సెక్షన్‌లో ఎస్ఎన్ఎఫ్ నుండి ఎంఎల్‌వై స్టేషనల మధ్య ఎస్ఎల్ లైన్‌లో కి.మీ. 11 నుండి 22 వరకు మరియు ఎగువ, దిగువ మరియు 3వ లైన్‌లో కి.మీ. 190 నుండి 203 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ పనులు మరియు వివిధ రకాల ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాని ఇతర). **సుమారు టెండరు విలువ (₹)**: 1,82,05,027/-, **ఇఎండి (₹)**: 2,41,100/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **11**, **ఇ-టెండరు నెం.**: 149_సిఆర్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** ఎస్‌సి-కెజడ్‌జె సెక్షన్: ఎడిఇఎన్/ఇ/ఎస్‌సి సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/ పి.వే/జిటి సెక్షన్‌లో ఎంఎల్‌వై - డబ్ల్యుపి స్టేషనల మధ్య ఎగువ దిగువ మరియు క్వాడ్రపుల్ లైన్స్ పై కి.మీ. 203 నుండి 252.60 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ పనులు మరియు వివిధ రకాల పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాని ఇతర). **సుమారు టెండరు విలువ (₹)**: 1,17,28,254/-, **ఇఎండి (₹)**: 2,08,700/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **12**, **ఇ-టెండరు నెం.**: 150_సిఆర్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** ఎస్‌సి-కెజడ్‌జె సెక్షన్: ఎడిఇఎన్/ఎన్/కెజడ్‌జె సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/పి.వే/ఆలేరు సెక్షన్‌లో డబ్ల్యుపి-జిఎన్‌పి స్టేషనల మధ్య ఎగువ, దిగువ లైన్స్ పై కి.మీ. 252.60 నుండి 300 వరకు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ పనులు మరియు వివిధ రకాల ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత పనులు కాని ఇతర). **సుమారు టెండరు విలువ (₹)**: 1,04,24,378/-, **ఇఎండి (₹)**: 2,02,200/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **13**, **ఇ-టెండరు నెం.**: 151_సిఆర్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** ఎస్‌సి-కెజడ్‌జె సెక్షన్: ఎడిఇఎన్/ఎన్/కెజడ్‌జె సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పి.వే/సిఆర్/కెజడ్‌జె సెక్షన్‌లో జిఎన్‌పి-కెజడ్‌జె స్టేషన్ల మధ్య అప్ & డౌన్ లైన్లపై కి.మీ.: 300 నుండి 324 వరకు ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ పనులు మరియు మిస్‌లీనియస్ ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాకుండా ఇతరం). **సుమారు టెండరు విలువ (₹)**: 1,40,20,434/-, **ఇఎండి (₹)**: 2,20,100/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **14**, **ఇ-టెండరు నెం.**: 152_సిఆర్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** ఎస్‌సి-కెజడ్‌జె సెక్షన్: ఎడిఇఎన్/ఇ/ఎస్‌సి సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పి.వే/ఎస్ఎన్ఎఫ్ సెక్షన్‌లో ఎస్ఎన్ఎఫ్ నుండి ఎంఎల్‌వై స్టేషన్ల మధ్య డబుల్ లైన్‌పై కి.మీ.: 0.00 నుండి 11 మరియు అప్ & డౌన్ లైన్లపై కి.మీ.: 174.65 నుండి 190 వరకు ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ పనులు మరియు మిస్‌లీనియస్ ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాకుండా ఇతరం). **సుమారు టెండరు విలువ (₹)**: 1,65,05,625/-, **ఇఎండి (₹)**: 2,32,600/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **15**, **ఇ-టెండరు నెం.**: 153_ఎస్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** డికెజె-ఎంయుజిఆర్ సెక్షన్: ఎడిఇఎన్/డికెజె సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పి.వే/కెఆర్ఏ సెక్షన్‌లో డికెజె-బిడిసిఆర్ స్టేషన్ల మధ్య సింగిల్ లైన్‌పై కి.మీ.: 2.000 నుండి 48.000 వరకు ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ పనులు మరియు మిస్‌లీనియస్ ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాకుండా ఇతరం). **సుమారు టెండరు విలువ (₹)**: 78,33,399/-, **ఇఎండి (₹)**: 1,56,700/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **16**, **ఇ-టెండరు నెం.**: 154_ఎస్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** డికెజె-ఎంయుజిఆర్ & బిడిసిఆర్-ఎస్‌టిపిఎల్ సెక్షన్లు: ఎడిఇఎన్/డికెజె సబ్ డివిజన్ క్రింద ఎస్-ఎస్ఇ/పి.వే/బిడిసిఆర్ సెక్షన్‌లో బిడిసిఆర్ - జెవిఆర్‌బి మధ్య సింగిల్ లైన్‌పై కి.మీ.: 2.000 నుండి 54.000 వరకు మరియు బిటిపిడి-ఎంయుజిఆర్ స్టేషన్ల మధ్య సింగిల్ లైన్‌పై కి.మీ.: 48.000 నుండి 104.400 వరకు ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ పనులు మరియు మిస్‌లీనియస్ ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాకుండా ఇతరం). **సుమారు టెండరు విలువ (₹)**: 1,76,25,966/-, **ఇఎండి (₹)**: 2,38,200/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **17**, **ఇ-టెండరు నెం.**: 155_ఎస్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** కెజడ్‌జె-కెఐ సెక్షన్: ఎడిఇఎన్/ఎస్/కెజడ్‌జె సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పి.వే/డబ్ల్యుఎల్ సెక్షన్‌లో డబ్ల్యుఎల్-ఎన్‌కెడి స్టేషన్ల మధ్య యుడి లైన్లు మరియు అప్ & డౌన్‌పై కి.మీ: 368.800 నుండి 407.180 వరకు ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ పనులు మరియు మిస్‌లీనియస్ ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాకుండా ఇతరం). **సుమారు టెండరు విలువ (₹)**: 2,35,47,676/-, **ఇఎండి (₹)**: 2,67,800/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **18**, **ఇ-టెండరు నెం.**: 156_ఎస్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** కెజడ్‌జె-కెఐ సెక్షన్: ఎడిఇఎన్/ఎస్/కెజడ్‌జె సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పి.వే/ఎంఎబిడి సెక్షన్‌లో ఎన్‌కెడి-జిఎల్ఏ స్టేషన్ల మధ్య యుడి లైన్లు మరియు అప్ & డౌన్‌పై కి.మీ: 407.180 నుండి 458.000 వరకు ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ పనులు మరియు మిస్‌లీనియస్ ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాకుండా ఇతరం). **సుమారు టెండరు విలువ (₹)**: 1,07,70,041/-, **ఇఎండి (₹)**: 2,03,900/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **19**, **ఇ-టెండరు నెం.**: 157_ఎస్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** కెజడ్‌జె-కెఐ సెక్షన్: ఎడిఇఎన్/డికెజె సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పి.వే/డికెజె సెక్షన్‌లో జిఎల్ఏ - పిఎన్‌డిపి స్టేషన్ల మధ్య యుడి లైన్లు మరియు అప్ & డౌన్‌పై కి.మీ: 458.000 నుండి 488.000 వరకు ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ పనులు మరియు మిస్‌లీనియస్ ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాకుండా ఇతరం). **సుమారు టెండరు విలువ (₹)**: 78,33,789/-, **ఇఎండి (₹)**: 1,56,700/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **20**, **ఇ-టెండరు నెం.**: 158_ఎస్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** కెజడ్‌జె-కెఐ సెక్షన్: ఎడిఇఎన్/ఎండిఆర్ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పి.వే/ఎండిఆర్ సెక్షన్‌లో కెఎంటి-టిఎన్‌జిఎం స్టేషన్ల మధ్య యుడి లైన్లు మరియు అప్ & డౌన్‌పై కి.మీ: 488.000 నుండి 533.200 వరకు ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ పనులు మరియు మిస్‌లీనియస్ ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాకుండా ఇతరం). **సుమారు టెండరు విలువ (₹)**: 97,09,655/-, **ఇఎండి (₹)**: 1,94,200/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **21**, **ఇ-టెండరు నెం.**: 159_ఎస్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** కెజడ్‌జె-కెఐ సెక్షన్: ఎడిఇఎన్/ఎండిఆర్ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పి.వే/కెఐ సెక్షన్‌లో ఎండిఆర్-కెఐ స్టేషన్ల మధ్య యుడి లైన్లు మరియు అప్ & డౌన్‌పై కి.మీ: 533.200 నుండి 568.000 వరకు ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ పనులు మరియు మిస్‌లీనియస్ ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాకుండా ఇతరం). **సుమారు టెండరు విలువ (₹)**: 1,38,99,846/-, **ఇఎండి (₹)**: 2,19,500/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

క్ర.సం.: **22**, **ఇ-టెండరు నెం.**: 160_ఎస్_ఎస్‌సి_25_ఓటి, **పని పేరు:** ఎంటిఎంఐ-జెఎన్‌పిడి సెక్షన్: ఎడిఇఎన్/ఎండిఆర్ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పి.వే/ఎంటిఎంపి సెక్షన్‌లో ఎంటిఎంఐ-జెఎన్‌పిడి స్టేషన్ల మధ్య సింగిల్ లైన్‌పై కి.మీ.: 2.867 నుండి 77.400 వరకు ప్రతిపాదిత రక్షణ సంబంధిత ట్రాక్ పనులు మరియు మిస్‌లీనియస్ ట్రాక్ పనులు (భద్రతా సంబంధిత ట్రాక్ పనులు కాకుండా ఇతరం). **సుమారు టెండరు విలువ (₹)**: 1,24,69,704/-, **ఇఎండి (₹)**: 2,12,400/- **పూర్తిచేయు కాలం నెలలలో**: 12, **నిర్వహణ కాలం నెలలలో**: 45 (రోజులు).

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు ఎటువంటి మాన్యువల్ ప్రతిపాదనలు పరిశీలించ బడవు.
2. టెండరు షరతులు / ఇతర వివరాలు ireps.gov.in వద్ద ఐఆర్ఇపిఎస్ వెబ్‌సైట్ పై టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి, వీటిని డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును, పాల్గొనవచ్చును. మరియు ఏవేని మోడిఫికేషన్లను వీక్షించవచ్చును.
3. భావి టెండరుదారులందరూ ఆన్‌లైన్ చెల్లింపులు/ బిజి ద్వారా మాత్రమే ఇఎండి ని జమ చేయవలసినదిగా కోరడమైనది.
4. టెండరు ప్రకటనను సీనియర్ డిఇఎన్/ కోఆర్డినేషన్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, మరియు సికింద్రాబాద్ యొక్క కార్యాలయములో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించడం జరుగును, దీనిని అన్ని పనిరోజులలో చూడవచ్చును.
5. ఎలాంటి కారణం చూపకుండా టెండరు రద్దు చేయు హక్కు రైల్వేకు కలదు.
6. భావి టెండరుదారులందరూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపు నెం.లు పొంది మరియు వారి ఆఫరుతోపాటు సమర్పించ వలసినదిగా కోరడమైనది.

సీనియర్ డిఇఎన్/కో-ఆర్డ్/
A1754 సికింద్రాబాద్.

తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways. gov.in వద్ద దర్శించండి.

# సెక్స్ స్కాంలో ఆంద్రూ...

లండన్, నవంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

సమాజంలో ఒక స్థాయి ఉన్న వ్యక్తులు తమ గొప్పదనాన్ని కొనసాగించాలి. తమ స్థాయికి తగ్గట్టు పనులు చేయాలి. అలాకాకుండా అడ్డగోలుగా వ్యవహరిస్తే.. పిచ్చి పిచ్చి పనులు చేస్తే పరువు పోగొట్టుకోవాల్సి వస్తుంది. చివరికి వీధిన కూడా పడాల్సి వస్తుంది. ఈ సంఘటన కూడా అటువంటిదే. కాకపోతే ఇందులో వ్యక్తులు చాలా గొప్ప వాళ్ళు. సమాజంలో ఒక స్థాయికి మించిన పేరు సంపాదించి.. సమాజాన్ని ప్రభావితం చేయగల స్థాయి ఉన్నవారు. ఇంతకీ ఏం జరిగిందంటే..ఇటీవల అగ్రరాజ్యం అమెరికాను సె×× కుంభకోణం ఓ కుదుపు కుదిపింది. ఈ కేసుకు సంబంధించిన పత్రాలలో రాజకీయ నాయకులు, ధనవంతులు ఉన్నారని ప్రచారం జరిగింది. అక్కడి మీడియా కూడా ఇదే స్థాయిలో వార్తలు రాసింది. అయితే ఇప్పుడు ఇందులో బ్రిటన్ యువరాజు అంద్రు ఉన్నారని తెలుస్తోంది. ఆయన పేరు కూడా బయటికి రావడం సంచలనం కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో బ్రిటన్ రాజు చార్లెస్ 111తన సోదరుడిపై కీలక నిర్ణయం తీసుకున్నాడు. అంద్రు కు ఉన్న అతను అర్హతలను మొత్తం తొలగించాడు. బలవంతంగా ఇంట్లో నుంచి గెంటించాడు. ఇదే విషయాన్ని బకింగ్ హాం ప్యాలెస్ ఒక ప్రకటనలో పేర్కొంది.చార్లెస్ దివంగత రెండవ ఎలిజిబెత్ కుమారుడు. చార్లెస్ తమ్ముడే ఆంద్రు. జెఫ్రీ ఎప్ స్టైి సె×× కుంభకోణంలో కీలక పత్రాలు వెలుగు చూశాయి. అందులో ఆంద్రు పేరు బయటికి వచ్చింది. అప్పటినుంచి ఆయన తీవ్రమైన డిప్రెషన్లో ఉన్నారు. రాజకుటుంబంలో వ్యక్తి ఇలా చేయడంతో బ్రిటన్ మీడియా ప్రధానంగా కథనాలు రాసింది. తినే పద్యంలో ఆంద్రు తన రాయల్ టైటిల్ డ్యూక్ ఆఫ్ యార్క్ ను వదులుకోవాల్సి వచ్చింది. అంతేకాదు అతనికున్న అర్హతలు.. మర్యాదలు.. బిరుదులను చార్లెస్ తొలగించాడు. అంతేకాదు లండన్ ప్రాంతంలో ఉన్న విండ్సర్ ఎస్టేట్ మొత్తానికి ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆంద్రు తూర్పు ఇంగ్లాండ్ ప్రాంతంలోని సాండ్రింగ్ హోమ్ ప్రైవేట్ ఎస్టేట్లోకి వెళ్తారని తెలుస్తోంది.తనపై వస్తున్న అభియోగాలు కుట్రపూరితంగా చేర్చారని ఆంద్రు చెబుతున్నప్పటికీ చార్లెస్ వినిపించుకోలేదని ప్రచార జరుగుతోంది. రాజ కుటుంబం కావడంతో ప్రజల దృష్టిలో తప్పుడు పనులు చేసిన వారిగా ఉండకూడదనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్టు చార్లెస్ పేర్కొన్నట్టు బ్రిటన్ మీడియా చెబుతోంది. చార్లెస్, ఆయన భార్య కెమిల్లా ఈ కుంభకోణంలో బాధితుల వైపు ఉంటారని ప్రచారం జరుగుతోంది. ఇక ఈ కుంభకోణంలో అగ్రరాజ్యం లో ఉన్న కొంతమంది పెద్దలు ఉన్నట్టు తెలుస్తోంది. ఇక అమెరికాకు చెందిన ఓ యువతి ఆంద్రు పై అనేక రకాలుగా ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తనకు 17 సంవత్సరాల వయసు ఉన్నప్పుడు ఆంద్రు తనపై మూడుసార్లు లైంగిక దాడికి పాల్పడినట్టు ఆమె ఆరోపించింది. ఇటీవల ఆ యువతి ఒక పుస్తకం రాసింది. ఆ పుస్తక విడుదల సమయంలో ఆంద్రు పేరు ప్రస్తావనకు వచ్చింది. ఆ తర్వాత అతని పేరు అటు అమెరికా నుంచి మొదలుపెడితే బ్రిటన్ మీడియా వరకు మారుమోగిపోయింద అందువల్లే ప్రిన్స్ చార్లెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# 895 కోట్ల బంగారం చోరీ

పారిస్, నవంబర్ 4,పారిస్‌లోని ప్రఖ్యాత లవ్రే మ్యూజియంలో అక్టోబరు 19న జరిగిన చోరీ ఘటన యావత్తు ప్రపంచాన్ని నివ్వేరపోయేలా చేసింది. కేవలం నిమిషాల వ్యవధిలో విలువైన ఆభరణాలు సహా రూ. 895 కోట్ల విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. తాజాగా, ఈ కేసులో విస్తుపోయే విషయం వెలుగులోకి వచ్చింది. చిన్న చిన్న చోరీలు చేసే ఓ సాధారణ దొంగల ముఠా మ్యూజియంలో ఆభరణాలు ఎత్తుకెళ్లినట్టు పారిస్ ప్రాసిక్యూటర్ లారే బేకువా వెల్లడించారు. అత్యంత భద్రత కలిగిన లవ్రే మ్యూజియంలో దోపిడీని కరుడుగట్టిన నేరస్థుల ముఠా చేయలేదని చెప్పారు. సాధారణ నేరాలకు పాల్పడే ముఠాయే ఈ చోరీ చేసుంటుందని లారే బేకువా పేర్కొన్నారు. కాగా, దీని తర్వాత ఫ్రాన్స్‌లోని మరో మ్యూజియంలోనూ చోరీ జరిగిన సంగతి తెలిసిందే.మ్యూజియం చోరీ కేసులో నలుగురు అనుమానితుల్లో ఇప్పటి వరకూ ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. వ వారి నేర చరిత్రను పరిశీలిస్తే వ్యవస్థీకృత ముఠాకు చెందిన దొంగలుగా కనిపించడం లేదని ఆయన అన్నారు. గతంలో శివారు ప్రాంతాల్లో వారు చిన్న చిన్న నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు ఉన్నాయని వివరించారు. అరెస్టయిన ముగ్గురూ స్థానికులేనని, వారిలో ఒక మహిళ కూడా ఉందని, ఆమె వీరిలో ఒకరికి గర్ల్ ఫ్రెండ్ అని ప్రాసిక్యూటర్ లారే బేకువా వెల్లడించారు.పరారీలో ఉన్న నాలుగో వ్యక్తి కోసం గాలిస్తున్నామని, దోపిడీకి ప్రధాని సూత్రధాని అతడే అయి ఉంటాడని ఫ్రాన్స్ హోం మంత్రి లారెన్ నిజ్ పేర్కొన్నారు. చోరీ అనంతరం వజ్రాలు, వైఢూర్యాలు పొదిగిన బంగారు కిరీటంతో పాటు వారు ఉపయోగించిన కొన్ని పరికరాలు, గ్లోవ్స్‌ను అక్కడే వదిలేసి పరారయ్యారని ఆయన చెప్పారు. ఘటనా స్థలిలో పరిస్థితులను చూస్తే ఇది వ్యవస్థీకృత నేరాల ముఠా పనిగా కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.గత నెల 19న పట్టపగలే పారిస్‌లోని లవ్రే మ్యూజియంలో చోరీ జరిగింది. మ్యూజియం వెనుక భాగం నుంచి దుండగులు లోనికి ప్రవేశించారు. రెండో అంతస్తులోని నెపోలియన్ కాలం నాటి వస్తువులు, ఆభరణాలు ఉన్న గ్యాలరీలోకి చొరబడి అందులోని తొమ్మిది వస్తువులను ఎత్తుకెళ్లారు. వీటి విలువ 88 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో దాదాపు రూ. 895 కోట్లు)గా అంచనా వేశారు.చోరీ జరిగిన వారం తర్వాత అనుమానితులుగా భావిస్తోన్న ఇద్దర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఒకరు 2010 నుంచి ఫ్రాన్స్‌లో నివసిస్తున్న అల్జీరియా పౌరుడు. అల్జీరియాకి విమానం ఎక్కే ప్రయత్నంలో అతడ్ని పారిస్ ఎయిర్‌పోర్ట్‌లోనే అరెస్ట్ చేశారు. అరెస్టైన ఈ ఇద్దరు అనుమానితులు ఉత్తర పారిస్‌లోని అబేరివిల్లిరీస్‌లోని ఓ ఇంట్లో ఉంటున్నట్టు చెప్పారు

# కవిత ప్లాన్ మాములుగా లేదుగా

నిజామాబాద్, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):



జాగృతి జనం బాటతో ప్రజల్లోకి వెళ్తున్నా ఎమ్మెల్సీ కవిత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. రాజకీయాల్లో కీరోల్ పోషించేలా సరికొత్త ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సొంత కుంపటి కోసం గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్న కవిత..వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు జిల్లాల పర్యటన పెట్టుకున్నారు. వచ్చే ఏడాది మార్చి లేకపోతే ఏప్రిల్లో కవిత పార్టీ పెడుతారని..ఇప్పుడున్న తెలంగాణ జాగృతినే పార్టీగా మారుస్తారని ప్రచారం జరుగుతోంది.అయితే వచ్చే ఏప్రిల్లో తాను పార్టీ రిజిస్టర్ చేసి..ఎన్నికల గుర్తు వచ్చేలోపు చాలా ఎన్నికలు వస్తాయని లెక్కలు వేసుకుంటోందట కవిత. ఖైరతాబాద్ బైపోల్ రావొచ్చని అంచనా వేస్తున్నారట. అలాగే లోకల్ బాడీ పోల్స్..గ్రేటర్ ఎన్నికలు కూడా జరిగే అవకశాలున్నాయి. దీంతో ఈ అన్ని ఎన్నికల్లో కూడా పోటీ చేయాలని కవిత భావిస్తున్నారట. జాగృతి ఇంకా పార్టీగా ఆవిర్భవించకపోవడంతో పాటు పార్టీ గుర్తు కూడా లేకపోవడంతో ఆల్టర్నేట్ ఆప్షన్స్ మీద ఫోకస్ పెట్టారట కవిత. భవిష్యత్ జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుపై తన అభ్యర్థులను బరిలోకి దింపాలని చూస్తున్నారట కవిత.ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ.. రాష్ట్రంలో రెబల్స్కు కేరాఫ్ గా ఉంటుంది. ప్రధాన రాజకీయ పార్టీల నుంచి టికెట్ దక్కని నేతలు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై పోటీ చేసి..టికెట్ ఇవ్వని పార్టీలకు సవాల్ చేస్తుంటారు. భారీగా ఓట్లు చీల్చి తమ సత్తా చాటే ప్రయత్నం చేస్తుంటారు. గత ఎన్నికల్లో రామగుండం బీఆర్ఎస్ రెబల్గా పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సింహం గుర్తుపై పోటీ చేసి గెలుపొందారు.లోకల్ బాడీ ఎన్నికల్లోనూ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు సత్తా చాటారు. నేతాజి సుభాష్ చంద్రబోస్ ఐడియాలజీతో పురుడు పోసుకున్న పార్టీ కావడం..ఆ పార్టీ సింబల్ సింహం గుర్తు కావడంతో పోటీ చేయడానికి ఆసక్తి చూపుతుంటారు నేతలు. ఇప్పుడు బీఆర్ఎస్ టార్గెట్గా జనాల్లోకి వెళ్తున్న కవితకు సింహం తోడైతే రాజకీయాల్లో గర్జించడం ఇంకా ఈజీ అవుతుందని లెక్కలు వేస్తున్నారట జ్యోతిష్యులు.రెబల్స్ కు కేరాఫ్గా ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి కవిత లాంటి కరిజ్మా లీడర్ తోడైతే ఆ పార్టీకి జన బలం పెరిగే ఛాన్స్ ఉండగా..కవితకు కూడా ఆ పార్టీ సింబల్ కలిసి వస్తుందని భావిస్తున్నారట. అయితే సెంటిమెంట్, జాతకాలను విశ్వసించే కవితకు?సింహం గుర్తు పొలిటికల్ గా కలిసి వస్తుందని జ్యోతిష్యులు, పండితులు కూడా చెప్పారట.అందుకే సింహం సింబల్ తో ప్రచారం సాగించాలనుకుంటున్నారట. ఇప్పటికే ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేతలు..ఓ సింగరేణి కార్మిక సంఘ నాయకుడి మధ్యవర్తిత్వంతో కవితతో భేటీ అయినట్లుగా ప్రచారం జరుగుతుంది. కవితకు మెజారిటీ సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుండగా చర్చలు మాత్రం ఓ కొలిక్కి రాలేదట. అన్నీ అనుకున్నట్లు జరిగితే రానున్న స్థానిక ఎన్నికలే కవితకు తొలి టార్గెట్ అవడం ఖాయం.

# ఆపరేషన్ సిందూర్ దెబ్బ

శ్రీనగర్, నవంబర్ 4 (భారతశక్తి ప్రతినిధి):

పహల్గాంలో పర్యాటకులపై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడితో దేశం ఉలిక్కిపడింది. 26 మందిని ముష్కరులు పొట్టన పెట్టుకున్నారు. దీనిపై విచారణ జరిపిన భారత్ పాకిస్తాన్ హస్తం ఉన్నట్లు గుర్తించింది. దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై సర్జికల్ స్ట్రైక్ చేసింది. వంద మందికిపైగా ఉగ్రవాదులను చంపేసింది. అయినా ఇప్పటికీ ఆపరేషన్ సిందూర్‌పై మన దేశంల కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. తాజాగాజూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ సైనిక గౌరవంపై చర్చకు దారితీసింది. భారత దళాలు చేసిన "ఆపరేషన్ సిందూర్"లో పేలుళ్లు జరగలేదన్నట్లు చెప్పిన ఆయన వ్యాఖ్య పార్టీ రేఖను దాటి దేశవ్యాప్తంగా వివాదానికి తావు ఇచ్చింది. ఇలాటి సమయంలో ఓ వీడియో తాగాజా వెలుగులోకి వచ్చింది..వ్యాఖ్యల తరువాత, సామాజిక మాధ్యమాల్లో భారత్ వైమానిక దళం శక్తిని చూపే ఆధారాలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఇండియన్ యూఏవీ(యూన్‌మ్యాన్డ్ ఏరియల్ వెహికల్) ద్వారా సేకరించబడిన ఒక వీడియోలో పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతంలోని మందాల నాలా వద్ద 20 మంది పాకిస్తాన్ బెటాలియన్ జవాన్ల శవాలను మోసుకెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. ఈ వీడియో బయటకు రావడంతో "భారత్ కొట్టిన దెబ్బ ఎంత తీవ్రంగా ఉందో ఇదే సాక్ష్యం" అంటూ నెటిజన్లు విస్తృతంగా షేర్ చేస్తున్నారు.2025 మే 9న నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" భారత సైన్య వ్యూహాత్మక విజయం గా గుర్తింపు పొందింది. ఇది డ్రోన్ సమన్వయం, హైపర్ సరిగ్గా గైడ్ చేయబడ్డ పీజీఎం (ప్రీసియస్ గైడెడ్ ముటిషన్) దాడుల సమ్మేళనంతో అమలు కావడం విశిష్టత. లష్కర్, జైష్ ఏ మహ్మద్ కార్యాలయాలపై కచ్చితమైన దాడులు జరిగాయి.

# టీడీపీ ఓట్లు ఎటూ...

హైదరాబాద్, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉత్కంఠ రేపుతోంది. ప్రచార గడువు దగ్గరపడుతుండటంతో పాటు..పోలింగ్ డేట్ ముంచుకొస్తున్నా కొద్దీ..పార్టీలు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. జూబ్లీహిల్స్ బైపోల్‌లో అన్ని ప్రధాన పార్టీల నుంచి అభ్యర్థులు బరిలో ఉన్నారు. టీడీపీ, జనసేనలు ఎన్డీఏ కూటమిలో ఉండటంతో బీజేపీ సపోర్ట్ తమ అభ్యర్థికేనన్నది కమలనాథుల అంచనా.అయితే అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ కూడా కమ్మ ఓటర్లపై గట్టిగానే గురి పెట్టాయి. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో ఉన్న టీడీపీ సానుభూతి పరులు, కమ్మ సామాజికవర్గం ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తికరంగా మారింది. మూడు ప్రధాన పార్టీలు 22వేల కమ్మ ఓటర్లపై ఎవరికి వాళ్లే లెక్కలు వేసుకుంటున్నాయి.టీడీపీ సానుభూతి పరుతలతో పాటు, కమ్మ ఓటర్లు తమకే మద్దతు ఇస్తారని బీజేపీ చెప్పుకుంటోంది. అటు చంద్రబాబు, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు సన్నిహితులు కావడంతో కమ్మం సామాజికవర్గం ఓటర్లతో పాటు టీడీపీ ఓట్లు కూడా తమకే పోలరైజ్ అవుతాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. ఈ క్రమంలో ఎవరికి వారు ఆ రెండు పార్టీలు టీడీపీ, కమ్మ వర్గం ఓటర్ల కోసం తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నాయి.మాగంటి గోపినాథ్ రాజకీయ ప్రస్థానం టీడీపీలోనే స్టార్ట్ అయింది. ఆయన ఎన్టీఆర్ హయాం నుంచి టీడీపీలో పనిచేశారు. తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేసిన గోపినాథ్..మొదటిసారి 2014లో టీడీపీ ఎమ్మెల్యేగానే గెలిచారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్‌లో చేరి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరినప్పటికీ..టీడీపీ సానుభూతిపరులు, కమ్మ ఓటర్లు మాగంటి గోపినాథ్‌కు ఆయన వెంటే నడిచారు.మాగంటి గోపీనాథ్ మూడుసార్లు జూబ్లీహిల్స్ నుంచి గెలవడానికి టీడీపీ సానుభూతిపరుల ఓట్లు, కమ్మ సామాజికవర్గం మద్దతు కీలకంగా చెబుతున్నారు. మాగంటి గోపినాథ్‌ది కూడా కమ్మ సామాజికవర్గమే కావడంతో.. టీడీపీ సానుభూతి పరులు, కమ్మ ఓటర్లు తమవైపే ఉంటారని బీఆర్ఎస్ భావిస్తోంది. వాళ్లంతా మాగంటి గోపినాథ్‌కు మద్దతుగా నిలిచినట్లేగానే..సునీతమ్మకు అండగా నిలుస్తారన్న అంచనాల్లో కారు పార్టీ లీడర్లు ఉన్నారట.జూబ్లీహిల్స్‌లో డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా..దాదాపు 22వేల మంది కమ్మం సామాజికవర్గం ఓటర్లు ఉన్నారని..వాళ్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ తరఫున కమ్మ నేతలతో టచ్‌లోకి వెళ్లి తమవైపు తిప్పుకునేందుకు చక్రం తిప్పారట. ఆ తర్వాత నేతలంతా సీఎంను కలిశారు.ఆ సందర్భంలోనే అమీర్‌పేటలో మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కమ్మ నేతలు కోరినట్టు టాక్. ఈ నేపథ్యంలో రోడ్‌షోలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి కమ్మ నేతలంతా తెలుగుదేశం పార్టీని తమ ఇంటి పార్టీగా చెప్పుకుంటారు. తెలంగాణలోనూ కమ్మ ఓటర్లు టీడీపీగా మద్దతుగా నిలుస్తుంటారు.కమ్మ నేతలంతా సీఎం రేవంత్‌ను కలవడంతో..బీఆర్ఎస్ నేతలు అలర్ట్ అయ్యారు. ఆ వెంటనే ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలను రంగంలోకి దింపినట్టు తెలుస్తోంది. మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతమధుకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారని అంటున్నారు. దాంతో ఇద్దరు నాయకులు కమ్మ సామాజికవర్గం నాయకులకు టచ్‌లోకి వెళ్లారట. ఇలా కమ్మ ఓటర్ల మద్దతుపై ఎవరికి అంచనాలు..ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. టీడీపీ సానుభూతి పరులు, కమ్మ ఓటర్ల ఎటువైపు మొగ్గుచూపారో తెలియాలంటే మాత్రం ఈనెల 14వరకు వెయిట్ చేయాల్సిందే.

# కోకాపేటలో మళ్లీ భూముల వేలం

హైదరాబాద్, నవంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

హెచ్ఎండీఏ భూముల అమ్మకాలకు మంచి స్పందన వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరిన్ని స్థలాలను వేలం వేయడానికి సిద్ధమవుతోంది. కోకాపేట, కూకట్‌పల్లిలో 47 ఎకరాల భూమిని వేలం వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కోకాపేటలో ఎకరా ప్రారంభ ధర రూ.99 కోట్లు, కూకట్‌పల్లిలో రూ.75 కోట్లుగా నిర్ణయించినట్లు సమాచారం. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.4,000 కోట్లు సమకూరే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది.హెచ్ఎండీఏ పరిధిలోని స్థలాల అమ్మకాలకు.. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. దీంతో మరిన్ని స్థలాలను వేలం వేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా కోకాపేట, కూకట్‌పల్లి ప్రాంతాల్లో హెచ్ఎండీఏ భూములు వేలం వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇంతకుమందు కోకాపేటలో భూముల వేలానికి అనూహ్య స్పందన వచ్చింది. ఎకరం రికార్డు స్థాయిలో ధర పలికిన విషయం తెలిసిందే. త్వరలో వేలం వేసే స్థలాలు ఎంత ధర పలుకుతాయి అన్న విషయంపై ఆసక్తి నెలకొంది.హైదరాబాద్‌లో అత్యంత కీలకమైన ప్రాంతాలైన కోకాపేటలోని నియోపోలీస్, కూకట్‌పల్లి పరిధిలో ఉన్న మూసాపేట వై జంక్షన్ వద్ద భూముల అమ్మకానికి హెచ్ఎండీఏ ప్రణాళికలు చేస్తున్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాంతాల్లో మొత్తం 47 ఎకరాల భూమిని వేలం




వేయనున్నట్లు తెలుస్తోంది. కోకాపేట నియోపోలీస్‌లో 32 ఎకరాలు, కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద 15 ఎకరాల భూమి అమ్మకానికి సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది.కోకాపేట నియోపోలీస్‌లో ఎకరా ప్రారంభ ధర రూ. 99 కోట్లుగా నిర్ణయించినట్లు సమాచారం. ఇక కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ఎకరా ప్రారంభ ధర రూ. 75 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భూముల వేలం ద్వారా దాదాపు రూ. 4,000 కోట్లు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఆన్‌లైన్‌లో జరిగే ఈ వేలం పాటను నవంబర్ 24, 28.. డిసెంబర్ 3, 5 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.కోకాపేటలోని నియోపోలిస్‌లో 25 ఎకరాల భూమిని వేలం వేయుడానికి హెచ్ఎండీఏ సిద్ధమవుతున్నట్లు.. దీని ద్వారా రూ.3 వేల కోట్ల ఆదాయం పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఇప్పుడు 32 ఎకరాలు వేలం వేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై హెచ్ఎండీఏ స్పష్టత ఇవ్వాల్సి ఉంది. 2022లో కోకాపేట నియోపోలీస్‌లో జరిగిన వేలంలో ఎకరా రూ.100.75 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. ఒకవేళ ఈసారి వేలం జరిగితే కూడా భారీ స్పందన ఉంటుందని అంచనాలు ఉన్నాయి.మరోవైపు, గత నెలలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించింది. నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన రాయదుర్గంలో.. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) నిర్వహించిన వేలంలో ఎకరం భూమికి రికార్డు స్థాయిలో రూ.177 కోట్లకు అమ్ముడుపోయింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహించిన వేలాల్లోనే అత్యధిక ధర కావడం

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం

## కూలీలకు రూ.600, విద్యార్థులకు రోజుకు రూ.1000



హైదరాబాద్, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంతో దినసరి కూలీల అడ్డాలు ఖాళీగా మారాయి. రాజకీయ పార్టీలు ప్రచారానికి, పోస్టర్ల అంటించడానికి దినసరి కూలీలను వినియోగించుకుంటున్నాయి. రోజుకు రూ. 400-800 వరకు చెల్లిస్తూ, భోజనం కూడా పెడుతుండటంతో కూలీలు ఎన్నికల ప్రచారానికే మొగ్గు చూపుతున్నారు. విద్యార్థులకు కూడా ఇంటింటి ప్రచారం, ఓటర్ల జాబితా పరిశీలన పనులకు గాను రూ. 1000 చొప్పున చెల్లిస్తున్నారు. దీంతో విద్యార్థులు, దినసరి కూలీలు ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికకు సమయం దగ్గర పడుతోంది. దీంతో పార్టీలన్ని ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచాయి. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం.. సభలు, సమావేశాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో అన్ని పార్టీల నేతలు ఫుల్లు బిజీగా ఉన్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కార్మికుల అడ్డాలు వెలవెలబోతున్నాయి. మొన్నటి వరకు ఉదయం 8 గంటల కల్లా కూలీలతో రద్దీగా ఉండే పలు ప్రాంతాలు.. గత కొన్ని రోజులుగా ఖాళీగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే..సాధారణ రోజుల్లో ఇక్కడ ఉదయం 8 గంటల వరకే కూలీలు వచ్చి.. పని ఇచ్చే వారి కోసం ఎదురు చూసేవారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమాలు మొదలైన నాటి నుంచి పరిస్థితి మారింది. అడ్డాల మీద కూలీలే కనిపించడం లేదు. కారణం.. రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాల కోసం దినసరి కూలీలను వినియోగించుకోవడం. ఎన్నికల ప్రచారానికి వెళ్లే నాయకుల వెంట పెద్ద సంఖ్యలో జనాలు ఉండేలా పార్టీలు శ్రద్ధ పెడుతున్నాయి. అలానే పార్టీలు జెండాలు మోయడం కోసం.. పోస్టర్లు అంటిచే పనికి కూడా జనాలు అవసరం. వీటన్నింటి కోసం పార్టీలు దినసరి కూలీలను వినియోగించుకుంటున్నాయి. పైగా వారికి కూలీ డబ్బుతోపాటు భోజనం కూడా పెడుతుండటంతో..చాలా మంది కూలీలు అడ్డాల దగ్గరకు వెళ్లకుండా నేరుగా పార్టీ కార్యాలయాలకే వెళ్లిపోతున్నారు.ఉప ఎన్నిక నేపథ్యంలో.. నియోజకవర్గంలోప్రతి రోజు రెండు పూటలా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం ప్రచారానికి వచ్చిన వారికి రూ.400 నుంచి రూ.600 వరకు ఇస్తున్నారు. అలానే ఒక పూట ప్రచారంలో పాల్గొంటే రూ.200-రూ.300 వరకు కూలీ ఇస్తున్నారు. ఓ పార్టీ అభ్యర్థి అయితే ఏకంగా రోజుకు రూ.800 కూడా ఇస్తున్నట్టు తెలిసింది. అభ్యర్థి, పార్టీ నేతలు ప్రచార సమయంలో తమ వెంట 100 మందికి తగ్గకుండా జనం ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. కష్టపడి పని చేసే అవసరం లేకుండా.. ఇటు డబ్బుకి డబ్బు, అటు కడుపు నిండా భోజనం లభిస్తుండడంతో కూలీలూ ప్రచార పనికే మొగ్గు చూపుతున్నారు.దినసరి కూలీలను మాత్రమే కాక.. విద్యార్థులను కూడా ప్రచార కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారు.

ఇంటర్, డిగ్రీ విద్యార్థులనుకు పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ లిస్ట్ ఇచ్చి ఇంటింటికి పంపి.. పరిశీలన చేసే పనిని అప్పగిస్తున్నాయి పార్టీలు. దీనిలో భాగంగా విద్యార్థులు తమకు కేటాయించిన బూత్‌లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి.. అక్కడ ఓటర్ ఉన్నాడా లేదా అని చెక్ చేసి.. వారి పేరుపై టిక్ చేసుకుంటున్నారు. అలానే మొబైల్ నంబర్ కూడా తీసుకుంటున్నారు. ఇందుకు గాను విద్యార్థులకు రోజుకు రూ.1000 చొప్పున పార్టీలు చెల్లిస్తున్నాయి.

# తులం బంగారం వదిలేయండి

# పొన్నానికి షాకిచ్చిన ఓటర్లు

హైదరాబాద్, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

కప్పుడు ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చేవారు.. కానీ ఇప్పుడు సమస్యల పరిష్కారాన్ని పక్కనపెడుతున్నారు. అసలు సమస్యను ప్రస్తావించడానికి కూడా నాయకులు ఒప్పుకోవడం లేదు. కేవలం సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి



వస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారు. ఉచితంగా బియ్యం.. ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం.. ఉచితంగా విద్యుత్తు.. ఉచితంగా గ్యాస్.. పింఛన్లు పంపిణీ చేస్తూ రాష్ట్ర ఖజానాలను దివాలా తీయిస్తున్నారు. దీంతో బడ్జెట్ మొత్తం అప్పులకు.. వడ్డీ చెల్లింపులకు.. సంక్షేమ పథకాలకు మాత్రమే సరిపోతుంది. దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే డబ్బులు లేకపోవడంతో సమస్యలు ఎక్కడికక్కడే పేరుకు పోతున్నాయి.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఈ పార్టీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చింది. అందులో ప్రధానమైనది కళ్యాణ లక్ష్మి పథకం లో భాగంగా ఆడవాళ్లకు లక్ష రూపాయలు చెక్కుతో పాటు, తులం బంగారం కూడా ఇస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ.. ఇప్పటివరకు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ప్రభుత్వం తులం బంగారం ఇవ్వలేకపోయింది. కేవలం ప్రభుత్వం ద్వారా వచ్చే లక్ష రూపాయల చెక్కును మాత్రమే అందిస్తోంది. దీనిపై ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోంది. అలవికాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తోంది.ఇదే విషయాన్ని ఓ ప్రైవేట్ న్యూస్ ఛానల్ లో పనిచేసే సీనియర్ జర్నలిస్టు ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా.. తెలంగాణ ప్రభుత్వంలో కీలకమైన శాఖకు మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ ను ప్రశ్నించారు. దీనిపై పొన్నం ప్రభాకర్ నీళ్లు నమిలారు. బంగారం తులం ధర లక్ష రూపాయలకు మించి ఉండడంతో తాము ఆ హామీని అమలు చేయలేకపోతున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇప్పుడంటే తులం బంగారం ధర లక్షకి మించి ఉంది. కానీ సరిగా రెండు సంవత్సరాల క్రితం బంగారం ధర ఈ స్థాయిలో లేదు. అయినప్పటికీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం బంగారాన్ని ఇవ్వలేదు. దీంతో లబ్ధిదారుల్లో ఆగ్రహా వేషాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి కల్యాణ లక్ష్మికి ప్రతి ఏడాది బడ్జెట్ కేటాయింపులు ఉంటాయి.. వాటి ఆధారంగానే ఖర్చులు జరుగుతుంటాయి. వాటి గురించి తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు తులం బంగారం హామీ ఇవ్వడం విశేషం. పైగా ఆ హామీని నిలబెట్టుకోలేక ఇప్పుడు నానా తంటాలు పడుతుండడం గమనార్హం. పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను గులాబీ పార్టీ సోషల్ మీడియా విభాగం విపరీతంగా సర్కులేట్ చేస్తోంది. ఇది కాంగ్రెస్ పార్టీ నాయకుల అసలు ముఖచిత్రం అంటూ ఆరోపిస్తోంది.

# 9 నుంచి ఉద్యోగుల సమ్మెఆందోళన బాట

హైదరాబాద్, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

టీచర్లు, ప్రభుత్వ పెన్షనర్లు, సీపీఎస్ ఉద్యోగులు తమ హక్కులు, బకాయిలు, పీఆర్సీ సాధించుకునేందుకు పోరుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రప్రభుత్వం తమకిచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, తమ డిమాండ్ల సాధనకు ఇక ఉద్యమ బాటే సరైనదని భావిస్తున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేదంటే పోరు తప్పదని ఉపాధ్యాయ సంఘాల్లో ఒకటైన తెలంగాణ పీఆర్టీయూ ఇప్పటికే అల్టిమేటం జారీ చేసింది.అందుకు డిసెంబర్ 9వ తేదీని డెడ్‌లైన్ విధించింది. ఈహెచ్‌ఎస్ స్కీం అమలు చేయాలనే డిమాం డ్‌తో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఈనెల 11న అన్ని జిల్లాలో నిరాహార దీక్షలు చేపట్టనుంది. అలాగే పెన్ష నర్ల జేఏసీ సైతం తమ బెనిఫిట్స్ సాధ న కోసం పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులతో కలిసి 17న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నది.కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం (ఎన్ఎంఓపీఎస్) 25న 'చలో ఢిల్లీ'కి పిలుపునిచ్చింది. అదే బాటలో మరికొన్ని టీచర్ సంఘాలు ఉద్యమ బాట పట్టనున్నాయి. వీరి నిరసనలు, దీక్షలతో నవంబర్, డిసెంబర్ మాసాలు హోరెత్తనున్నాయి.కేంద్ర ప్రభుత్వం ఒకవైపు 8వ పే కమిషన్ ప్రకటించి కేంద్ర ప్రభుత్వఉద్యోగులకు తీపికబురు అందిస్తుంటే, రాష్ట్రప్రభుత్వం మాత్రం తమకు మొండిచేయే చూపిస్తుందని ఉద్యోగులు, టీచర్లు వాపోతున్నారు. డీఏ బకాయిలు 2022 జూలై నుంచి (ఐదు డీఏలు) పెండింగ్‌లో ఉన్నాయని, అసలు పీఆర్సీ ఊసే ఎత్తడం లేదని మండిపడుతున్నారు. కనీసం దసరాకో, దీపావళికో ఒక డీఏ అయినా ఇవ్వాలని కోరినా స్పందన లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాము అధికారంలో కి వచ్చిన ఆరు నెలల్లో పీఆర్సీ ప్రకటిస్తామన్న కాంగ్రెస్ ఇప్పటివరకు దాని ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాత పీఆర్సీ గడువు ముగిసి రెండేళ్లవుతోంది. ఇప్పటివరకు కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అప్పగించలేదు. ఉద్యోగుల డిమాండ్ మేరకు ప్రభుత్వం 50 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలంటే రూ.10 వేల కోట్లు అవసరం. అలాగే రెండు డీఏలు ఇవ్వాలంటే కనీసం రూ.300 కోట్లు సమీకరించాల్సి ఉంది. రాష్ట్రప్రభుత్వం గతనెలలో ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.721 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేసింది. ఈనెలలోనూ మరికొంత చెల్లించాల్సి ఉంది.అదెప్పుడు విడుదలవుతుందో తెలియదు. అలాగే ఈహెచ్‌ఎస్ పథకం కింద ఆరోగ్య కార్డుల జారీ ఎప్పుడు జారీ అవుతాయో తెలియడం లేదు. కార్డుల్లేకపోవడంతో ఉద్యోగులు, పెన్షనర్లు ప్రస్తుతం వైద్యఖర్చులు సొంతంగా పెట్టుకుంటున్నారు. అలాగే సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ స్కీంను అమలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వం, ఆ హామీని నెరవేర్చాలని కోరుతున్నారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈనెల 25న ఎన్ఓంపీఎస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరుగనున్నది.

# కాంగ్రెస్ లో సీనియర్లు గుస్సా...

హైదరాబాద్, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. కానీ ఇప్పటికీ పూర్తిస్థాయి కేబినెట్ కొలువుదీరలేదు. మొత్తం 18 మంత్రి పదవులు ఉండగా.. మొదటగా 11 మందికి పదవులు ఇచ్చారు. ఆరు నెలల క్రితం మరో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. తాజాగా అజారుద్దీన్‌కు మైనారిటీ కోటాలో మంత్రి పదవి దక్కింది. ఇక రెండు పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. ఆశావహులు మాత్రం ఎక్కువగా ఉన్నారు. దీంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కాని అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం ఇప్పుడు కాంగ్రెస్‌లో చిచ్చు పెట్టింది. జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో అజార్‌ను కేబినెట్‌లోకి తీసుకున్నారు. వ్యూహాత్మక నిర్ణయంగా సమర్థించినా.. సీనియర్ నాయకులు మాత్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మంత్రి పదవి ఆశిస్తున్నవారిలో మాజీ ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ, నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఉన్నారు. వీరు కూడా మైనారిటీ కోటాలో పదవి ఆశించారు. కానీ ఆ ప్లేస్ భర్తీ కావడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక అంజన్ కుమార్ యాదవ్ జూబ్లీహిల్స్ నుంచి రేసు తప్పుకున్నప్పటికీ, తన కష్టం మర్చిపోయారని అసంతృప్తిగా ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దశాబ్దం పాటు పోరాడి కూడా పక్కనబెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు చర్చ లేకుండా అధిష్టానం నిర్ణయం తీసుకోవడంపై పార్టీలోని చాలా మంది గుర్రుగా ఉన్నారు.అధిష్టానం ప్రకారం, మైనారిటీ వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వడం అవసరమని భావించి అజారుద్దీన్‌ను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. అయితే, పార్టీ అంతర్గత వర్గాలు ఈ సాకును ప్రశ్నిస్తున్నాయి. ప్రాతినిత్యం పేరుతో ఓటమి పొందిన అభ్యర్థికి పదవి ఇవ్వడం ప్రోత్సాహకమా, లేక పార్టీ క్రమశిక్షణకు భంగమా అన్న దానిపై చర్చ మొదలైంది. దీనినినే ఇప్పుడు నేతలంతా తప్పుపడుతున్నారు.

# కర్నూలుకు క్లీన్ ఎనర్జీ ప్రాజెక్ట్...

కర్నూలు, నవంబర్ 4, (భారతశక్తి ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానుంది. క్లీన్ ఎనర్జీ (శుద్ధ ఇంధనం) రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ రంగంలో ఏపీని హబ్‌గా మార్చాలని ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కీలక అడుగు పడింది. కర్నూలు జిల్లాలో బ్రూక్ ఫీల్డ్ చేపట్టనున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఖీఇఅ) రూ.7,500 కోట్ల నిధులను మంజూరు చేసింది. రూ.9,9010 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. 640 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల సౌర శక్తి.. మొత్తంగా 1040 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆర్ఈసీ 7500 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ఒక ప్రైవేట్ రంగ ప్రాజెక్టుకు ఆర్ఈసీ ఈ స్థాయిలో నిధులు ఇవ్వడం ఇదే తొలిసారని అధికార వర్గాలు వెల్లడించాయి.ఈ ప్రాజెక్టును బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ సంయుక్తంగా ప్రారంభించిన ఎవ్రెన్ సంస్థ చేపట్టనుంది. మరోవైపు ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల లండన్‌లో పర్యటించారు. ఆగస్టు నెలలో లండన్‌లో బ్రూక్‌ఫీల్డ్ గ్లోబల్ ప్రెసిడెంట్ కానర్ టెస్కీతోనారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. మరోవైపు బ్రూక్‌ఫీల్డ్ సంస్థ ప్రపంచంలోని అతిపెద్ద ఆల్టర్నేటివ్ ఇన్‌వెస్ట్‌మెంట్ మేనేజర్లలో ఒకటి. బ్రూక్ ఫీల్డ్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 46 ఉచి ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ, 200 ఉచి పైప్‌లైన్ సామర్థ్యం కలిగి ఉంది.మరోవైపు కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో రిలయన్స్ వంటి సంస్థలు కూడా పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓర్వకల్లు స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అనేక ప్రాజెక్టులను ప్రతిపాదిస్తోంది. అలాగే కేంద్రం నుంచి కూడా సహకారం అందుతోంది.మరోవైపు క్లీన్ ఎనర్జీ రంగంలో వచ్చే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 7.5 లక్షల మందికి ఉపాధి కల్పించాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఇంధన పాలసీని ఏపీ ప్రభుత్వం ఖరారు చేసింది.

## 29 లక్షల 30వేల రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్

పత్తికొండ నవంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

పత్తికొండ నియోజకవర్గం నియోజకవర్గంలోని పత్తికొండ, మద్దికేర, తుగ్గలి, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు చెందిన పలువురికి ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పత్తికొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 38 మంది లబ్దిదారులకు 29 లక్షల 30 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్ , ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాళు అనారోగ్యానికి గురైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి కూడా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.


## మంత్రి అజారుద్దీన్ కు శాఖల కేటాయింపు

హైదరాబాద్ నవంబర్ 4

ఇటీవల మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్ కు శాఖలు కేటాయించారు. మైనార్టీ వెల్ఫేర్ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ కేటాయించారు. ఇప్పటివరకు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో ఉంది. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ అజారుద్దీన్ కు కేటాయించారు.

# సీతమ్మకు 40 లక్షల కానుక

ఖమ్మం, నవంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):



తెలంగాణ భద్రాచలం ఆలయం.. దక్షిణాది అయోధ్యగా పేరు తెచ్చుకుంది. శ్రీరామనవమి సహా అన్ని ముఖ్య ఉత్సవాలను ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు. ఇక శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో నిర్వహించే కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరుగుతుంది. కళ్యాణోత్సవం వేళ మాత్రమే కాక.. మిగతా రోజుల్లో కూడా పెద్ద సంఖ్యలో భక్తులు భద్రాద్రి తరలి వచ్చి శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకుంటారు. అలానే భారీ ఎత్తున కానుకలు సమర్పిస్తుంటారు. తాజాగా హైదరాబాద్‌కు చెందిన దంపతులు సీతమ్మ వారికి అందమైన కానుక సమర్పించారు. దీని విలువ అక్షరాల రూ.40 లక్షలు. ఆ

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి అందమైన కానుక బహుకరించారు హైదరాబాద్ భక్తులు. నగరానికి చెందిన శంకర్‌నారాయణ-రాజ్యలక్ష్మి అనే దంపతులు 2 రోజుల కిందట ఈ కానుకను ఆలయ అధికారులకు అందించారు. సీతమ్మ వారు ఊరేగడానికి గాను.. రూ.40 లక్షల విలువైన రజత గజ వాహనాన్ని అందజేశారు. దాతలు అందించిన ఈ ఏనుగును సీతాదేవి ఊరేగింపు నిమిత్తం వినియోగిస్తామని ఆలయ అధికారులు తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఈ గజ వాహనాన్ని ఆవిష్కరించారు. 31 కిలోల వెండి కవచంతో.. ఈఏనుగు విగ్రహాన్ని దైవత్వం ఉట్టిపడేలా తయారు చేశారు.ఈ ఏనుగు తయారీ కోసం టేకు కర్ర, వెండిని వినియోగించారు నిపుణులు. ముందుగా 80 కిలోల నాణ్యమైన టేకు కర్రతో ఏనుగు ఆకారాన్ని తయారు చేశారు. ఆ తర్వాత దానిపై 31 కిలోల వెండి కవచాన్ని అలంకరించారు. ఏనుగు తొండం, కళ్లు, చెవులు, కొమ్ములు, పాదాలు ఇలా ప్రతీది ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దీన్ని తీర్చి దిద్దారు. భద్రాద్రి ఆలయంలో.. ఏవైనా ముఖ్య ఉత్సవాలు నిర్వహించే సమయంలో.. రాములవారిని భక్త రామదాసు తయారు చేయించిన వాహనాలపై ఊరేగిస్తున్నారు.అయితే సీతమ్మవారి ఊరేగింపు కోసం కూడా ప్రత్యేకంగా వాహనాలు ఉన్నప్పటికీ.. శోభాయాత్రకు వేంచేసినప్పుడు మాత్రం అమ్మవారు.. పూర్తిస్థాయిలో భక్తులకు కనిపించడం లేదు. ఈక్రమంలో తాజాగా వచ్చిన గజ వాహనంతో ఈ ఇబ్బంది తొలగిపోతుందని భావిస్తున్నారు. సీతమ్మ వారు ఈ అందమైన ఏనుగు మీద ఎక్కి ఊరేగే దృశ్యాలు భక్తులకు కన్నులపండుగ చేస్తాయని.. ఈ ఏనుగు మీద ఊరేగే వేళ.. అమ్మవారు మరింత దైవత్వం ఉట్టిపడేలా దర్శనమిస్తారని ఆలయ సిబ్బంది తెలిపారు. ఈ కానుకపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణలో ఎటూ వెళ్లిన సమస్యలే

అదిలాబాద్, నవంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ సాధనయే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తమ అజెండా నచ్చిన వారికి, నచ్చని వారికి కూడా స్వాగతం పలుకుతున్నామని, జాగృతిని బలోపేతం చేసి ప్రజల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తామని కవిత పేర్కొన్నారు. అయితే, భవిష్యత్తు కార్యాచరణ గురించి ఇప్పుడే చెప్పలేమని, 4 నెలల పాటు ప్రజలతో మమేకమైన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తాము ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని, అందులో కనీసం నాలుగు సమస్యలైనా పరిష్కారం చేయగలిగితే తమ జన్మ ధన్యమైనట్లేనని అన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటి పరిష్కారానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని ఆమె భరోసా ఇచ్చారుకవిత మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి జనంబాట కార్యక్రమంలో 33 జిల్లాల్లో ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం. ప్రజల సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తాం. మేము ఎక్కడికి వెళ్లిన సమస్యలు వెల్ కం చేస్తున్నాయి. తెలంగాణలో అన్ని సమస్యలకు రాష్ట్రమొక్కటే పరిష్కారం అనుకున్నాం. రాష్ట్రం వచ్చాక కొన్ని సమస్యలు పరిష్కరించుకున్నాం. కొన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసుకున్నాం. ఇంకా పరిష్కరం కానీ సమస్యలు కూడా చాలా ఉన్నాయి. వాటి గురించి ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకుంటాం. సమస్యలను అర్థం చేసుకుంటాం. నేను 20 ఏళ్లుగా ప్రజా జీవితం లో ఉన్నాను. ఫీల్డ్ లో ఎంత పెద్ద ఎత్తున ప్రజలకు వద్దకు వెళ్తే అంత క్లారిటీ వస్తుంది.నిన్న ఆదిలాబాద్ లో లో పత్తి రైతుల పరిస్థితి చూస్తే చాలా బాధ అనిపించింది. పత్తి సీజన్ ఉందని, అదే విధంగా మొంథా తుపాను ఎఫెక్ట్ ఉందని ప్రజా ప్రతినిధులకు ముందే తెలుసు. ఎంపీ, ఎమ్మెల్యే సహా ఏ నాయకులు కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదు. జిల్లా కలెక్టర్ అయినా సమస్యను ప్రభుత్వం ముందు ఉంచి... ఒత్తిడి పెంచాల్సింది. పత్తి తేమ శాతం పెంచి తీసుకోవాలని నేను కలెక్టర్ గారిని కోరటం జరిగింది. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం మీద ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి పత్తి రైతుల మీద లేదు. జూబ్లీహిల్స్ లో రైతులు లేరు కనుక వారిని పట్టించుకోవటం లేదు. ఏదైనా రూరల్ ప్రాంతంలో ఉప ఎన్నిక వచ్చి ఉంటే రైతుల అన్ని సమస్యలు తీరేవి. వరంగల్ రైతు డిక్లరేషన్ లో మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఈ ప్రభుత్వం లో రైతు సంతోషంగా లేడు. పత్తి, సోయ, వరి, మక్కా ఏ రైతుకు కూడా మంచి జరగటం లేదు. రైతును విస్మరిస్తే రాజ్యం బాగుండదు. రైతుకు అన్యాయం చేయవద్దు. బోనస్ ఇవ్వటం లేదు, రైతు భరోసా ఇస్తామన్నంత ఇవ్వలేదు, యూరియ లేదు. పైగా కరెంట్ కోతలు. ఇలా అయితే రైతు ఏలా పనిచేసుకోవాలి? పత్తి రైతు యార్డ్ లోకి రాగానే తేమ శాతం చూస్తున్నారు. అలా కాకుండా వారు ఆరబెట్టుకున్న తర్వాత తేమ శాతం చూడాలి. ఈ విషయంపై కలెక్టర్ గారితో మాట్లాడితే సమస్య పరిష్కారానికి అంగీకరించారు.ప్రతిపక్షం మాదిరిగా వాయిస్ మేము వినిపిస్తాం. చిన్న సమస్యలైనా పరిష్కారం అవుతున్నాయి. సీసీఐ ఛైర్మన్ తో కూడా నేను మాట్లాడతాను. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ గారితో నాకు పరిచయం ఉంది. వారితో మాట్లాడి పత్తి రైతుకు మేలు చేస్తా. ఆంధ్రా, తెలంగాణలో తుపాను కారణంగా ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. వీటి గురించి బీజేపీ ఎంపీ కేంద్రంతో మాట్లాడి పత్తి రైతుకు మేలు చేయాలి.ఆదిలాబాద్ జిల్లాలో చనాఖా- కొరటా, కుప్తి ప్రాజెక్ట్ లు కావాల్సి ఉన్నాయి. చనాఖా- కొరటా ప్రాజెక్ట్ ది గమ్మతి కథ. 3 వందల కోట్ల అంచనాలు కాస్త 2 వేల కోట్లు అయ్యాయి. ప్రాజెక్ట్ వ్యయం ఎందుకు పెరిగిందో బీఆర్ఎస్ చెప్పాలి? మహారాష్ట్ర లో 1500 ఎకరాల భూ సేకరణ ఇంకా జరగనే లేదు. ప్రాజెక్ట్ నీళ్లు ఓవర్ ఫ్లో అవుతే ఇబ్బంది లేకుండా మహారాష్ట్ర వైపు బండ్ కట్టారు. కానీ మన వైపు బండ్ కట్టలేదు. మన ప్రజా ప్రతినిధులకు ఇంత చిన్న విషయంపై కూడా శ్రద్ధ లేదు. చనాఖా, కొరటా ప్రాజెక్ట్ తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. మరో 10 శాతం పనులు పూర్తి చేస్తే...50 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి. ఆదిలాబాద్ నడిబొడ్డున ఉన్న కుమ్రం భీమ్ కాలనీలో వెయ్యి మంది వివిధ ఆదివాసీ తెగల నివాసానికి సంబంధించి సమస్య ఉంది. ఈ భూమిలో ప్రైవేట్ వాళ్ల భూములు ఉన్నాయంటున్నారు. ప్రభుత్వం వారిని పిలిచి మాట్లాడితే సమస్య తీరుతుంది. ఇక్కడ ఆదివాసీల కోసం ఏమీ చేయటం లేదు. కానీ మావాలలో 181 ఎకరాల ప్రభుత్వ భూమిని పెద్ద వాళ్ల కోసం రిజిస్ట్రేషన్ చేశారు. మరి పేదవాళ్లైనా ఆదివాసీల కోసం ప్రభుత్వం ఎందుకు పెద్ద మనసు చేసుకోవటం లేదు? ఈ విషయంలో మేము గవర్నర్ గారి దగ్గరికి వెళ్లి పట్టాలు తెచ్చుకుంటాం. బోథ్ ను రెవెన్యూ డివిజన్ చేసుకునేందుకు జాగృతి శ్రేణులు పోరాటం చేస్తాయి. కుప్తి ప్రాజెక్ట్ లో ఇప్పటి వరకు తట్టెడు మట్టి కూడా తీయలేదు. సిరిచెలిమ వద్ద కూడా ప్రాజెక్ట్ చేపట్టాల్సి ఉంది. బోథ్ లో అన్ని ప్రాజెక్ట్ లను పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతాం. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసుకున్న మండలాల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పెంచాలి. బోథ్ లోని వెల్ఫేర్ స్కూల్ కు బిల్డింగ్ లేదు. దాన్ని ఆదిలాబాద్ లో పెట్టి నడుపుతున్నారు. వెంటనే బిల్డింగ్ పూర్తి చేయాలి. ఈ ప్రాంతంలో కడతామన్న వంద పడకల ఆస్పత్రి వెంటనే నిర్మించాలి.నిన్న జైనత్ టెంపుల్ కు వెళ్లాం. 11 వందల ఏళ్ల చరిత్ర ఉన్న టెంపుల్ అది. గర్భగుడిలో నీళ్లు వస్తున్నాయి. ఇక్కడి ఎంపీ నగేష్ అన్న రూ. 20 లక్షలు ఇస్తే చాలు సమస్య తీరుతుంది. బీజేపీ వాళ్లు ఎన్నికలు వచ్చినప్పుడు రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతారు. ఎన్నికలు అయిన తర్వాత కూడా దేవుని కోసం పనిచేయాలి. ఎంపీ నిధుల నుంచి నగేష్ అన్న రూ. 20 లక్షలు ఇవ్వాలి. నేను కూడా వీలైనంత సాయం చేస్తాను. వచ్చే ఏడాది నాటికి సమస్య లేకుండా చేసుకుందాం. ఇక్కడి ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ జైనత్ వరకు వెళ్లాలి. ఆ ప్రాంతాన్ని మంచి టూరిస్ట్ సర్కిల్ గా డెవలప్ చేసే ప్రయత్నం చేయాలి. కొత్తగా చేసుకున్న గ్రామపంచాయితీల్లో వసతులు పెంచాల్సిన అవసరముంది. ఆదిలాబాద్ లో ఐటీ టవర్ పూర్తి అయ్యాక... కంపెనీలు వచ్చేలా మంత్రి శ్రీధర్ బాబు కృషి చేయాలి. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ కోసం వెయ్యి ఎకరాలు టౌన్ మధ్యలో సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. దాని కారణంగా చాలా మంది ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఉంటుంది. ఎయిర్ పోర్ట్ కోసం ఊరు బయట ప్రభుత్వ భూమిని చూడాలి. దాని ద్వారా ఆదిలాబాద్ మరింత అభివృద్ధి చెందుతుంది. ఆదిలాబాద్ టౌన్ లో రెండు అండర్ బ్రిడ్జ్ లు, ఒక ఓవర్ బ్రిడ్జి పూర్తి కాకపోవటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అవి రైల్వే బ్రిడ్జిలే. స్థానిక ఎంపీ రైల్వే మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించాలి. పటాన్ చెరు, ఆర్మూర్, ఆదిలాబాద్ రైల్వే లైన్ వచ్చేలా కేంద్రంతో మాట్లాడాలి. ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే ఇక్కడకు పరిశ్రమలు వస్తాయి. చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఇక్కడ లేవు. ప్రజా ప్రతినిధులు పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేయాలి. తరుణం బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాల్సిన అవసరముంది. ఆ బ్రిడ్జి వద్ద ఒక పిల్లవాడు కొట్టుకుపోయాడు. ఐదు లక్షలు ఇచ్చి చేతులు దులుపు కోవటం కాదు. వెంటనే బ్రిడ్జి పనులను పూర్తి చేయాలి. ఖానాపూర్ చెరువులో కనీసం గుర్రం డెక్క ను కూడా తీయటం లేదు.ప్రభుత్వం ఫీజు చెల్లించకపోవటంతో ప్రైవేట్ కాలేజ్ లు బంద్ చేస్తున్నాయి. ఈ పరిస్థితికి కారణమైన ప్రభుత్వం సిగ్గు పడాలి. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తారు. కానీ పేద పిల్లలకు చదువు చెప్పే కాలేజ్ యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వరా..? ప్రభుత్వమే పేదలకు విద్య లేకుండా నాశనం చేస్తోంది. విద్యా సంస్థలు నడపటం మీకు చేతకావటం లేదు. ప్రైవేట్ వాళ్లకు కూడా ఫీజులు చెల్లించటం లేదు. ప్రైవేట్ కాలేజ్ ల యాజమాన్యాల బంద్ కు నేను మద్దతిస్తున్నా. కానీ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా రెండు, మూడు రోజులు బంద్ చేయాలి. పిల్లల చదువుకు ఎఫెక్ట్ లేకుండా చూడాలని కోరుతున్నా. గతంలో ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో మండలిలో నేనే మాట్లాడను. అప్పుడు ముఖ్యమంత్రి స్పందించి నెల నెల 700 కోట్లు ఇస్తానని చెప్పారు. కానీ ఇప్పుడు మాట తప్పాడు. పేదలకు విద్య లేకుండా చేస్తున్నాడు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు. అసలు ఆ దిశగా ఎలాంటి చర్యలు లేవు. మహిళ సాధికారత కోసం ప్రభుత్వం పనిచేయాలి. మందులు, హాస్పిటల్స్ పరిస్థితి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. తలమడుగు మండలంలో పత్తి రైతు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసింది. ఇది చాలా బాధాకరం. పత్తి రైతు ఉసురు పోసుకోకండని ప్రభుత్వాన్ని కోరుతున్నా. ఆత్మహత్యలు మొదలైతే ఆగవు. రైతుల ఆత్మహత్యలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.జాగృతిని మళ్లీ బలోపేతం చేస్తాం. ప్రజల సమస్యలు తీర్చేందుకు మేమంతా పనిచేస్తాం. భవిష్యత్ లో ఏం జరుగుతుందో ఇప్పుడే చెప్పలేను. ఫిబ్రవరి 13 వరకు జనం బాట పూర్తవుతుంది. నాలుగు నెలలో ప్రజలకు సంబంధించిన నాలుగు సమస్యలు పూర్తైన మా జన్మ ధన్యమైనట్లే. బోథ్ నియోజకవర్గంలోనే గతంలో భట్టి గారు పాదయాత్ర ప్రారంభించారు. అప్పుడు చాలా హామీలు ఇచ్చారు. ఇప్పుడు వాటిని తీర్చే స్థాయిలో ఉన్నారు. అందుకే ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతున్నా. చనఖా- కొరటా ప్రాజెక్ట్ వ్యయం పెరిగింది. అయితే పనులు కూడా చాలా వరకు పూర్తయ్యాయి. మహారాష్ట్రతో మాట్లాడి మరో 10 శాతం పనులు పూర్తి చేస్తే సరిపోతుంది. సామాజిక తెలంగాణయే మా లక్ష్యం. మా అజెండా నచ్చిన వారిని, నచ్చని వాళ్లను కూడా వెల్ కం చేస్తున్నామన్నారు



## సిఐఐ సమ్మిట్ తో మారనున్న ఏపీ

విజయవాడ, నవంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

న్నామని నారా లోకేష్ ప్రకటించారు. సమ్మిట్ సన్నాహక ఏర్పాట్లపై మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్షించారు. ఇప్పటివరకు 45దేశాల నుంచి 300మంది వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు వస్తున్నట్లు మాకు సమాచారం ఉంది. సమ్మిట్ లో 12 మల్టీ లాటరల్ ఆర్గనైజేషన్స్, 72మంది ఇంటర్నేషనల్ స్పీకర్స్ పాల్గొంటారు. 48 స్పీకింగ్ సెషన్స్ లో సెక్టార్లవారీగా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరుపుతాం. ఈసారి పార్టనర్ షిప్ సమ్మిట్ లో 410 ఎంవోయూలపై సంతకం చేయబోతున్నాం. వీటిద్వారా రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయని తెలిపారు.యువగళం పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీ.లు నడిచానని అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని నారా లోకేష్ తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో మంత్రులందరం కలసికట్టుగా పనిచేసి బెస్ట్ ఇన్ క్లాస్ పాలసీలను తీసుకువచ్చాం. దీనివల్ల గత 16నెలల్లో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు తరలివచ్చాయి. సరైన ఎకోసిస్టమ్ లేకపోవడం వల్లే రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదని గుర్తించాం. తెలుగువారు ప్రపంచాన్ని శాసిస్తున్నా వారు స్థానికంగా పనిచేయకపోవడానికి అదే ప్రధాన కారణం. అందువల్లే పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంపై దృష్టిపెట్టాం. ఫలితంగా గత 16నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు (రూ.10లక్షల కోట్లు) ఏపీకి వచ్చాయి. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ ద్వారా రూ.1.5లక్షల కోట్లు, దేశచరిత్రలో అతిపెద్ద ఎఫ్ డీఐ గూగుల్ 15 బిలియన్ డాలర్లు, నెల్లూరు జిల్లాలో బీపీసీఎల్ లక్ష కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ 1.25లక్షల కోట్ల భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డొమెస్టిక్ ఇన్వెస్ట్మెంట్ లోనే కాకుండా ఎఫ్ డీఐలలో కూడా ఏపీ నెం.1గా నిలుస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అవలంభిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే కంపెనీలు తమ పెట్టుబడులకు ఏపీని ఎంచుకుంటున్నాయి. పక్కరాష్ట్రాలు కూడా పోటీపడి ఇన్సెంటివ్స్ ఇస్తున్నా ఏపీ వైపు మొగ్గుచూపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలే కారణం. టీసీఎస్, ప్రీమియర్ ఎనర్జీ, రెన్యూపవర్ వంటి భారీ కంపెనీలు అందువల్లే క్యూకట్టాయి. ఏపీలో అద్భుతమైన సీ కోస్ట్ లైన్ ఉంది. గ్రాండ్ కానియన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన గండికోట ఉంది. సమర్థవంతమైన టాలెంట్ పూల్, పోర్టు లాజిస్టిక్ లింకేజి ఉంది. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తున్నాం. పర్యాటక రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఏపీకి భారీఎత్తున పెట్టుబడులు రావడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి. అందులో మొదటిది అనుభవం కలిగిన సమర్ధ నాయకత్వం గల ఏకైక రాష్ట్రమని స్పష్టం చేశారు. కేంద్రంలో ప్రధాని మోడీజీ, రాష్ట్రంలో చంద్రబాబుగారి నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. వారి సమన్వయం వల్లే గూగుల్ లాంటి భారీ పెట్టుబడి రాష్ట్రానికి వచ్చింది. మోడీ గారితోపాటు కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ సహకరించారు. ఎన్ఎండీసీ స్లరీ పైప్ లైన్ కు కేంద్రం అనుమతించడంతో ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రాష్ట్రంలో లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి వికేంద్రీకరణ. క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిసారించాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం. అందుకు అనుగుణంగానే అనంతపురం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో సీబీజీ, నెల్లూరులో డైవర్సిఫైడ్ ఇండస్ట్రీస్, అమరావతిలో క్యాంటమ్ కంప్యూటింగ్, ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, రిఫైనరీ, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైస్, స్టీల్ సిటీ, డేటా సిటీలు ఏర్పాటవుతున్నాయి. ఇందుకు తగ్గట్లుగా ఆయా ప్రాంతాల్లో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. పార్టనర్ షిప్ సమ్మిట్ లో 2.7లక్షల కోట్ల పెట్టుబడులు, 2.5లక్షల ఉద్యోగాలు కల్పించే సంస్థలకు భూమిపూజ చేయబోతున్నాం. ఈ సమ్మిట్ కేవలం ఒప్పందాల కోసమే కాదు...ఏపీ యువత ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం. ప్రముఖమైన అన్ని సెక్టార్లలో లీడర్ షిప్ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ డేటా సంస్థలు ఏపీకి వస్తున్నాయి, స్టీల్, అల్యూమినియం, ఏఐ, ఆగ్రిటెక్, డ్రోన్ తదితర అన్నిరంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలన్నదే మా ధ్యేయం. విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమాన్ని మేం త్రీవే పార్టనర్ షిప్ గా భావిస్తున్నాం. ప్రభుత్వం, ప్రజలు, పారిశ్రామిక సంస్థలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే ఆంధ్రప్రదేశ్ అగ్రపథాన పయనిస్తుంది. నిన్న కూడా ముంబయిలో అనేకమంది పారిశ్రామికవేత్తలను కలిశాను. ఇప్పుడు ప్రతిఒక్కరూ ఏపీ వైపు చూస్తున్నారు. అయినా మేం సంతృప్తి చెందడం లేదు. అన్నిరంగాల్లో ఏపీని నెం.1 చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## భర్తకు మద్దతుగా చిన్మయి

హైదారబాద్, నవంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తన భార్య, ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాద మంగళసూత్రం ధరించకపోవడంపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. ఈ విమర్శలపై తాజాగా చిన్మయి ఘాటుగా స్పందించారు. భర్తకు మద్దతుగా నిలుస్తూ, సంప్రదాయాలను ప్రశ్నించిన వారికి గట్టి సమాధానం ఇచ్చారు.రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా నవంబర్ 7న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రమోషన్లలో పాల్గొన్న ఆయన, పెళ్లి తర్వాత మహిళలు తప్పనిసరిగా తాళి ధరించాలనే సంప్రదాయాన్ని తాను సమర్థించనని స్పష్టం చేశారు. తన భార్య చిన్మయిని ఎప్పుడూ మంగళసూత్రం వేసుకోమని బలవంతం చేయలేదని ఆయన అన్నారు.ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, కొందరు రాహుల్‌ను సమర్థిస్తే, మరికొందరు తీవ్రంగా విమర్శించారు. ఓ నెటిజన్ అయితే, ఈ వ్యాఖ్యల వల్ల రాహుల్‌పై గౌరవం పోయిందంటూ పోస్ట్ పెట్టారు. ఈ నేపథ్యంలో, తన భర్తపై వస్తున్న విమర్శలపై చిన్మయి ఎక్స్ ద్వారా స్పందించారు."మంగళసూత్రం మహిళలపై లైంగిక దాడులను, వేధింపులను ఆపలేదు. పుట్టుక నుంచి మరణించే వరకు ఈ సమాజంలో మహిళలకు ఏ దశలోనూ భద్రత లేదు. చాలాచోట్ల మృతదేహాలపై కూడా అత్యాచారాలు జరుగుతున్నాయి. అప్పుడే పుట్టిన పసికందులపై దారుణాలు ఆగడం లేదు కదా?" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చిన్మయి చేసిన ఈ వ్యాఖ్యలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతూ, సంప్రదాయాలు, వ్యక్తిగత స్వేచ్ఛ అనే అంశంపై కొత్త చర్చకు తెరలేపాయి.

## నీ కోపమే నా భార్యను చంపేశా

బెంగళూరు, నవంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

బెంగళూరులో సంచలనం సృష్టించిన డాక్టర్ కృతికా రెడ్డి హత్య కేసులో సంచలన విషయం వెలుగుచూసింది. ఏప్రిల్ 21 న కృతికా రెడ్డి మరణించగా.. అనారోగ్యంతో చనిపోయిందని ఆమె భర్త డాక్టర్ మహేంద్రారెడ్డి అందరినీ నమ్మించే ప్రయత్నం చేశాడు. వైద్య పరీక్షల్లో మత్తు మందు ఓవర్ డోస్ వల్లే చనిపోయిందని తేలడంతో కృతికా రెడ్డిది అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. ఆరు నెలల తర్వాత కృతికా రెడ్డిని ఆమె భర్త మహేంద్రారెడ్డి హత్య చేశారని పోలీసులు గుర్తించారు. అక్టోబర్ 15న మహేంద్రా రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారుఅనారోగ్యానికి గురైన కృతికారెడ్డికి ఇంట్లోనే చికిత్స అందించిన మహేంద్రారెడ్డి.. ఓ మత్తుమందును అధిక మోతాదులో ఇంజెక్ట్ చేశాడు. దీంతో కృతికా రెడ్డి మరణించింది. కృతిక చనిపోయిందని నిర్ధారించుకున్న డాక్టర్ మహేంద్ర తన ప్రియురాలికి మెసేజ్ చేశాడు. 'నీ కోసం నా భార్యను చంపేశాను' అంటూ ఓ డిజిటల్ పేమెంట్ యాప్ లో మెసేజ్ చేశాడు. వాట్సాప్, మెసేజ్ ద్వారా సందేశం పంపిస్తే పోలీసులకు దొరికిపోతానని అతితెలివిగా డిజిటల్ పేమెంట్ యాప్ లో మెసేజ్ చేశాడు. తాజాగా పోలీసులు ఈ విషయాన్ని బయటపెట్టారు. దీనిపై మహేంద్రా రెడ్డి ప్రియురాలిని ప్రశ్నించి, ఆమె స్టేట్ మెంట్ రికార్డు చేసినట్లు తెలిపారు. అయితే, ఆమె ఎవరనే విషయాన్ని పోలీసులు వెల్లడించలేదు.

## ఎమ్మెల్యేల అనర్హత పై 6 నుంచి విచారణ

హైదరాబాద్, నవంబర్ 4పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఇదివరకే నలుగురు ఎమ్మెల్యేలపై విచారణ పూర్తికాగా, మరో నలుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లు విచారించనున్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడం తెలిసిందే. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఏడాదిన్నర కిందటే సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం 3 నెలల్లోగా విచారణ పూర్తిచేసి నిర్ణయం వెల్లడించాలని జూలై 31న తీర్పునిచ్చింది.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేల విచారణను పూర్తిచేశారు. ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ చేపట్టనున్నట్లు తాజాగా షెడ్యూల్ విడుదల చేశారు. విచారణ జరగనున్న ఆ నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, అరికెపూడి గాంధీ, డాక్టర్ సంజయ్.

## బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పునఃస్థాపనను పరిశీలించిన అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 04: నస్రుల్లబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్ గ్రామంలో నేషనల్ హైవే - 765డి రోడ్డు విస్తరణ పనుల ప్రభావం వల్ల తొలగించాల్సిన డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పునఃస్థాపన విషయమై మంగళవారం అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఎస్పీ విట్టల్ , తహసీల్దార్ నస్రుల్లాబాద్ కె. సువర్ణ, మాజీ సర్పంచ్ రాము, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాజు, గ్రామ పెద్దలు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో రోడ్డు విస్తరణ కారణంగా విగ్రహం తొలగించాల్సిన పరిస్థితులు వివరించగా గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరించారు. గ్రామంలో విగ్రహం పునఃస్థాపనకు అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని కూడా గుర్తించి, అధికారులు గ్రామ పెద్దలతో చర్చించి అంబేద్కర్ విగ్రహాన్ని గౌరవప్రదంగా కొత్త స్థలంలో ప్రతిష్ఠించడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ప్రజలు కూడా సహకరించనున్నట్లు హామీ ఇచ్చారు. అధికారులు సమన్వయంతో విగ్రహ పునఃస్థాపన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

## పోలీసు ప్రతిష్టను కిచపరిచేలా తప్పుడు సమాచారం ప్రసారం చేయవద్దు: నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్, నాగేశ్వరరావు



సూర్యాపేట,భారతశక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 4:నాగారం సర్కిల్ పరిధిలో గల అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి స్టేషన్ల పరిధిలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాగారం సర్కిల్ పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వహిస్తున్నారని నిత్యం తనిఖీలు, పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రత రక్షణలో రాత్రి, పగలు,ఎండ,వానలో,క్లిష్ట సమయాల్లో పని చేస్తున్నామని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.కుటుంబాలను వదిలి ప్రాణాలు లెక్కచేయక ప్రజల రక్షణలో అనుక్షణం పోలీసులు పని చేస్తున్నారు, అనారోగ్యంగా ఉన్నప్పటికీ భార్యాపిల్లలకు దూరంగా ఉండి బారివర్ష సూచన నేపద్యంలో గత కొద్దిరోజులుగా రాత్రి, పగలు అర్వపల్లి మండల పరిధిలో ప్రజల భద్రతలో విధులు నిర్వర్తించి అలసిపోయి కొద్దిపాటి విరామం తీసుకునే సమయములో దురుద్దేశ్య పూర్వకంగా అర్వపల్లి పోలీసు స్టేషన్ గేట్ల నుండే వీడియో చిత్రీకరించుకుంటూ వచ్చి కొద్దిపాటి విశ్రాంతి తీసుకుంటున్న ఎస్సై ని ఉద్దేశ్యపూర్వకంగా వీడియో తీసి ఎస్సై ఆత్మాబిమానం దెబ్బతినేలా, పోలీసు శాఖను అగౌరవపరుస్తూ సోషల్ మీడియా నందు చేడుగా ప్రచారం చేశారు, ఇది సరి కాదు అని సీఐ తెలిపారు.వీడియో చిత్రీకరించిన వారిపై సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై ప్రోత్సహించిన వారిపై అర్వపల్లి స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నాము అన్నారు. ఇలాంటి వాటిని ఎవరైనా ప్రోత్సహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ విధులు నిర్వహిస్తున్న పోలీసులపై, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగేలా ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు ప్రచారం చేయవద్దు అని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతలో పోలీసు కార్యాలయాలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని బాధితులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ఏసమయంలోనైనా నేరుగా వారి సమస్యలపై పోలీస్ స్టేషన్ నందు పిర్యాదులు చేయవచ్చు ఎస్సై స్పందించకపోతే సీఐ ఆపై అధికారులకు పిర్యాదు చేసి పోలీసు సేవలు సద్వినియోగం చేసుకోవాలి. ఎవరైనా వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా పోలీస్ కార్యాలయాల్లోకి వచ్చి పోలీసు శాఖకు భంగం కలిగేలా సమస్యలు సృష్టించవద్దు, కార్యకలాపాలకు పాల్పడవద్దు అని కోరారు. అలాగే ఏదైనా సమాచారాన్ని ప్రచారం చేయదలచిన, వార్తను ప్రచురితం, ప్రసారం చేయదలచిన అలాంటి దానిపై ముందస్తుగా పై అధికారులకు తెలియజేయాలని, నిజానిజాలు వివరణ తీసుకోవచ్చని తెలిపారు.

## గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, నవంబర్4(భారతశక్తి ప్రతినిధి):

ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాత్సకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్ బీ అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు ,, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు.యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందని, ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోని కి అనుమతి ఇస్తామని, గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాలన్నారు. యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడారు.

ఈనెల 7న ఉదయం శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా గవర్నర్ పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటల వరకు చేరుకుంటారన్నారు. అలాగే అతిథి ప్రొఫెసర్ బీ.జె రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, పీహెచ్ డీ పట్టాలు ప్రదానం చేస్తారన్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. పలు కార్యక్రమాల అనంతరం సెమినార్ హాల్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిసిపి వెంకటరామిరెడ్డి, ఏసీపీలు పోలీసు, వైద్య, విద్య , రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ద్రోహి మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్

కరీంనగర్, నవంబర్4 (భారతశక్తి ప్రతినిధి):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మంగళవారం మంకమ్మతోటలోని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటి ముట్టడి కార్యక్రమన్ని పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్




మాట్లాడుతూ విద్యార్థుల ద్రోహి మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావలసిన రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినాత్మకంగా అణచివేయడం చేస్తున్న పొన్నం ప్రభాకర్ వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పైన కపట ప్రేమ నటిస్తూ కేవలం హంగులు ఆర్భాటాలకే రాష్ట్ర ప్రభుత్వం పరిమితమవుతూ విద్యార్థులను పట్టించుకోకుండా రాష్ట్రవ్యాప్తంగా 8600 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్న విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు పోరాటాలతో ముందుకు కొనసాగుతామని తెలియజేశారు. ఒకవైపు ప్రవేట్ కళాశాలలు రియంబర్స్మెంట్ కొరకు బంద్ నిర్వహిస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలను బ్లాక్ మెయిల్ చేయిస్తూ విజిలెన్స్ దాడులు నిర్వహిస్తూ ప్రైవేట్ కళాశాలలను వేధిస్తున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని తెలియజేశారు. కనీసం విడుదల చేయవలసిన స్కాలర్షిప్ ఫీజు రేయింబర్స్మెంట్ ని విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వ చేస్తుందని ఆరోపించారు. ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులకు కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని విద్యా వ్యవస్థని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అణిచివేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సోయి తెచ్చుకొని విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ప్రవేట్ యజమాన్యాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. విడుదల చేయని యెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు అసెంబ్లీ వినయ్ సాగర్, దుర్గం భోగేష్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్,గన్నారపు రాకేష్, సందేశ్,నాయకులు సన్నీత్, సంతోష్,హరీష్,రాకేష్, మొలుగురి నరేష్,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు అభివృద్ధికి మలుపు

### జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్న వెలిచాల



కరీంనగర్, నవంబర్4(భారతశక్తి ప్రతినిధి):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నవీన్ యాదవ్ కు మద్దతుగా మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగిన ప్రచార కార్యక్రమంలో నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవీన్ యాదవ్ విద్యావంతుడు, స్థానికుడు నిత్యం ప్రజల్లో ఉండే నేతగా పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. నవీన్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారని పేద ప్రజలకు సాయం చేయడంలో ముందుంటారని పేర్కొన్నారు. తండ్రి బాటలో నడుస్తున్న నవీన్ యాదవ్ ను జూబ్లీహిల్స్ ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో చేపడుతున్నారని పేర్కొన్నారు. సమావేశానికి హాజరైన ఇంటలెక్చువల్ విద్యావంతులు ప్రముఖులు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: సీఐ డి నరేష్ కుమార్.



భూపాలపల్లి, భారత శక్తి, అక్టోబర్ 4:

సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల వలన జరిగే అనార్థాలపట్ల యువతలో అవగాహన కల్పించడానికి భూపాలపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ సిఐ డి.నరేష్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం యువత బెట్టింగ్ ఆప్స్, ఆన్లైన్ పార్ట్ టైం జాబ్స్ నేరాలు, లోన్ ఆప్స్ వంటి సైబర్ నేరాలకు ఎక్కువ గురవుతున్నారని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్ల అశ్లీల చిత్రాలు చూడటం, సోషల్ మీడియా ద్వారా ఇతరులకు పంచుకోవడం వంటి చర్యలు నేరమని, అటువంటి వాటి జోలికి ఎవరుకూడా వెళ్లవద్దని, వాటిపైన జాతీయ స్థాయిలో నిఘా ఉంటుందని, ఇదివరకు అలా చూసినవారిపైన భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయ్యాయని , వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియాని మంచి కోసం ఉపయోగించు కోవాలని, అనవసర పోస్టులు పెట్టడం, షేర్ చేయడం వంటివి చేయకూడదని, ఎటువంటి వివాదాలకు తావు లేకుండా వాటిని ఉపయోగించు కోవాలని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అదేవిధంగా మత్తు పదార్థాలు , చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని, వాటికి బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. వ్యక్తి జీవితంలో ఇంటర్మీడియట్ అనే అతి ముఖ్యమైన దశ అని, శ్రద్ధ గా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలు నాయక్, లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణికుంట బస్సు బాధితులకు పరామర్శ

### -జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు



కరీంనగర్, నవంబర్4(భారతశక్తి ప్రతినిధి):కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామం వద్ద మంగళవారం తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిసి బస్సుల ప్రమాదాలతో ఈ మధ్యకాలంలో చాలా మంది తమ ప్రాణాల కోల్పోయారని చెప్పారు. చాలా మంది గాయపడి ఇబ్బందులు పడుతున్నారనీ, కుటుంబంలో వ్యక్తి దూరం అయితే ఆ యొక్క కుటుంబ పరిస్థితి రోడ్డు మీద పడే పరిస్థితి పడుతుందని అన్నారు. ప్రభుత్వం కూడ ఆర్టీసి బస్సు డ్రైవర్ల మీద ఒత్తిడి పెట్టి అదనపు డ్యూటీ వేస్తూ టార్గెట్ పెటడుతున్నారని ఆరోపించారు. వెంటనే రవాణ శాఖ మంత్రి గాయపడిన వారందరిని అదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, జిల్లా నాయకులు చంటి శ్రీనివాస్, కుతాడి శ్రీనివాస్, గాల్లపల్లి రత్నాకర్, హస్నాబాద్ రాజ్ కుమార్, కొత్తురి రఘు, దుర్శెట్టి లక్ష్మణ్, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## ఎత్తిపోతల పథకాల పర్యవేక్షణకు రైతు కమిటీలు

### -చైర్మన్, వైస్ చైర్మన్ తో సహా పది మందితో కమిటిలు -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 4:ఎత్తిపోతల నిర్మాణాలలో విధిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు.నాణ్యతా ప్రమాణాల అంశంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.నాణ్యతా లోపించిందని తెలిస్తే ఉపేక్షించేది లేదని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.రైతాంగాం కళ్ళలో వెలుగులు నింపడంతో పాటు హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గలను సస్యశ్యామలం చేయడానికే ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మొదలు పెట్టమన్నారు.అటువంటి నిర్మాణంలో నాణ్యత లోపించిందని తేలితే సహించేది లేదని ఆయన అధికారులకు,ఏజెన్సీ లకు అల్టిమేటం జారీ చేశారు.

హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాలలో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాలపై మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్,ఇ.ఎన్.సి లు అంజద్ హుస్సేన్,శ్రీనివాస్, రమేష్ బాబు లతో పాటు హుజుర్నగర్ కోదాడ నియోజకవర్గలకు చెందిన ప్రజాప్రతినిధులు,నీటిపారుదల శాఖాధికారులు పాల్గొన్నారు.హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని మహాత్మాగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకంతో పాటు జవహర్ జానపహాడ్ బ్రాంచ్ కెనాల్,బెట్టే తండా,నక్కగూడెం,రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకాల పురోగతి తో పాటు,హుజుర్నగర్ లో నిర్మిస్తున్న నీటిపారుదల శాఖా కార్యాలయ భవన పురోగతిపై ఆయన సమీక్షించారు.అంతే గాకుండా కోదాడ నియోజకవర్గ పరిధిలోని రెడ్లకుంట, రాజీవ్ శాంతినగర్,ఆర్-9,మోతే ఎత్తిపోతల పథకాలతో పాటు కోదాడ లో నిర్మిస్తున్న నీటిపారుదల శాఖా కార్యాలయ భవన నిర్మాణం పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్దేశిత ఆయకట్టు కుబనుకుని ఉన్న భూములు సేద్యంలోకి వస్తాయని భావిస్తే ఎత్తిపోతల పథకాల సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. మైనర్ మార్పులతో ఆదనపు ఆయకట్టు సేద్యం లోకి వచ్చిందుకు అయ్యే అదనపు నిధులను సమకూరుస్తానాని ఆయన వెల్లడించారు.ఎత్తిపోతల పథకాల నిర్మాణాల నిమిత్తం ప్రభుత్వం భూసేకరణ నిర్వహించి రైతులకు నగదు చెల్లింపులు జరిపిన భూములను సత్వరమే అధికారులు స్వాధీనం చేసుకోవాలని



అధికారులను ఆయన ఆదేశించారు. పంటకు పంటకు మధ్యలో ఉండే సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.ఎత్తిపోతల పథకాల నిర్మాణాల పై ఆయకట్టు రైతాంగం పెంచుకున్న ఆశలు అమలులోకి రావాలి అంటే నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయడమే నని ఆయన పేర్కొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలన అవగాహన సదస్సు: జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి

భూపాలపల్లి (భారత శక్తి) అక్టోబర్ 4:

జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశాల మేరకు



భూపాలపల్లి మండలం లోని కేజీబీవి జంగేడు పాఠశాలలో ఈరోజు డి హెచ్ డబ్ల్యూ, సిహెచ్ఎల్,సఖి సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోబాల్యవివాహాలు,బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో, ఆడపిల్లల చదువు,రక్షణ,బాలల హక్కులు, సోషల్ మీడియా ప్రతికూలత మరియు మహిళల సమస్యలపై అనూష, చైల్డ్ హెల్ప్ లైన్ కళావతి , సాయిరాం , సఖి మాధవి మరియు కె బి జి వి ఎస్ ఓ ఈశ్వరి , టీచర్స్ బాలికలు పాల్గొన్నారు.

## రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో పారమిత విద్యార్థులు

కరీంనగర్, నవంబర్4 (భారతశక్తి ప్రతినిధి):




పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి రాచమల్ల ఆద్య, 8వ తరగతి చదువవుతన్న గాదం సుధీక్ష ఇటీవల రీడ్ ఇండియా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహించే సెలబ్రేషన్ అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని రెండవ రౌండ్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో చదువు, ఆలోచించు, స్పందించు అనే లక్ష్యంతో పోటీలను నిర్వహిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఎంపిక కాబడిన మొదటి 91 విజేతలలో పారమిత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉండడం జిల్లాకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు బాలాజీ ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం మంకమ్మతోట లోని పాఠశాల కార్యాలయంలో రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను పాఠశాల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి. యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రశాంత్, కవిత, సమన్వయ కర్త శ్రీనాథ్, గైడ్ టీచర్ చంద్రసేన, ఉపాధ్యాయులు అభినందించారు.

## జిల్లా కేంద్రంలోని వివి ప్యాట్, ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, భారత శక్తి, నవంబర్ 4:జిల్లా కేంద్రంలోని వివి ప్యాట్, ఈవీఎం గోదామును జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాముకు



వేసిన తాళం సీల్ పరిశీలించారు. అనంతరం బందోబస్తు, తనిఖీ రిజిష్టర్ లలో సంతకాలు చేశారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, పర్యవేక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో ఒకరికి 20 సంవత్సరాల కారాగార శిక్ష విధించిన జిల్లా జడ్జి శ్రీవాణి



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 4 (భారత శక్తి): 2020 సంవత్సరంలో కడెం మండలం చిన్న క్యాంపు కన్నాపూర్ గ్రామానికి చెందిన గట్టు గంగారం అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన 09 ఏళ్ల చిన్నారిపై అసభ్యకరంగా ప్రవర్తించి అత్యాచార యత్నంకు పాల్పడ్డాడు. ఈ ఘోర ఘటనపై కడెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన తరువాత, ఈరోజు నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు %-% ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించడంతో పాటు రూ.5,000/- జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎస్పీ డా: జి.జానకి షర్మిల మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని ఎస్పీ తెలిపారు. నిర్మల్ పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వినోద్ రావు మరియు విచారణ అధికారులు ఉపేందర్ రెడ్డి, రాజ్ కుమార్,మరియు డ్యూటీ ఆఫీసర్స్ అయిన ఏ ఎస్ ఐ - దల్లు సింగ్, ప్రభాకర్ హెచ్ సి,లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## 42శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా సూపరింటెండెంట్ కు వినతి పత్రం

భూపాలపల్లి,భారత శక్తి,నవంబర్ 04:

బీసీలకు 42శాతం విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుల తొమ్మిదవ షెడ్యూల్ చేర్చు మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీలో ఉన్న పార్లమెంట్ సభ్యులతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి 42శాతం బీసీల రిజర్వేషన్లు అమలు అయ్యేటట్టు చేయాలని జిల్లా ఐడిఓసి కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీనివాస్ కు ఐదు డిమాండ్లతో ఉన్న వినతి పత్రాన్ని బీసీ నాయకులు అందజేశారు అనంతరం వారు మాట్లాడారు.

బీసీ, ఎస్.సి, ఎస్.టి జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెం. 3 మరియు 4 ద్వారా మార్చ్ 2025 లో విద్య, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది. ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత 7 నెలలుగా కేంద్రము వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి. కేంద్రం పై ఒత్తిడి పెంచి 9వ షెడ్యూల్డ్ అమలు చేయించే బాధ్యతను తన పై వేసుకొని ఆదిశ గా చర్యలు చేపట్టాలి. ఈ అంశంపై కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తున్నాము.

బీసీ నాయకులు చేపూరి ఓదెలు మాట్లాడుతూ

రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లులను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.42శాతం రిజర్వేషన్స్ లో ఉప వర్గీకరణ (సబ్ కేటగిరిశషన్) చేయాలి. అత్యంత వెనుకబడిన వర్గాలకు సామజిక న్యాయం జరిగేలా చూడాలి

కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ?20,000 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించినా, మొదటి సంవత్సరంలో కేటాయించిన ?9,200 కోట్లలో కేవలం ?2,068 / కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలాగే ఉన్నాయి.



బీసీ జేఏసీ కో కన్వీనర్ జోగు బుచ్చయ్య మాట్లాడుతూ కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం మొత్తం ?40,000 కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరం లోగ ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో చేసిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు, కమిషన్లు, బోర్డులు మరియు సలహా మండళ్లలో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ, ఎస్.సి, ఎస్.టి లకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.లేనియెడల రాబోయే కాలంలో "42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి" తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టబోతామన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ42 శాతం రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్, యాదవ సంఘం జిల్లా ప్రెసిడెంట్ మేకల సంపత్, బీసీ జేఏసీ కో కన్వీనర్ బీర్ల గట్టయ్య, కుమ్మరి సంఘం జిల్లా ప్రెసిడెంట్ కొండపల్లి ఇస్తారి, చేపూరి ఓదెలు, బి బి చారి, జిల్లా బీసీ జేఏసీ కన్వీనర్ భాస్కరాచారి, బీసీ సంక్షేమ శాఖ మంథని ఇన్చార్జ్ ముక్కెర వెంకటస్వామి, బీసీ జేఏసీ మహిళ కన్వీనర్ మేకల రజిత, తాటి వెంకన్న, బీసీ జేఏసీ మహిళ కో కన్వీనర్ జంబోజు పద్మావతి, బీసీ జేఏసీ మండల కన్వీనర్ బత్తిని శంకర్, బేతోజు భరత్ కుమార్, బీసీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్, కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు ఇటుకల రమేష్, గాలి సుధాకర్ యాదవ్, రాజయ్య యాదవ్, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కనుక మల్లయ్య, ఎంజేఎస్ జిల్లా కో కన్వీనర్ దొమ్మటి రవీందర్, బీసీ,, ఎస్ సి, ఎస్ టి, జేఏసీ నాయకులు ఖండే రవి, మంద రమేష్, చిర్ర శ్రీకాంత్, కోర్రాల శ్యామ్, పంగ మహేష్, శకర్ నాని, కుర్రి స్వామినాద్, బోయిని ప్రసాద్, నేరెళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతృత్వంలోని అభివృద్ధి పనులకు బిఆర్ఎస్ క్రెడిట్ చెప్పుకుంటోందని కాంగ్రెస్ ఆరోపణ



హైదరాబాద్, నవంబర్ 4(భారతశక్తి): జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి ప్రాజెక్టులకు ఘనత వహించడం ద్వారా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ మంగళవారం విమర్శించారు.

గత 22 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలో అనేక పౌర మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను మంజూరు చేసి అమలు చేసిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ దశాబ్ద కాలం పాలనలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు. "పదేళ్లుగా ఏమీ చేయని వారు ఇప్పుడు కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల ముందు ప్రచార వీడియోలను చిత్రీకరించడం మరియు వాటిని తమవి అని చెప్పుకోవడం దురదృష్టకరం" అని నిజాముద్దీన్ అన్నారు.ఒక ఉదాహరణను ఉటంకిస్తూ, టోలిచౌకి రోడ్డులో కొత్తగా నిర్మించిన యు-టర్న్‌ను ఆయన ప్రస్తావించారు, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్థానిక నివాసితుల అభ్యర్థన మేరకు దీనికి ఆమోదం లభించింది. "ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ప్రజల డిమాండ్‌కు ప్రత్యక్ష ప్రతిస్పందన. అయినప్పటికీ, ఒక %దీ=ూ% నాయకుడు సిగ్గులేకుండా అది వారి ప్రాతినిధ్యంపై జరిగిందని పేర్కొంటూ వీడియోను చిత్రీకరించాడు" అని ఆయన అన్నారు.జూబ్లీ హిల్స్ అంతటా జరుగుతున్న అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ విస్తృత పట్టణాభివృద్ధి అజెండాలో భాగమని, ప్రస్తుత ఉప ఎన్నికలకు ప్రతిస్పందన కాదని నిజాముద్దీన్ నొక్కిచెప్పారు. "ఈ పనులు రాష్ట్ర ప్రభుత్వ నిరంతర పాలన ప్రయత్నాలలో భాగం. కాంగ్రెస్ ప్రచారంపై కాకుండా డెలివరీపై దృష్టి పెట్టింది" అని ఆయన అన్నారు.ప్రభుత్వం దాదాపు రూ. 300 కోట్ల విలువైన డ్రైనేజీ, రోడ్లు, ట్రాఫిక్ నిర్వహణ మరియు పబ్లిక్-స్పేస్ అప్‌గ్రేడ్‌లతో సహా బహుళ పౌర మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించిందని, ఇది ప్రతిస్పందనాత్మక పాలనకు దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. "ఈ సంఖ్య సమస్య కాదుబీ ఉద్దేశ్యం ఏమిటంటే. ఖర్చు చేసిన ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపిస్తుంది మరియు రెండేళ్లలోపు కాంగ్రెస్ పాలన చేసిన తేడాను ప్రజలు చూడగలరు" అని ఆయన అన్నారు.టీపీసీసీ ప్రతినిధి బిఆర్ఎస్ ను "రాజకీయ నిరాశ" తో నిందించారు మరియు దాని పదేళ్ల పదవీకాలం నుండి రక్షించుకునే రికార్డు దానికి లేదని అన్నారు. "పదేళ్ల నిర్లక్ష్యం తర్వాత, బిఆర్ఎస్ ఇప్పుడు వాస్తవానికి విజయాలు సాధిస్తున్న ప్రభుత్వం నుండి క్రెడిట్‌ను దొంగిలించాలనుకుంటోంది. వారి ప్రచార వీడియోలు పనికి రుజువు కాదు - అవి అపరాధానికి రుజువు" అని ఆయన వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన ప్రసంగాలను కూడా ఆయన ప్రస్తావించారు, అక్కడ ఆయన తన ప్రభుత్వం సమగ్ర పట్టణాభివృద్ధికి కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌లోని ప్రతి కాలనీ మరియు డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ మరియు సౌకర్యాలలో స్పష్టమైన మెరుగుదల కనిపించేలా తమ ప్రభుత్వం చూస్తుందని, దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేయబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని రేవంత్ అన్నారు.రాజకీయ నాయకులు చేసిన వాదనలను ధృవీకరించాలని నిజాముద్దీన్ ఓటర్లను కోరారు. "ఈ రోడ్డు లేదా ఈ జంక్షన్ వారి వల్లే జరిగిందని ఎవరైనా మీకు చెప్పినప్పుడల్లా, అడగండి - పని ఎప్పుడు ప్రారంభమైంది, ఎవరు మంజూరు చేశారు? నిజం స్వయంగా మాట్లాడుతుంది. జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ హయాంలోనే పురోగతిని చూడటం ప్రారంభించింది, "అని ఆయన అన్నారు.

## బిచ్కుంద మండలంలోని పుల్కల్ వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 04: మంగళవారం జిల్లా కలెక్టర్ (ఇన్‌చార్జి) బిచ్కుంద మండలంలోని పుల్కల్ పీపీసీ సెంటర్‌ను సందర్శించి, కొనసాగుతున్న వరి సేకరణ కార్యక్రమాలను ప్రత్యక్షంగా సమీక్షించారు.

సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుల్కల్ పీపీసీ ద్వారా ఇప్పటివరకు 670 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని అన్నారు.తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల ఎలాంటి నష్టం జరగకుండా సేకరించిన వరిధాన్యాన్ని నిర్ణీత తేమ స్థాయికి చేరుకున్న వెంటనే రైస్ మిల్లులకు తరలించాలనీ, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

అలాగే, ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని, మిల్లర్ రసీదులు సకాలంలో అందేలా చూడాలని, తద్వారా రైతులకు కొనుగోలు చేసిన 48 గంటలలోపే చెల్లింపులు జరగాలనీ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

ఈ సమావేశంలో రెవెన్యు అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్మయి, డిసిఎస్ఓ, బిఆర్ డిఓ, డిసిఓ, డిఎమ్ సిఎస్ , డి ఎమ్ ఓ , తదితరులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ లో సాక్షి పత్రిక వారు నిర్వహించిన స్పెల్ బీ ఎగ్జామ్.

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), నవంబర్ 04:ఈ ఎగ్జామ్ లో మొత్తం 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో కేటగిరీ 3 లో 16 మంది, కేటగిరీ 4 లో ఇద్దరు పాల్గొన్నారు. ఈ ఎగ్జామ్ కరెస్పాండంట్ అన్సార్ పాషా, ప్రిన్సిపాల్ ఎ. శ్వేత, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు శ్రీవాణి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి ఎగ్జామ్స్ నిర్వహించి వారిలో నైపుణ్యలను పెంచుతున్నందుకు సాక్షి టీం కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాలలో జరిగే సర్వేలను జయప్రదం చేయండి: ములకలపల్లి రాములు

సూర్యాపేట, భారతశక్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 4:ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 7, 8 తేదీలలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సర్వేలు నిర్వహిస్తున్నామని ఈ సర్వేలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా ప్రజలు అంటూ వ్యాధులు, విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రజలు జ్వరాలతో బాధపడుతుంటే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటలు వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అన్ని జబ్బులకు టెస్టులు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య చర్యలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పారిశుద్ధ్య నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో నెలకొన్న సమస్యలపై నవంబర్7,8 తేదీలలో జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సర్వేలు నిర్వహించి సమస్యలపై నవంబర్ 9న జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం సమర్పిస్తామన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు, జిల్లా నాయకులు పులుసు సత్యం, పోషణ బోయిన హుస్సేన్, జంపాల స్వరాజ్యం, గుంజ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, కొండమీది రాములు, అంజాపల్లి లక్ష్మయ్య, కల్లేపల్లి భాస్కర్, షేక్ సైదా హుస్సేన్,కో %శీ%దమడుగుల చిన్న వెంకటేశ్వర్లు, జాజుగల్లా ముత్తయ్య, శిగ శ్రీను, చిన్న బోయిన వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

## –వసతి గృహాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి
## –జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్
## –కలెక్టర్ అందించిన బ్లాంకెట్లు విద్యార్థినిలకు పంపిణీ



కరీంనగర్, నవంబర్4 (భారతశక్తి ప్రతినిధి):

బీసీ వసతి గృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందించిన ఉలెన్ బ్లాంకెట్లు 180 మంది బాలికలకు సోమవారం రాత్రి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలికాలం నేపథ్యంలో బిసి వసతి గృహల్లో ఉంటున్న విద్యార్థులు ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో బీసీ వసతి గృహాలకు 1950 ఉలెన్ బ్లాంకెట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందించారని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆయాచోట్ల ఉన్న బీసీ వసతి గృహాల్లో సంక్షేమ అధికారులు విద్యార్థులకు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో బ్లాంకెట్లను పంపిణీ చేశామని తెలిపారు. వసతిగృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నామని విద్యార్థులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహాల పై ప్రత్యేక దృష్టి పెట్టారని అత్యుత్తమ విద్య బోధనతో పాటు రుచికరమైన భోజనం అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతోపాటు వసతిగృహ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నారని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వసతి గృహాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ ప్రకాష్ విద్యార్థులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే వసతిగృహ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యా బోధనతో పాటు భోజనము ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ బాలికల కళాశాల వసతిగృహ సంక్షేమ అధికారి రజితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి : భైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 4 (భారత శక్తి): భైంసా పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు సకాలంలో తమ బిల్లులను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

ఆయన వెల్లడించిన ప్రకారం, ఆర్థిక సంవత్సరం 2025-26 త్వరలో ముగియనుండటంతో, పట్టణ ప్రజలు తమ గృహ మరియు వాణిజ్య సముదాయాల ఇంటి పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ప్రకటనల పన్నులు వంటి అన్ని బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరారు.

కమిషనర్ తెలిపారు. సంబంధిత ఏరియా బిల్ కలెక్టర్ వద్ద నేరుగా చెల్లించి రసీదు పొందవచ్చు. అదేవిధంగా emunicipal.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా నంబర్ ఉపయోగించి ఆన్‌లైన్‌లో ఇంటి పన్నులు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

"ప్రతి పౌరుడు సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి తోడ్పడాలి" అని కమిషనర్ రాజేష్ కుమార్ పట్టణ ప్రజలను కోరారు.

# భైంసా మండల నూతన ఎంపీడీవో నీరజ్ కుమార్‌కు ఘన సన్మానం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 4 (భారత శక్తి): భైంసా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా బాధ్యతలు స్వీకరించిన నీరజ్ కుమార్ ని, ఎంపీఓ చంద్రశేఖర్ తో కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్గం మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ గజానంద్, వాలేగాం మాజీ ఎంపీటీసీ మాణిక్రావు, లింగా మాజీ సర్పంచ్ దుప్పె గణేష్, మాటేగా మాజీ సర్పంచ్ మధు, హంపోలి మాజీ సర్పంచ్ ప్రసాద్, కుంసర మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు, కొత్త ఎంపీడీవో నీరజ్ కుమార్ గారి నేతృత్వంలో మండల అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి, సకాలంలో పథకాలను అమలు చేయాలని కోరారు.

# దేవన్ పల్లి వినాయక నగర్ లో భారీ చోరీ

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 04: మంగళవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి వినాయక్ నగర్ లో తాళం వేసిన ఇంటిలో భారీ చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. మెడికల్ కాలేజీ సమీపంలో వినాయక్ నగర్ కాలనీలో నివాసం ఉండే చంద్రమోహన్ రెడ్డి ఇంట్లో ఏకంగా సుమారు 6.5 తులాల బంగారం, 2.5 కిలోల వెండి ఆభరణాలు, దాదాపు రూ.2.5 లక్షల నగదు దొంగలు అపహరించారు. చుట్టాల ఇంటికి రెండు రోజుల క్రితం చంద్రమోహన్ తన కుటుంబ సభ్యులతో వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బెడ్ రూంలో ఉన్న బీరువా తాళం పగులగొట్టి మంచంపై వస్తువులు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించి, దొంగలు పడ్డారన్న విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దేవునిపల్లి ఎస్సై భువనేశ్వర్ ఘటనాస్థలికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. దొంగలను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు, వివరాలు సేకరిస్తున్నారు.

# నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా జిల్లాలో ఉన్న దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

## –భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు
## –జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 4 (భారత శక్తి): జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు విచ్చేసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ప్రధానంగా బాసర సరస్వతి దేవి ఆలయం, తానూర్ లోని విఠలేశ్వర స్వామి ఆలయం, కదిలి పాపహరేశ్వర ఆలయం, నిర్మల్ పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయం, దేవర కోట దేవస్థానం, వెంకటాపూర్ లోని మహాదేవ ఆలయం, శివకోటి మందిరాలు వంటి ప్రధాన దేవాలయాలలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ ఆలయాలకు వెయ్యికి పైగా భక్తులు విచ్చేస్తారని, అందువల్ల పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పార్కింగ్ సదుపాయాలు, మహిళల భద్రతకు ప్రత్యేక సిబ్బంది, సీసీ కెమెరా పర్యవేక్షణ, పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలియ జేయడం జరిగింది.

# నిర్మల్ ఎక్సైజ్ శాఖలో పట్టుబడిన వాహనాల బహిరంగ వేలం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 4 (భారత శక్తి): డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్, ఆదిలాబాద్ గారి ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి ఎం.డి. రజాక్ నిర్మల్ సమక్షంలో ఈ నెల 6వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ఎక్సైజ్ స్టేషన్, నిర్మల్‌లో పట్టుబడిన వాహనాల బహిరంగ వేలం నిర్వహించబడనుంది.

వివిధ ఎక్సైజ్ కేసులలో స్వాధీనం చేసుకున్న మొత్తం 25 వాహనాలను ఈ వేలంలో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు నిర్దేశిత డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# సిపిఐ శత జయంతి ఉత్సవాల బహిరంగసభను జయప్రదం చేయండి: జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి




భారత శక్తి, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 04: డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు బహిరంగ సభకు కార్యకర్తలు, పార్టీ విధేయులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు పేరబోయిన పెంటయ్య అధ్యక్షతన జరిగిన యాదగిరిగుట్ట మండల సిపిఐ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలబడి పోరాటం చేసిందని గుర్తు చేశారు. అదేవిధంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని, 4వేల మంది కమ్యూనిస్టుల బలిదానంతో 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీదని తెలిపారు. ఈ దేశంలో ఎదుర్కొంటున్న కార్మిక కర్షక విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాటాలు చేస్తున్నదని అయన అన్నారు. సిపిఐ (100 సంవత్సరాల) శతజయంతి ఉత్సవాల ముగింపు బహిరంగ సభను డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహిస్తున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సభకు పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశ%శీ%లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, కొల్లూరు రాజయ్య, ఎండి ఇమ్రాన్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మున్సిపల్ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ సహాయ కార్యదర్శి పేరబొయిన బంగారి, గోరేటి రాములు, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి ఆరే పుష్ప, గీత పని వాళ్ళ సంఘం మండల అధ్యక్షుడు గుండు వెంకటేష్, మద్దూరు భాగ్యమ్మ, నాదగాని కిష్టమ్మ, నేరట లక్ష్మి, గడ్డం యాదమ్మ, బోదాస్ స్వామి, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం అమలులో పాఠశాలల పాత్ర కీలకం: సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్



కరీంనగర్, నవంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించే పోక్సో, ఇతర కీలక చట్టాల గురించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కే. వెంకటేష్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై దిశానిర్దేశం చేశారు. మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయ సహకారంతో ఫోక్సో, ఇతర చట్టాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత, భరోసా కల్పించాల్సిన నైతిక, చట్టపరమైన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టాల అమలు తీరుపై ప్రధానోపాధ్యాయులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన జడ్జి, పిల్లల రక్షణకు సంబంధించిన ప్రతి అంశంలోనూ పాఠశాలలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఉద్ఘాటించారు. లైంగిక వేధింపుల ఫిర్యాదులు వచ్చినప్పుడు పాటించాల్సిన విధివిధానాలు, బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందించే ప్రక్రియ, ఫిర్యాదుల గోప్యతను కాపాడటం వంటి కీలక అంశాలపై ఆయన సమగ్రంగా అవగాహన కల్పించారు. అంతేకాకుండా, జువైనల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం–2015 గురించి ప్రస్తావించి, చట్టంతో సంఘర్షణకు గురైన పిల్లల (నేరాలు చేసిన పిల్లలు) విచారణలో జువైనల్ జస్టిస్ బోర్డు పాత్ర చాలా ముఖ్యమైనదని తెలిపారు. పోక్సో కేసులలో నేరానికి పాల్పడిన వ్యక్తి 18 ఏళ్లలోపు వారైతే, వారిని పిల్లల స్నేహపూర్వక వాతావరణంలో విచారించే విషయంలో పాఠశాలలు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న నేరాల దృష్ట్యా, సైబర్ క్రైమ్ నియంత్రణలో పాఠశాలల బాధ్యతను కూడా జడ్జి వెంకటేష్ ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. విద్యార్థులకు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్‌ల వినియోగంలో ఎదురయ్యే సైబర్ బెదిరింపులు, లైంగిక వేధింపులు, నకిలీ ప్రొఫైల్ మోసాల వంటి వాటిపై క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు అపరిచితులతో పంచుకోకుండా ఉండేలా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలోనూ పిల్లలు ఫిర్యాదు చేయడానికి వీలుగా సరళమైన, భయం లేని వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు ఎలాంటి న్యాయ సలహా లేదా సహాయం అవసరమైనా టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను ఉపయోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికర సంస్థను సంప్రదిస్తే ఉచిత న్యాయ సహాయం అందించడానికి తమ సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని జడ్జి వెంకటేష్ తెలిపారు. బాల్య రక్షణ చర్యల్లో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు మరింత చురుకైన పాత్ర పోషించి, పిల్లలకు రక్షణ కవచంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాలు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య, లీగల్ ఎయిడ్ డిప్యూటీ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్ తణుకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు ఏ. కిరణ్ కుమార్, డీసీఇబి సెక్రెటరీ భగవంతయ్య, ప్లానింగ్ కోఆర్డినేటర్‌మీలుకూరి శ్రీనివాస్, క్వాలిటీ కోఆర్డినేటర్‌కర్ర అశోక్ రెడ్డి, జి.ఇ.సి.ఓ కృపరాణి,కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఆంజనేయులు, డి.యస్.ఓ జయపాల్ రెడ్డి, పలు సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక అభివృద్ధి ద్వారా మహిళ సాధికారిత సాధ్యం: సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ. నాగరాజ్



భూపాలపల్లి (భారత శక్తి) అక్టోబర్ 04: మహిళలు చట్టాలను ఉపయోగించుకొని ఎదగాలని, రక్షణ పొందాలని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ. నాగరాజ్ గారు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ప్రభుత్వ డిగ్రీ డ పీజీ కళాశాల మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహిళా సాధికారత అనే అంశం పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి గారు మాట్లాడుతూ రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన చట్టాలను దుర్వినియాగం చేయాలనీ చూస్తే పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, కోర్టులు మరియు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగవలసి వస్తుందని తెలిపారు. జీవులన్నింటిలోకెల్లా మనుషులే తెలివైనవారని అయినప్పటికీ క్షణికావేశాలతో జీవితాలను ముగిస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ తమ కుటుంబాలను చక్కగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు. స్త్రీ తనకు తనే బలం అని మనో ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 9 రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తిచేసిన పదిహేను మంది మహిళలకు ఉచిత కుట్టు మిషిన్, శిక్షణ సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి. అఖిల గారు, కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు, సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవి రాజ్, సమన్వయ కర్త రాజకుమార్, గీతాంజలి, ట్రైనర్ శ్రీలత, 15 గ్రామాల నుంచి మహిళలు పాల్గొన్నారు.

# చిన్నారితో అసభ్య ప్రవర్తన.. హైదరాబాద్‌లో డ్యాన్స్ మాస్టర్ అరెస్టు

కంటోన్మెంట్ (హైదరాబాద్), నవంబర్ 04 (భారత శక్తి): నగరంలోని బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓల్డ్ బోయిన్‌పల్లిలో సుబ్బు డాన్స్ స్టూడియో నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ నాలుగేళ్ల చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడు. గత రెండు నెలలుగా తన వద్ద డ్యాన్స్




నేర్చుకునేందుకు వస్తున్న బాలిక పట్ల స్టూడియోలో ఎవరూ లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా డ్యాన్స్ స్కూల్‌కు వెళ్లనని మారాం చేస్తుండటంతో.. చిన్నారిని తల్లిదండ్రులు ప్రశ్నించగా అసలు విషయం బయటకువచ్చింది. జ్ఞానేశ్వర్.. స్టూడియోలో చిన్నారిపై లైంగిక వేధింపులకు గురి చేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి.. నిందితుడిని అరెస్టు చేసినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. జ్ఞానేశ్వర్‌ను రిమాండ్‌కు తరలించడంతోపాటు స్టూడియోను సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పాఠశాలలోనే చిన్నారులకు మంచి, చెడు స్పర్శలపై అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి డ్యాన్స్ స్టూడియోలకు పంపే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.



## స్టే సేఫ్ చొరవ...
## పీజీ మహిళా హాస్టల్లో సమగ్ర ఆడిట్

రాచకొండ, నవంబర్ 04 (భారత శక్తి): రాచకొండ మహిళా భద్రతా విభాగం, షీ టీమ్ బృందాలు, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ( రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్) సమన్వయంతో, చైర్మన్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. సుధీర్ బాబు ఐపీఎస్ నాయకత్వం, మార్గదర్శకత్వంలో, 'స్టే సేఫ్' చొరవ కింద సరూర్‌నగర్ ప్రాంతంలోని పీజీ బాలికల హాస్టళ్లలో సమగ్ర ఆడిట్ నిర్వహించాయి. ఈ సౌకర్యాలలో నివసించే మహిళల భద్రతను నిర్ధారించడానికి ఈ సమగ్ర వ్యాయామం చేపట్టబడింది. ఆహార పరిశుభ్రత, శిక్షణ పొందిన వాచ్‌మెన్ ఉనికి, అగ్నిమాపక భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం, సీసీటీవీ కెమెరాల పని పరిస్థితి, క్రియాత్మక ప్రథమ చికిత్స కిట్ లభ్యత వంటి అన్ని కీలకమైన భద్రత మరియు కార్యాచరణ పారామితులను బృందాలు నిశితంగా తనిఖీ చేశాయి. మహిళలకు సురక్షితమైన, భద్రమైన వాతావరణాన్ని సృష్టించడంలో కౌన్సిల్ నిబద్ధతను ఈ చురుకైన చర్య పునరుద్ఘాటిస్తుంది.

# తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై
## అధ్యయనానికి కమిటీ ఏర్పాటు


హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి):: తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్ ఛైర్మన్‌గా, ప్రొఫెసర్ కోదండరాం, కంచ ఐలయ్య, ఆర్థిక, విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమశాఖల కార్యదర్శులు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌తో పాటు ఉన్నత విద్యాసంస్థల నుంచి ముగ్గురు ప్రతినిధులను కమిటీలో సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.




ఫీజు రీయింబర్స్ మెంట్ పాలసీపై కమిటీ.. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను కమిటీ పరిశీలించనుంది. 3 నెలల్లో కమిటీ నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. విద్యా సంస్థలు పేర్కొన్న సూచనలపై కూడా కమిటీ అధ్యయనం చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. గత నెల 28న ఇచ్చిన జీవోను ప్రభుత్వం తాజాగా బయటపెట్టింది.

# బాధితులకు రూ.కోటి పరిహారం ఎప్పుడు చెల్లిస్తారు?

**: తెలంగాణ హైకోర్టు**



హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ కంపెనీ ఎండీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మృతులు, బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లింపులో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం రెండు వారాలకు వాయిదా వేసింది. సిగాచీ పరిశ్రమలో పేలుళ్ల ఘటనపై కలపాల బాబూరావు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున వసుధా నాగరాజు వాదనలు వినిపించారు. పేలుడు ఘటనలో 54 మంది మృతి చెందారని, ప్రమాదం జరిగి నాలుగు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. బాధితులకు ఇస్తామన్న రూ.కోటి పరిహారం కూడా ఇవ్వలేదని, ఎన్నో ఉల్లంఘనలు జరిగినట్టు దర్యాప్తులో తేలిందని వివరించారు. నిపుణుల కమిటీ నివేదికను విశ్లేషిస్తున్నామని అదనపు అడ్వొకేట్ జనర్ రజనీకాంత్ తెలిపారు. "192 మంది ప్రత్యక్ష సాక్షుల నుంచి పోలీసులు వాంగ్మూలం సేకరించారు. సిగాచీ కంపెనీకి చెందిన వైస్ ప్రెసిడెంట్ సైతం ప్రమాదంలో చనిపోయారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా పోలీసులు చర్యలు తీసుకోనున్నారు" అని కోర్టుకు తెలిపారు. బాధితులకు రూ.కోటి పరిహారం ఎప్పుడు చెల్లిస్తారని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు చెల్లించామని, కంపెనీ నుంచి మిగతా డబ్బులు వచ్చేలా చూస్తున్నామని ఏఏజీ వివరణ ఇచ్చారు. రెండు వారాల్లో సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఏఏజీని హైకోర్టు ఆదేశించింది.




## మాస్టర్స్ అకాడమీలో ర్యాగింగ్...
# కాలేజీ ఫర్నిచర్ ధ్వంసం

*** కర్మన్ ఘాట్ లో ఘటన**

ఎల్బీనగర్, నవంబర్ 04 (భారత శక్తి): విద్యార్థిపై మరికొంతమంది విద్యార్థులు దాడి చేసారు. కర్మన్ ఘాట్ లోని మాస్టర్స్ అకాడమీలో సోమవారం రాత్రి ఘటన జరిగింది. ఎల్బీనగర్ బ్రాంచ్ 58486 కోడ్ నంబర్ పేరిట కర్మన్ ఘాట్ లో సైతం కాలేజీ రన్ చేస్తున్నారు. సీనియర్ ఎంపీసికి చెందిన 11 మంది విద్యార్థులు జూనియర్ ఎంపీసి విద్యార్థి సిద్దార్థపై దాడి చేసారు. విషయం తెలుసుకున్న తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన చేసారు. విద్యార్థి సంఘాల నాయకులు మహేష్, బబ్లుగౌడ్ మరికొంతమంది కళాశాలకు చేరుకొని ఆందోళన చేపట్టి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. మీ కళాశాల గుర్తింపుపత్రం, విద్యార్థుల ఫీజులు ఏవిధంగా ఎక్కడినుండి కడుతున్నారని ప్రశ్నించారు. డైరెక్టర్ అనిల్ రెడ్డి ఇద్దరు విద్యార్థులను కళాశాల నుండి తొలగించినట్లు తెలిపారు.

# చేవెళ్ల ఘటనను సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర మానవహక్కుల కమిషన్ స్పందించింది. ఈ ఘటనను సుమోటోగా తీసుకున్న కమిషన్.. డిసెంబర్ 15 లోపు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ మేరకు రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు ఇచ్చింది. జాతీయరహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలను నివేదిక పంపాలని ఆదేశించింది. సోమవారం ఉదయం మీర్జాగూడ గేటు వద్ద ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీ కొన్న ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోగా 24 మందికి గాయాలైన సంగతి తెలిసిందే.





*** రియల్ ఎస్టేట్ దాహం వల్లే ప్రమాదం: విశ్వేశ్వర్‌రెడ్డి**

చేవెళ్లలో బస్సు ప్రమాద ఘటనకు డ్రైవర్ల పొరపాటే కాదు.. చాలా మంది కారణమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం చాలా ఘోరమన్నారు. " 2016లో బీజాపూర్ జాతీయ రహదారి ప్రకటించారు. వంపులు లేకుండా చేయాలని నితిన్ గడ్కరీకి లేఖ రాశాను. రియల్‌ఎస్టేట్ కోసం ఐదేళ్లపాటు గత భారత రాష్ట్రసమితి ప్రభుత్వం భూ సేకరణ చేయలేదు. 2022లో భూసేకరణ ప్రారంభించినా.. వంపుల మార్గంలోనే ఆ ప్రక్రియ పూర్తి చేసింది. రియల్ ఎస్టేట్ దాహం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి వందశాతం అప్పటి భారత రాష్ట్రసమితి ప్రభుత్వమే కారణం" అని విమర్శించారు.

**ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని సుష్మ థియేటర్ నుండి మన్సూరాబాద్ వెళ్లే ప్రధాన రహదారిలో సహారా ఎస్టేట్ రెండవ గేట్ దగ్గర మూడు గంటల నుంచి మంచినీళ్లు లీకై ప్రజలు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోని సిబ్బంది. ఇక్కడ లైన్మెన్, జలమండలి సిబ్బంది పట్టించుకోకపోవడంతో రోడ్ల పాలవుతున్న మంచినీళ్లు. వాహనదారులకు చాలా ఇబ్బంది అవుతుందని, వెంటనే జలమండలిలో ఎవరైతే ఇక్కడ పని చేస్తున్న అధికారి ఉన్నారో వారి పైన చర్యలు తీసుకోగలరని ప్రజానీకం కోరుతున్నారు.**

**ఎల్బీనగర్, నవంబర్ 04 (భారత శక్తి ):**



# ప్రజా ఆశలు, అభిలాషలు నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్



హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా యూసుఫ్‌గూడా, మధురానగర్, మూసాపేట్ ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా స్థానిక పండ్ల వ్యాపారులతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకున్నారు. జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, న్యాయం, సమానత్వం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ప్రజా ఆశలు, అభిలాషలు నెరవేర్చగల ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని చెప్పారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, వాకిటి శ్రీహరి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాగా, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయం సాధించేందుకు అధికార కాంగ్రెస్ బహుముఖ వ్యూహాలతో ముందుకెళ్తున్నది. నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో ఉన్న బీసీల ఓటు బ్యాంకును కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరుగనుంది.

# నవంబర్ 6 నుంచి ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను విచారించనున్న స్పీకర్

హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి): బీఆర్ఎస్ దాఖలు చేసిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి రెండో దశ విచారణను నిర్వహించనున్నారు. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కింద నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ చేపట్టనున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్ (జగిత్యాల), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి) లను అనర్హులుగా ప్రకటించాలన్న పిటిషన్లపై విచారణ జరగనుంది. స్పీకర్ ఇరువైపుల వాదనలు వింటారు. తొలుత పిటిషనర్లు, ఆ తర్వాత ప్రతివాదులను క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. రోజుకు ఇద్దరు చొప్పున విచారణ జరగనుంది. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కెమెరాల సమక్షంలో విచారణ కొనసాగుతుంది. మొదటి దఫా విచారణ సెప్టెంబర్ 29, అక్టోబర్ 1, అక్టోబర్ 24 తేదీల్లో జరిగింది. ప్రకాశ గౌడ్, కాలే యాదయ్య, గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను విచారించారు. తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో అనర్హత పిటిషన్లను విచారించడం ఇదే మొదటిసారి.




## చేవెళ్ల బస్సు ప్రమాదం..
## సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి): రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద కంకర లోడుతో వస్తున్న టిప్పర్... బస్సును ఢీకొనడంతో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, డిసెంబర్ 15వ తేదీలోపు సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశించింది. ఈ మేరకు రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలను సైతం నివేదిక పంపాలని ఆదేశించింది. ప్రమాద సమయంలో ట్రక్కులోని కంకర బస్సులోని ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక వారు మృతి చెందారు.

## యువతకు గుడ్‌న్యూస్.. తెలంగాణలో ఈ నెల
## ఈ నెల 10 నుంచి 'అగ్నివీర్' రిక్రూట్‌మెంట్ ర్యాలీ

హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి): తెలంగాణ యువతకు ఇండియన్ ఆర్మీ గుడ్‌న్యూస్ చెప్పింది. భారత సైన్యంలో చేరేందుకు తెలంగాణలో 'అగ్నివీర్' రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ అగ్నివీర్ల నియామక ర్యాలీ ఈ నెల 10 నుంచి 22 వరకు హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనుందని ఆర్మీ రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. చెన్నై జోన్ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ సమన్వయం, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ ర్యాలీ చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల అభ్యర్థులు ఈ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనే అవకాశం కల్పించారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, ట్రేడ్స్‌మెన్ తదితర పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. దీనికి పదో తరగతి అర్హత ఉండాలని సూచించారు. అభ్యర్థులు తమకు జారీ చేసిన అడ్మిట్ కార్డుతో పాటు అవసరమైన అన్ని డాక్యుమెంట్లను తీసుకురావాలని బోర్డు సూచించింది. సంబంధిత నోటిఫికేషన్ ఇప్పటికే మార్చి 12 విడుదలై www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు బోర్డు తెలిపింది. నియామక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని బోర్డు అధికారులు తెలిపారు. నియామక సంబంధిత వివరాల కోసం అభ్యర్థులు సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయాన్ని టెలిఫోన్ నంబర్లు 04027740059, 27740205లకు సంప్రదించవచ్చని సూచించారు.

## మరింత దిగొచ్చిన బంగారం ధరలు



హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి): బంగారం ధరలు మంగళవారం భారీగా తగ్గుముఖం పట్టాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా అమెరికా డాలర్ బలపడటం వంటి పరిణామాలు పసిడి ధరలపై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో పాటు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు బలహీనపడటం కూడా బంగారం పతనానికి దారితీసింది. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (IBJA) వెల్లడించిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం 12:30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,19,916గా నమోదైంది. మరోవైపు, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (MCX)లో డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ.836 (0.69 శాతం) తగ్గి 10 గ్రాములకు రూ.1,20,573 వద్ద ట్రేడ్ అయింది. ఇదే సమయంలో డాలర్ ఇండెక్స్ 0.08 శాతం పెరిగి 99.95 వద్ద స్థిరంగా కొనసాగింది. బలమైన డాలర్, అమెరికా చైనా మధ్య తగ్గుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, అమెరికాలో వడ్డీ రేట్ల కోతకు అవకాశాలు తగ్గడం వంటి అంశాలు బంగారం ఆకర్షణను దెబ్బతీశాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనలిస్ట్ మానవ్ మోదీ మాట్లాడుతూ, "డాలర్ మూడు నెలల గరిష్ఠ స్థాయికి చేరడంతో బంగారం ధర ఔన్సుకు 4,000 డాలర్ల వద్ద కదలాడుతోంది. అమెరికా ఫెడరల్ ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా కీలక ఆర్థిక గణాంకాలు అందుబాటులో లేకపోవడంతో, డిసెంబర్ పాలసీ సమావేశం ముందు ఫెడ్ అధికారుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి" అని వివరించారు. మరోవైపు, ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం వినియోగదారు అయిన చైనా, కొన్ని గోల్డ్ రిటైలర్లకు చాలాకాలంగా ఇస్తున్న పన్ను మినహాయింపు విధానాన్ని రద్దు చేసింది. ఇది అక్కడి బంగారం కొనుగోళ్ల జోరుకు కళ్లెం వేసే అవకాశం ఉంది. అయితే, వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (WGC) తాజా నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు 2025 మూడో త్రైమాసికంలో బంగారం కొనుగోళ్లను త్రైమాసిక ప్రాతిపదికన 28 శాతం పెంచాయి. "నవంబర్ ఆరంభంలో బలహీనపడిన రూపాయి, కామెక్స్‌లో బంగారం 4,010 డాలర్ల పైన ఉండటం వంటివి పసిడికి మద్దతునిచ్చాయి. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా కీలక డేటా విడుదల కానందున, ఇన్వెస్టర్లు ఈ వారం వెలువడనున్న మాన్యుఫ్యాక్చరింగ్, నాన్ మాన్యుఫ్యాక్చరింగ్ పీఎంఐ గణాంకాల కోసం ఎదురుచూస్తున్నారు" అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది తెలిపారు. అమెరికా చైనా, అమెరికా భారత్ వాణిజ్య చర్చల్లో చోటుచేసుకునే పరిణామాలు బంగారం ధరల్లో తీవ్ర ఒడుదొడుకులకు కారణమవుతాయని, ధరలు రూ.1,18,000 నుంచి రూ.1,24,000 మధ్య కదలాడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి): అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

*** ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్**

**జనరల్ బృందం భేటీ**

జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ బృందం కూడా ముఖ్యమంత్రితో సమావేశమైంది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపింది. డ్యూయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. దీని ద్వారా రానున్న రెండేళ్లలో సుమారు వెయ్యి మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించింది. పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడానికి జర్మనీ సహకారం అవసరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాష బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ, జర్మనీ భాగస్వామ్యం మరింత బలపడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్స్ రంగాల్లో జర్మనీ కంపెనీలను పెట్టుబడులు పెట్టమని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

## లండన్‌లో చంద్రబాబుతో భారత హైకమిషనర్ భేటీ

అమరావతి, నవంబర్ 04 (భారత శక్తి): లండన్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూకేలో భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి సమావేశమయ్యారు. ఈ భేటీలో ఏపీ, యూకేల మధ్య విద్యా సంబంధాలను బలోపేతం చేయడంపై వీరు ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించే దిశగా ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఏపీతో యూకేలోని పలు ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు కలిసి పనిచేసే విషయంపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ముఖ్యంగా నాలుగు కీలక అంశాల్లో భాగస్వామ్యం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై వీరి మధ్య సంభాషణ జరిగింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జాయింట్ వెంచర్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యా రంగంలో కొత్త అవకాశాలు సృష్టించడంపై దృష్టి సారించారు. అలాగే, ఏపీ, యూకే వర్సిటీల మధ్య విద్యార్థుల మార్పిడి (స్టూడెంట్ ఎక్స్ఛేంజ్) కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా ఇరు ప్రాంతాల విద్యార్థులు విజ్ఞానాన్ని, సాంస్కృతిక అంశాలను పరస్పరం పంచుకునేలా చూడాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాల ద్వారా ఏపీ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య, పరిశోధన అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ భేటీ ఏపీ, యూకే మధ్య విద్యా సంబంధాల్లో ఒక కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

## మంత్రి అజారుద్దీన్ కు
## రెండు కీలక శాఖల కేటాయింపు

హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి): ఇటీవల తెలంగాణ మంత్రిగా నియమితులైన భారత మాజీ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో శాఖలను కేటాయించారు. ఆయనకు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. క్రికెటర్‌గా దేశవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన అజారుద్దీన్, రాజకీయాల్లోకి ప్రవేశించి గతంలో ఎంపీగా కూడా పనిచేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర మంత్రిగా కొత్త బాధ్యతలను స్వీకరించబోతున్నారు. ఆయనకు మైనార్టీ సంక్షేమ శాఖను కేటాయించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖను కూడా ఆయన పర్యవేక్షించనున్నారు.

## దశ తిరిగింది... భారత మహిళా
## క్రికెటర్లతో ఒప్పందాలకు క్యూ కడుతున్న కంపెనీలు!

ఢిల్లీ, నవంబర్ 04 (భారత శక్తి): ప్రపంచకప్ వేదికపై భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ఆదివారం దక్షిణాఫ్రికాపై అద్భుత విజయం సాధించి తొలిసారి విశ్వవిజేతగా నిలిచిన టీమిండియా క్రీడాకారిణుల బ్రాండ్ విలువ ఆకాశమే హద్దుగా మారింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ విజయం, పాత గాయాలను మాన్పి, వారికి సరికొత్త అవకాశాల ద్వారాలు తెరిచింది. ఈ గెలుపు తర్వాత భారత మహిళా క్రికెటర్ల బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ఫీజులు ఇప్పటికే 25 శాతం నుంచి 100 శాతం వరకు పెరిగినట్లు ప్రాథమిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఎకనామిక్ టైమ్స్ కథనం ప్రకారం జెమీమా రోడ్రిగ్స్, స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ, షఫాలీ వర్మ వంటి క్రీడాకారిణుల సోషల్ మీడియా ఖాతాలకు ఫాలోవర్లు వెల్లువెత్తారు. కొందరి ఫాలోవర్ల సంఖ్య రెట్టింపు నుంచి మూడు రెట్లు పెరిగింది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ఒప్పందాల కోసం విచారణలు అపూర్వమైన రీతిలో పెరిగాయి. "విజయం సాధించిన ఉదయం నుంచే బ్రాండ్ల నుంచి విపరీతమైన స్పందన వస్తోంది. కేవలం కొత్త ఒప్పందాలకే కాకుండా, పాత ఒప్పందాలను పునరుద్ధరించుకోవడానికి కూడా కంపెనీలు ముందుకొస్తున్నాయి. ఫీజులను 2530 శాతం పెంచాలని కోరుతున్నాయి" అని బేస్‌లైన్ వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ తుహిన్ మిశ్రా తెలిపారు. ముఖ్యంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్‌లో 127 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ఫైనల్‌కు చేర్చిన జెమీమా రోడ్రిగ్స్ బ్రాండ్ విలువ ఏకంగా 100% పెరిగింది. "ఆస్ట్రేలియాతో మ్యాచ్ ముగిసిన వెంటనే మాకు వినతుల వెల్లువ మొదలైంది. ప్రస్తుతం 1012 కేటగిరీలకు చెందిన బ్రాండ్లతో చర్చలు జరుపుతున్నాం" అని జెమీమా వ్యవహారాలు చూస్తున్న జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ కరణ్ యాదవ్ వివరించారు. నివేదిక ప్రకారం, జెమీమా ప్రస్తుతం ఒక్కో బ్రాండ్ ఒప్పందానికి రూ. 75 లక్షల నుంచి రూ. 1.5 కోట్ల వరకు డిమాండ్ చేస్తోంది. దేశంలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న స్మృతి మంధాన ఇప్పటికే హెచ్‌యూఎల్, రెక్సోనా, నైక్, హ్యుందాయ్, ఎస్‌బీఐ, గల్ఫ్ ఆయిల్ సహా 16 బ్రాండ్లకు ప్రచారకర్తగా ఉంది. ఆమె ఒక్కో బ్రాండ్‌కు రూ. 1.5 కోట్ల నుంచి రూ. 2 కోట్లు ఆర్జిస్తోంది. మరోవైపు, హిందుస్థాన్ యూనిలీవర్ (హెచ్‌యూఎల్) ఫైనల్ ఫలితం రాకముందే సర్ఫ్ ఎక్సెల్ 'దాగ్ అచ్ఛే హై' ప్రచారంలో భాగంగా పూర్తి పేజీ ప్రకటనను సిద్ధం చేసింది. ఈ విజయం తర్వాత స్విగ్గీ, ప్యూమా, పెప్సీ వంటి అనేక పెద్ద బ్రాండ్లు సోషల్ మీడియాలో భారత జట్టుకు అభినందనలు తెలుపుతూ పోస్టులు పెట్టాయి. ఈ గెలుపు భారత మహిళా క్రికెటర్లకు ఎంతోకాలంగా రావాల్సిన గౌరవాన్ని, గుర్తింపును తెచ్చిపెట్టింది. అయితే, ప్రస్తుతం లభిస్తున్న ఈ ఆదరణను భవిష్యత్తులోనూ నిలబెట్టుకోవడం వారి ముందున్న అసలైన సవాల్.



## క్యాబాతో సంబంధాలు పెంపొందించుకునేందుకు మేం సిద్ధం: శ్రీధర్ బాబు

హైదరాబాద్: నవంబర్ 04 (భారత శక్తి): హైదరాబాద్‌ను గ్లోబల్ ఫైనాన్షియల్ టెక్నాలజీ(ఫిన్ టెక్)కి అత్యంత కీలకమైన గ్లోబల్ కమాండ్ సెంటర్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. మంగళవారం రాయదుర్గంలో అంతర్జాతీయ దిగ్గజ ఫైనాన్షియల్ మార్కెట్ సంస్థ డాయిష్ బోర్స్ గ్రూప్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పిల్లర్‌గా ఉన్న డాయిష్ బోర్స్ గ్రూప్ హైదరాబాద్‌ను ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ పటిష్టమైన పాలసీలు, స్థిరత్వం, ఇక్కడి టాలెంట్ పూల్‌పై గ్లోబల్ కంపెనీలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ప్రపంచంలోని టాప్ టెన్ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థలలో ఏడు ఇక్కడ నిర్వహిస్తుండటం మనకు గర్వకారణమన్నారు. డాయిష్ బోర్స్ రాకతో హైదరాబాద్ గ్లోబల్ క్యాపిటల్, సంపదకు శక్తినిచ్చే కేంద్రంగా అంతర్జాతీయ యవనికపై మరోసారి నిరూపించుకుందన్నారు. నగరాన్ని కేవలం ఇంక్యుబేషన్ హబ్‌గా మాత్రమే కాకుండా గ్లోబల్ ఆవిష్కరణ పవర్‌హౌస్‌గా మార్చేలా ఒక ప్రత్యేక గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించబోతున్నట్లు వెల్లడించారు. ఈ హబ్ రీసెర్చ్, బ్రేక్‌త్రూ ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడులను ఆకర్షించడంపైనే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇచ్చే వాల్యూను సృష్టించేందుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ జీసీసీ షాంఘై స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి ప్రధాన ఎక్స్ఛేంజీలతో సహా 24 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆస్తులను నిర్వహించే గ్లోబల్ మార్కెట్లకు అత్యున్నత సేవలు అందిస్తుందన్నారు. తొలిదశలో ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇంజినీరింగ్ వంటి డీప్ టెక్నాలజీ రంగాల్లో 1,000 మందికి హై స్కిల్డ్ ఉద్యోగాలు లభిస్తాయన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముఖ్యమా..?
# రైతు సంక్షేమం ముఖ్యమా..?

- రెండు రకాల వాదనలు వినిపిస్తున్న విశ్లేషకులు
- ఒకటి పార్టీల భవిష్యత్తు మరొకటి రైతులకు భరోసా
- ప్రస్తుతం ఈ రెండు ముఖ్యమే అంటున్న మేధావి వర్గం
- రేవంత్ రెడ్డి ముంగిట రెండు పెను సవాళ్లు
- మేధస్సుకు సంబంధించింది జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక
- ప్రజా పాలన లక్షాన్ని నిలబెట్టేది సంక్షేమ కార్యక్రమాలు
- ఇప్పటికే రేవంత్ ప్రభుత్వంపై విరుచుకు పడుతున్న విపక్షాలు
- స్వార్ధ ప్రయోజనాలు తప్ప, రేవంత్ కు ప్రజాప్రయోజాన్లు పట్టమంటూ విమర్శలు
- నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించినప్పడే రాజుకున్న అగ్గి
- రౌడీ షీటర్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న వ్యక్తికి ఎలా మద్దతు ఇస్తారంటూ పలువురి ఫైర్
- రాష్ట్రంలోని ఇతరత్రా సమస్యలను గాలికొదిలేశారన్న వ్యాఖ్యలు
- మరి రేవంత్ ఎలాంటి సమాధానం చెబుతాడో అని ఎదురు చూస్తున్న ప్రజానీకం
- ప్రస్తుత రాష్ట పరిస్థితులపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న కథనం

**తెలంగాణ రాష్ట్రం ఎన్నెన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న రాష్ట్రం.. చరిత్రను తన గర్భంలో దాచుకున్న గొప్ప రాష్ట్రం.. పోరాటాలకు పుట్టినిల్లు.. సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవైన రాష్ట్రం.. అన్ని పార్టీల ప్రభుత్వాలు ఈ గడ్డను పాలించాయి.. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుంచి తెలంగాణ విడివడ్డాక అనేకానేక మార్పులు, మలుపులు చోటుచేసుకున్నాయి.. గతాన్ని ఒకసారి పక్కన బెట్టి ప్రస్తుత పరిస్థితులు ఒకసారి చూద్దాం.. రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.. అలాగే ఎన్నెన్నో విమర్శలు కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది.. అనుభవారాహిత్యంతో రేవంత్ రెడ్డి పరిపాలన సాగుతోందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.. అదేవిధంగా స్వపక్షంలోనే తీవ్రమైన వ్యతిరేకత పొడసూపింది.. చివరకు రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చేస్తారనే వార్తలు కూడా హల్ చల్ చేస్తున్నాయి.. కొంతమంది ఈ విషయాన్ని బహిరంగంగానే ప్రకటించి ప్రకంపనలు సృష్టించారు.. ఇందులో ఎంత వాస్తవం ఉందో అన్నది ఇథమిద్ధంగా విశ్లేషించలేము కానీ, రేవంత్ సర్కార్ మాత్రం గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది అన్నది మాత్రం వాస్తవం.. ఇందులో ఎలాంటి సందేహం లేదు.. అయితే ప్రస్తుతం హైదరాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక వచ్చింది.. కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ కు టికెట్ లభించడం చాలామంది కాంగ్రెస్ నాయకులకు రుచించలేదు.. అయితే ఎవరిమాటా వినని మోనార్క్ అని పేరుతెచ్చుకున్న రేవంత్ రెడ్డి తన పని తాను చేసుకుని పోతున్నాడు.. ఎలాగైనా నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాలి అని కంకణం కట్టుకున్నాడు.. అయితే ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో తుఫాను మూలంగా క్లిష్ట పరిస్థులు నెలకొన్నాయి.. దీంతో సహాయక చర్యలు పట్టించుకోకుండా రేవంత్ కేవలం జూబ్లీహిల్స్ ఎన్నికపై మాత్రమే దృష్టిపెట్టాడు అన్న విమర్శలు ఘాటుగానే వినిపిస్తున్నాయి.. అయితే రేవంత్ వర్గీయులు మాత్రం ఈ ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని, రైతులను ఆదుకునే ముఖ్యమైన కార్యక్రమం కూడా ఉధృతంగా జరుగుతోందని వాదిస్తున్నారు..**


**(స్పెషల్ కరస్పాండెంట్)**
**హైదరాబాద్, నవంబర్ 04 (భారత శక్తి) :**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కూడా ఎంతో ముఖ్యమైనది అని చెప్పవచ్చు.. ఎందుకంటే ఈ ఎన్నిక అన్ని పార్టీలకు ప్రిస్టేజ్ ఇష్యూ గా మారిపోయింది.. నిజానికి ఈ నియోజకవర్గంలో వచ్చే ఫలితం ఖచ్చితంగా మున్సిపల్ తోబాటు రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలపై అత్యంత ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి.. ముఖ్య పార్టీలైన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి లాంటి పార్టీలు ఈ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి అన్ని శక్తులను ఒడ్డుతున్నాయి.. కాగా ఈ నియోజకవర్గంలో మైనారిటీ ఓటర్లు, లోకల్ అభివృద్ధి అంశాలైన రోడ్లు, డ్రైనేజ్, మున్సిపల్ సేవలు మరింత ప్రభావం చూపుతున్నాయి.. ఇవి ఇప్పుడు ప్రాధాన్యతో కూడుకున్న కీలకమైన అంశాలుగా రూపుదిద్దుకున్నాయి..

*** అసలెందుకు ఈ ఎన్నిక ఇంతటి ప్రాధాన్యత సంతరించుకుంది ? :**

హైదరాబాద్ నగర ప్రాంతంలో రాజకీయ పరమైన స్థితిగతులను ఈ నియోజకవర్గం ద్వారా లెక్కగట్టవచ్చు అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.. గ్రేటర్ హైదరాబాదులో ఒక కేంద్రబిందువుగా జూబ్లీహిల్స్ నియోజకవరం నిలిచి ఉంది.. గమ్మత్తు ఏమిటంటే ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ అయితే విజయం సాధిస్తుందో.. అది ఆ పార్టీకి ఒక గుర్తింపు ఇస్తుంది.. తద్వారా 150 స్థానాలకు పైగా వున్న మునిసిపల్, అలాగే స్థానిక ఎన్నికలపై ప్రభావం ఉండే అవకాశం ఉంటుంది.






ఈ ఎన్నిక ద్వారా పార్టీలు తమ శక్తిని పరీక్షించుకుంటున్నాయని చెప్పవచ్చు.. ఎందుకంటే నగర ప్రాంతంలోని ఓటర్ల అవగాహన ఏమిటో స్పష్టంగా తెలిసిపోతుంది కాబట్టి.. ఈ ఎన్నిక ప్రాధాన్యత సంతరించుకుంది.. కాగా ఈ ఎన్నికను అన్ని పార్టీలు ప్రత్యేకంగా చూస్తున్నాయని స్పష్టంగా కనిపిస్తుంది.

*** ఇక రాష్ట్రంలో రైతుల బాగోగులు కూడా ముఖ్యమే.. :**

రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.. రైతులు, వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఒక ప్రముఖ భాగం. కనీసం ఆహార ఉత్పత్తి, గ్రామీణ ఉపాధి, భౌతిక, సామాజిక సంక్షేమం అత్యంత ముఖ్యం.. రైతు బందు లాంటి పథకాలు రైతుల పెట్టుబడులకు, వారి శ్రమను బలోపేతం చేయడానికి రూపొందించబడ్డాయి. తుఫాను లేదా అతిచూడని వాతావరణ పరిస్థితులు వ్యవసాయాన్ని భారీగా ప్రభావితం చేస్తాయి.. ఇది మనం చూస్తూనే ఉన్నాం.. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతులకి ప్రత్యేకంగా దృష్టి పెట్టడం అవసరం.

*** రాష్ట్రంలో ఇప్పటి పరిస్థితి ఏంటి?**

ఇటీవల వచ్చిన మొంతా తుఫాను కారణంగా రాష్ట్రంలో సుమారు 4,47,864 ఏకరాలకు పైగా పంటలు నష్టపోయాయి. ప్రభుత్వం ప్రతి ఏకరాకు రూ.10,000 పరిహారం ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తోంది. ఇలా చూస్తే.. రైతుల బాగోగులు, వారి పెట్టుబడులు, పంటలకు రక్షణ ఇవి రాష్ట్రానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. ఖచ్చితంగా రైతులను ఆదుకోవడం అనేది అత్యంత ముఖ్యమైన అంశం..

*** తుఫాని సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోంది?**

తుఫాను కారణంగా వచ్చిన వర్షాలు, వరదలు, పంటల నష్టం, వృద్ధి చెందిన ప్రమాదాలపై ప్రభుత్వం యథాశక్తిగా స్పందిస్తోంది. ఉదాహరణకు.. సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంలో ఖచ్చితంగా, నిబద్ధతతో చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.. పంట నష్టం తీవ్రంగా జరిగిన జిల్లాలపై సర్వేలు జరిపారు.. దాని ఆధారంగా పరిహారాలు కూడా ప్రకటించబడ్డాయి.

మరీ ముఖ్యంగా.. పంట నష్టం: 10,000 రూ/ ఎకరానికి పరిహారం ప్రకటించబడింది. ఇక వరి నిల్వలు వర్షాలకు, వరదలకు గురయినప్పుడు ఉంటే వేరుగా చర్యలు తీసుకోవడానికి సమాయాత్తం అవుతున్నారు.. గోడౌన్‌కు తరలింపు, మిల్‌లలో నిల్వ చేయడం మొదలైనవి చేస్తున్నారు.. వరద బాధితులకు తగిన సహాయం అందిస్తున్నారు..

రైతులు తమ నష్టం నమోదు చేయించుకోవాలి.. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు సమాచారం ఇచ్చారు. పంటల నిల్వ , నీటిమోవు పరిస్థితుల మీద ప్రత్యేక శ్రద్ధ అవసరం అవుతుంది.. భవిష్యత్ లో వచ్చే తుఫానుల వలన ఇంకా నష్టం జరుగకుండా ఉండటానికి చర్యలు చేపట్టారు..



అయితే ప్రజలందరూ ప్రభుత్వ పథకాల పరిధి తెలుసుకోవడం, అదనపు సాయం కోసం దరఖాస్తు చేయడం కూడా ఎంతో ముఖ్యం. ప్రజలకు ఉన్నత స్థాయి సమాచారం, మూల్యాంకనలు ప్రభుత్వ ద్వారా త్వరగా పొందడం ద్వారా నష్టం తగ్గించుకోవచ్చని ముఖ్యమంత్రి సూచించారు..

చివరగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయంగా చాలా ముఖ్యమైనది. అదే విధంగా రైతుల బాగోగులు రాష్ట్ర వ్యవస్థలో కీలక మైన ప్రక్రియలుగా ఉన్నాయి. తుఫాను నేపథ్యంలో ప్రభుత్వం త్వరితగతిన ఉపకార చర్యలు తీసుకుంటోంది, పంటల నష్టం, నిల్వల రక్షణ, పరిహారాలు వంటి అంశాల్లో ముందుకు వెళ్తోంది.. కనుక ఇప్పుడు చర్చనీయాంశమైన ఈ రెండు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాలుగా మారాయని చెప్పవచ్చు..

---

## ఇద్దరు దొంగలను
## రిమాండ్ చేసిన రాచకొండ పోలీసులు





ఎల్బీనగర్, నవంబర్ 04 (భారత శక్తి): హిందూ దేవాలయాలలో హుండీలను దోచుకుంటున్న ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకున్న పోలీసులు. గత రెండు మూడు నెలలుగా సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధి, చుట్టు పక్కల స్టేషన్ల పరిధిలో హిందూ దేవాలయాలలో వరుసగా హుండీ దొంగతనాలకి పాల్పడిన నిందితులను మంగళవారం సరూర్ నగర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. మొదటి ముద్దాయి పేరు గుండె శివప్రసాద్ తండ్రి పేరు రాజయ్య, నిందితుడుపై ప్రస్తుతం సరూర్నగర్, హయత్ నగర్, ఎల్బీనగర్, చంద్రాయణ గుట్ట, సైదాబాద్ పోలీస్ స్టేషన్లలో మొత్తం 12 కేసులలో నిందితుడిగా ఉన్నాడు. ఇతని పైన గతంలో పలు పోలీస్ స్టేషన్లలో సుమారు 25 కు పైగా కేసులు నమోదు అయ్యాయి. ఇతనితో పాటుగా మరొక నిందితుడు సయ్యద్ అంజాద్ వీరిరువురు కలిసి పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనాలు, ఆటో, మొబైల్ ఫోన్ లను దొంగలించారు. ప్రస్తుతం ఇతని పైన ఐదు చోరీ కేసులు లలో నిందితుడిగా ఉన్నాడు. ఈ వ్యక్తిని కూడా అదుపులోనికి తీసుకొని రిమాండ్ కు తరలించారు. అంజాద్ అనే వ్యక్తి పైన గతంలో మూడు చోరీ కేసులు నమోదు అయ్యాయి. ఇద్దరు దొంగల నుండి ఒక ఆటో, మూడు ద్విచక్ర వాహనాలు, మూడు మొబైల్ ఫోన్లు, 15 వందల రూపాయలు రికవరీ చేయడం జరిగిందని సరూర్ నగర్ డీఐ యాదగిరి, డిఎస్ఐ శ్రవణ్ తెలిపారు.

---

## బాలాపూర్ మండలంలో హిందువులపై దారుణ దాడి

*** బీజేపీ ఘాటుగా హెచ్చరిక**

బడంగ్ పేట్, నవంబర్ 04 (భారత శక్తి): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్ జేఎన్ఎన్ యుఆర్ఎం కాలనీలో శివ అనే వ్యక్తి పై ఒక వర్గానికి చెందిన దుండగులు 30 నుంచి 40 మంది గుంపుగా ఇంట్లోకి చొరబడి మారణాయుధాలతో దాడి చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఇలాంటి దాడులకు కాంగ్రెస్ పార్టీ పెద్ద నాయకుని అనుచరులే వెనుక బలంగా ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. దాడి అనంతరం అదే వ్యక్తులు



బాధితులను బెదిరించి కాంప్రమైజ్ చేయమని ఒత్తిడి చేయడం అతి నిందనీయమని బీజేపీ మండిపడింది.భారతీయ జనతా పార్టీ స్పష్టంగా చెబుతుంది ఇలాంటి దాడులు కొనసాగితే చూస్తూ ఊరుకోదు.హిందువులపై దాడి చేసిన వారిని తక్షణం అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరింది. అలాగే కాలనీలో డ్రగ్స్, గంజాయి అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని బీజేపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే కఠిన నిఘా ఏర్పాటు చేసి ఈ అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేసింది. హిందువులపై దాడులు పునరావృతమైతే భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఎదుర్కొంటుందని ఘాటుగా హెచ్చరిస్తుంది.

---

## సీఎం సర్ మమ్మల్ని కూడా మోసం చేస్తారా...?



జూబ్లీహిల్స్, నవంబర్ 04 (భారత శక్తి): రేవంత్ రెడ్డి సర్కార్ దివ్యాంగులను కూడా మోసం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దివ్యాంగులు చేపట్టిన నిరసన ర్యాలీకి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా భారాస నేతలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. దివ్యాంగులకు నెలకు ₹4,000 నుండి ₹6,000కి పెంచుతామని, ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్ ఇస్తామని, ఇందిరమ్మ ఇళ్లలో కూడా 4% కోటా కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీలు ఇచ్చినా వాటిలో ఒక్కటీ నెరవేర్చలేదని వారు విమర్శించారు.దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వారి హక్కులను హరించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తమ అసలు వైఖరిని బయటపెట్టిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతని గెలిపించి, ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి దేదీప్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.